Registered No. 1118

విడివ 8 అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ✿ మదరాసు 27-11-41 గురువారము MADRAS, THURSDAY NOVEMBER 27 1941 ★ No. 235

బ్లడ్ - విటా
శ్రేష్ఠమైన టానిక్
రక్తము శుద్ధపరచును

వెలలు:
8 ఔన్సులబుడ్డి రూ. 1-8-0
16 ఔన్సుల బుడ్డి రూ. 2-12-0

అధ్యక్షుడు మధురబాబూస్
మెడికల్ రీసర్చి లేబొరేటరీ,
పి. 28, సెంట్రల్ అవెన్యూ,
కలకత్తా.

కెమిస్టులు, డ్రగ్గిస్టు లందరివద్దను దొరకును.
మద్రాసు ప్రెసిడెన్సీ, హైదరాబాదు, మైసూరు, తిరువాంకూరు, కొచ్చిన్, పుదుక్కోట, స్వదేశ సంస్థానములకు, సోల్ రిప్రజంటేటివ్‌లు.
కె రాంసన్ అండ్ కో., (1916), మద్రాసు.
పోస్టు బాక్సు నెం. 535, మద్రాసు.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ది సౌత్ ఇండియా కార్పొరేషన్, (మద్రాసు), లిమిటెడ్.
80, శెంబుదాస్ వీధి,
మద్రాసు.

తక్కువ ఖరీదులో
మంచి కాఫీ
కోరువారికి

స్టేన్స్
శ్రేష్ఠమయిన
కాఫీ

రెరుపు ★
లేబిల్

సరసమైన ఖరీదునకు పాప్యులర్ బ్రాండు గ్యారంటీయైన స్వచ్ఛమగు
కాఫీ పొడి

వేయించిన ★
గింజలు

సరసమైన ధరలకు రాయల్ బోల్డు, లేబిల్ బ్రాండు, పీబరీ మూడురకములు. పరిపక్వమైన శ్రేష్ఠమగు ముడివిత్తులను మాత్రమే యేరి, మిశ్రమము చేసి వేయించి టుదకు మీకు చేరువరికి నాడే వేయించినట్లుండుటకుగాను ఆకాఫీ అతిజాగ్రతగా వ్యాక్యుం పాకెట్ చేయబడును. 3, 5, 7, 14, 20, 28 పౌనుల టిన్నులుగా గాని, విడిగా గాని మీ వర్తకునివద్ద దొరకును. మీ కీ బ్రాండులు దొరకనిచో మీ వ్యాపారులవద్ద గాని, లేక మాకుగాని వ్రాసి తెలిసికొనుడు

వివరములకు
టి. స్టేన్స్ అండ్ కో. లిమిటెడ్.,
మానేజింగ్ ఏజంట్లు
ది యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ, లిమిటెడ్, కోయంబత్తూరు.
అన్నిపట్టణములలో యేజంట్లు గలరు
మద్రాసు నివాసులు యీ విలాసమునకు వ్రాసుకొనుడు:
విశ్వం బ్రదర్స్,
12 అండ్ 13 చైనాబజారు, మద్రాసు

చ్యవనప్రాసలేహ్యం 4
క్షయ, సుర్బలత్వము, దగ్గు, కఫము మొ॥వాటిని ఖండించి రక్తవృద్ధినిచ్చును. తు॥ 20ప॥రు 1/4 పౌన్డేజి ప్రత్యేకము. పి. శి. ఏ. అండు కో, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

త్వరపడుడు!
ఇంతకుముందు తీసిన
చిత్రములలో
దీనినీ చేర్చుడు.



సిక్స్—20 "కోడక్" జూనియర్.



3¼ × 2¼ అంగుళముల 8 చిత్రములు.

మాంటుమీదనే కేంద్రీకరించదగు కోడక్ అనాస్టిగ్ మ్యాట్ లెన్స్ యఫ్. 7.7. రూ. 45/- యఫ్. 6 3. 50% ఎక్కువ వేగముగలది రూ. 55/-

ఆ యువకుని ఇప్పటి ఆశ్చర్యకరమైన ఆకృతి మరీ యుండబోదు. అందుకని ఒక కోడక్ కెమిరాతో ఈ వింత దృశ్యపు ఫోటోను తీసినచో అది ఎల్లప్పుడు క్రొత్తగా అనుపడును.

కోడక్ కెమిరాల విషయమై ఏ కోడక్ డీలర్ నుండియైనను అడిగి తెలిసికొనుడు.

కోడక్ లిమిటెడ్,
(ఇంగ్లాండునందు స్థాపితము)
బొంబాయి, కలకత్తా, లాహోరు, మద్రాసు

కోడక్ తో మనోహరమైన చిత్రములను సులభముగా తీయవచ్చును

నేను మా అమ్మ
సలహా తీసుకుంటాను . .

"నేను నా పండ్లకు గూడ కోల్‌గేట్సు వాడెదను. అమ్మ యెల్లప్పుడు దానినే వాడుచుండును. ఆమె దంతములు నావలెనె యింకను తెల్లగాను ఆరోగ్యముగాను నున్నవి. ప్రతిరోజు ఉదయము రాత్రి కోల్‌గేట్సు వాడెదను. ఉదయమున లేచుసరికి నోరు ఆరోగ్యముగాను శుచిగాను ఉండును. నోటి దుర్వాసన లేదని నాకు తెలియును."

వాడుకొనుటకు కోల్‌గేటు పోడిమికలది

మీ దంతములను కోల్‌గేట్ పద్ధతిలో శుభ్రపరచుము—వాటినిరోజుకు రెండుసార్లు తోముడు!

కోల్‌గేట్సు
పౌడరు లేక క్రీం మీకు యేది యిష్టమో అది

* పండ్లను తెల్లగా దృఢముగా నుంచును—
ఊడనివ్వదు.
* చిగుళ్లను గట్టిగా ఆరోగ్యముగా నుంచును—
పయేరియా ఆపును.
* నోటిని శుభ్రముగా నుంచును—
దుర్వాసన కలుగనీయదు.
* జంతువులక్రొవ్వు లేదు.
* దంతవైద్యులు శిఫారసు చేసినది.
* ఖర్చుతక్కువ—చాలకాలము మనును.



ఆయుర్వేదభూషణ పండిత నోరి రామశాస్త్రిలవారి
క్షీరవర్ధని
తల్లిపాలను వృద్ధి చేయును
ఆయుర్వేద నిలయం — బెజవాడ.

సునాయాస వజిల్సు,
నెం. 4, రాజమండ్రి.

రు.65 (గెల్చినను, లేకున్నను) రు.100 గ్యారంటీ ప్రత్యేకబహుమానం
,, 35 ,,

ఇప్పటికి 103 ప్రత్యేక బహుమానాలు రిజర్వుచైనవి. ఇంకను 48 కాళీలున్నవి. వెంటనే మీరుసుముము, దరఖాస్తులను 2—12—41 తేదీలోగా పంపుకోవలెను. 420లో లేక 210 అచ్చుకూపనులు పంపబడును. వాటిని పూరించి 2—12—41 తేదీకి మాకు అందజేయవలెను. 3—12—41 తేదీన అన్నికూపన్లను పరీక్షించెదము. ఫలితములు 6—12—41 తేదీన కలంబడు "ఆంధ్రపత్రిక"లో ప్రకటించబడును.

ప్రొప్రైటరు:—సునాయాస వజిల్సు (ఏ. పి.),
మెయిన్‌రోడ్, రాజమండ్రి

దంపుడుబియ్యం ఏజెన్సీ.

మద్రాసు సిటిలో జార్జిటౌన్, మైలాపూరు, ట్రిప్లికేనులోనున్నూ బెజవాడ, నర్సరావుపేట, కర్నూలు, అనంతపురం, బళ్లారి, నికింద్రాబాద్‌లో దంపుడుబియ్యం విక్రయం ఏజెన్సీలను కావలసినవారు ఉత్తరప్రత్యుత్తరములను జరపి తెలుసుకొనవచ్చును.

మద్ది వెంకటరంగయ్య,
ప్రొప్రైటరు, విటమిన్ రైస్ అసోసియేషన్
గుంటూరు.

WANTED

WANTED 30 PAID AGENTS throughout Pithapuram, Peddapuram and Tuni Taluks under our Branch Manager Mr. B. Suryanarayana, B. A., L. T., Post Office Street, Post Pithapuram, East Godavari Dist., on Rs. 30 per mensem. Investment Rs. 50/- in Shares. Apply to The Indian Investment Trust Limited, Ottapalam.

విజయమునకు

ధనమొసంగుడు మరియు అప్పు నొసగుడు

మీరు యివ్వ గలిగినంత యొసగుడు

మీకు శక్తి యున్నంత అప్పు నొసగుడు

గవర్నరు యుద్ధనిధికి చందా నొసగుడు

భారత దేశమునకు

డిఫెన్సు బాండ్లు సేవింగ్సు సర్టిఫికెట్లు కొనుడు.

ఉచితము

వర్ణము, కాంతిపోని నూగోల్డు ఆభరణముల యేజన్సీకి నేడే వ్రాసుకొని, నెలకు రూ 525/-లు సంపాదించుకొనుడు. గీటురాతిపై సవరను బంగారంవలె గీటుపడును. మంచి బంగారముతో కల్పనగును. రూ 30/-ల విలువగల, ఒకజత చెవిపోగులు, 2 జతల ఫాన్సీగాజులు, 2 కొత్త డిజైను ఉంగరములు, ఒకపతకము 6 తు॥ నూగోల్డు రూ 5/8/-లు శాంపిలుధరకు పంపబడును. శాంపిలు సెట్టునకు నేడే వ్రాయుడు. ఏజన్సీమరతులు, క్యాటలాగు ఉచితముగా పంపబడును. (2-133)

NU GOLD WORKS LTD., (A. P.) 71, The Mall, Lahore.

నోటీసు

గుత్తి డి॥ ము॥ కోర్టులో
S. C. No. 203/1941

వాది:—రామన్నగారి అశ్వర్థ పురుషోత్తమాచెలు అశ్వర్థ సాకిన్ జంబులపాడు తాడిపత్రితాలూకా.

ప్రతివాది:—ఆంధ్ర తాతయ్య, తండ్రి రామక్రిష్టయ్య కమ్మ జిరాయితి సాకిన్ శేషన్నగారిపల్లె రాజంపేటతాలూకా.

ప్రతివాది! నీవు వకదర్లా రామయ్యకద్ద నగదు రు 45 లు తీసుకొని బహుధాన్యనామసంవత్సర ఆషాఢ బ 8 లు వ్రాసియిచ్చిన ప్రాంసరినోటును పై వాది 8-7-41 తేదీలు ట్రాన్సుఫరు చేసుకొని రు 58-7-0 లకు బావా దాఖలుచేసియున్నాడు. నీకు యెన్నిదఫాలు సమన్ పంపినా జారీచేయనందున కోర్టువారు పత్రికలో వెల్లడిపరుస్తూ నీవు హాజరై నీ ఆక్షేపణ తెలుపుకొనుటకు 1-12-41 తేదీలు వాయిదా వేసినారు నాటిదినం కోర్టువారియెదుట 11 గంటలకు హాజరుకానియెడల నిన్ను యెక్సుపార్టీగా యెంచబడి డిక్రీచేయబడునని తెలుపడమైనది.

వి. శేషగిరిరావు, (గుత్తి)
వాదిపరం వకీలు.

వసంతకుసుమాకరము
రసాయనము ప్రమేహరోగములకుమంచిది
తు 1 కి రూ 30.
ఆర్షరసాయనశాల, ముక్త్యాల

బహిష్టు వికారణమువల్ల నైన ఆగిపోయిన గర్భము మున్నగునాటికి "ఋతుప్రవర్తిని" గవర్నమెంటు రిజర్వుడు, నిరపాయకరమైనది, ఒకరోజులో కక్కుపరమ్మను, రు. 2/- "పర్యతి" నంతానదోషమునకు తాత్కాలికమునకు రు. 1/8-. శాశ్వతమునకు రు. 3/- Kaviraj R. N. Chakravarty, 24, Debendra Ghosh Road, Bhowanipore, Calcutta, Phone South 308.

ఆఖరు 4 వ వారము
శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
27-11-41 గురువారం మొదలు
కస్తూరీవారి కొత్త తెలుగు టాకీ
అపవాదు
ఇందులో కీ. శే. శ్రీ పాలేపల్లి శేషయ్యగారి నిర్యాణ దృశ్యము, బ్రిటిషు న్యూస్ టోను వారి తెలుగు యుద్ధవార్తా ఫిల్ము చూపబడును.

10—12—41 మొదలు
ప్రతిభావారి తెలుగు టాకీ
పార్వతీ కళ్యాణము

అమ్మకానికి పుస్తకము

ఛిన్నుడు గ్రంథకర్త: పాణకా పిచ్చిరెడ్డి వెల రూ 1-0-0 ఇది ఒకనాటకము. నాటకకథా ధురంధరుడైన హెన్రిక్ ఇబ్సెన్‌గారు నార్వే దేశభాషయందు రచించిన 'బ్రాండు' అను మూల గ్రంథముయొక్క ఆంగ్లానువాదము దీనికి మాతృక. కాలదేశాను సారముగా కొన్ని మార్పులతో ఇది అనువదింపబడియున్నది.

వనప్రభాతము గ్రంథకర్త: కె. యస్. వెంకటరమణి వెల రూ 1-0-0 ఇది కూడ ఒక సాంఘిక నవల. సుప్రసిద్ధకథకులైన వెంకటరమణిగారు ఇంగ్లీషులో వ్రాసిన Murugan the Tiller అను ఉత్తమ నవలకు ఇది చక్కని ఆంధ్రీకరణము. కర్షక జీవితము, కర్షక ప్రబోధము ఇందులో అతి సుందరముగా చిత్రింపబడియున్నవి. రమణీయమైన రచన.

గ్రామచరిత్ర గ్రంథకర్త: డాక్టరు శోగరాజు పట్టాభి సీతారామయ్య వెల రూ 2-8-0 అఖిలభారత కాంగ్రెసు పుట్టినదాది నిన్న మొన్నటిదనుక ఏబదియేండ్లకాలము గావించిన సంరంభ మంతయు విపులముగా ఈ గ్రంథమునందు విశదీకరింపబడియున్నది. కాంగ్రెసు నాయకుల ఉద్యోగములుకూడ సమయోచితముగా ఇందు చేర్పబడియున్నవి. కాంగ్రెసు అధ్యక్షుల బొమ్మలుకూడ ఉన్నవి. కాంగ్రెసువాది యనుకొను ప్రతివ్యక్తియు చదివి తీరవలసిన గ్రంథము ఖద్దరు కిడ్డైండు వేయి పుటలు.

ఆంధ్రగ్రంథమాల
7, తంబుశెట్టివీధి, మద్రాసు.

ఇండు మూలమున తెలియజేయున

దేమనగా, 1942-43 సం॥నుకు పశ్చిమ గోదావరిజిల్లా బోర్డులోని ఒకటి, రెండు తరగతుల రోడ్లసంరక్షణకు సీలుచేయబడిన టెండర్లు పశ్చిమగోదావరి జిల్లాబోర్డు యింజనీరువారి ఆఫీసులో 10-12-41 తేదీ పగలు 11 గంటల మొదలు 1-వ గంటవరకు పుచ్చుకొనబడును. వివరములుగల టెండరునోటీసు ఏలూరు జిల్లాబోర్డు ఇంజనీరువారి ఆఫీసులో చూడనగును.

(Sd.) G. S. GANAPATHY,
District Board Engineer,
Ellore, West Godavari.

ప్రకటన

నెల 1 కి రు 60 లు, రు 50 లు జీతం

మీద రెండు టెంపొరరీ ఓవర్సీరు పోస్టులకు; రు 40 లు వొచ్చిన ఒక టెంపొరరీ డ్రాఫ్టుమన్ పోస్టుకు దరఖాస్తులు కావలెను. దరఖాస్తుదారులు తమ వయస్సును పూర్వానుభవమును ఉదహరించవలెను. సిమెంటుకాంక్రీటు రోడ్లులమీద అనుభవంగల అభ్యర్థులయెడల యెక్కువ అభిమతం చూపబడును. ఈదినున సంతకం చేసినవారికి, దరఖాస్తులు 1-12-41 తేదిని గాని అంతకుముందుగా గాని అందవలెను; ఎంచుకోబడిన అభ్యర్థులు వెంటనే ఉద్యోగంలో చేరవలెను.

మునిసిపల్ ఆఫీసు
బెజవాడ
19-11-41

(సం) సి. నరసింహం,
కమీషనర్.

ఆస్తులు అమ్మకము

రాజమండ్రి తాలూకా మోరంపూడిరోడ్డున వున్న బత్తాయి, నారింజ, నిమ్మ, సపోటా, కొబ్బరి, మామిడివగయిరా ఫలవృక్షములుగల యు 43 లు తోట సం॥ ఆదాయము రు 700/-లు నుంచి; బంగళాకూడ తోటలో కలదు, వెల రు 20,000/-గాని దరిదాపుగాని.

సుమారు 2500 చ॥ x॥ లో పెద్దమేడ భవంతివగయిరా యిండ్లు రాజమండ్రిమునిసిపల్ 5 వ వార్డులో డోర్ నెం. 324 రు గల యిల్లు వెల రు 20,000/-లు గాని దరిదాపుగాని.

డిటో గ్రామంలో ఆర్యాపురం మెయిన్ రోడ్డుకున్నూ గోదావరికట్టుకున్నూ మధ్యవున్న సుమారు చ॥x॥ 700 లు గల నివేశన స్థలం వెల రు 3000/-లుగాని దరిదాపుగాని.

కొవ్వూరుతాలూకా ధరవరం గ్రామంలోని భూమి రమారమి యు 14 లు వెల రు 10,000/-గాని దరిదాపుగాని.

వలయువారు వివరములకు యీ క్రింది చిరునామాకు వ్రాసిన బయలుగలరు.

శ్రీరాజా వాడ్రేవు వెంకప్పారావు,
జమీందారు వంగలపూడి యెస్టేటు,
దానవాయిపేట, రాజమండ్రి.

సుప్రసిద్ధ
ఉన్మాదవైద్యాలయము
స్థాపితము: 1758 సం॥రం
పెనికేరు, ఆలమూరుపోస్టు, తూ॥గో॥జి॥
మేము ఎటువంటి పిచ్చివ్యాధులనైనను అతిసైపుణ్యముగా స్వల్పకాలములో బాగుచేయుచున్నాము. కేట్లాగు ఉచితము. నెలరోజులకు మందు చార్జీ రు 8-0-0 లు పోస్టుఖర్చులు వేరు.
అంగర పాపాచార్యులు బ్రదర్సు
రంగాచార్యులు, రామానుజాచార్యులు.
బ్రాంచీలు:
కోట రామచంద్రపురం, కందులపాలెం, ఏలూరు.

"జన్మనిగ్రహం"
స్త్రీ పురుషులు అమెరికా తొడుములు వాడుదు. గర్భంకాదు. సౌఖ్యం తగ్గదు. గ్యారంటీ బలం. మభజాడ్గలము అంబర పురుషులకు 6 కి రూ 2-0-0 స్త్రీలకు 1 కి రూ 1-8-0 Booklet Free
శ్రీ మహాంకాళీ ప్రసన్ మందిర్,
అమదాలవల్స. B, N. Ry.

కొత్త భీమా చట్టము నందలి లోపములు

విశాఖపట్నంలో ఆంధ్రదేశ భీమాఏజెంటుల మహాసభ

అధ్యక్ష ప్రారంభ కోపన్యాసములు తీర్మానములు

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్నం, నవంబరు 25:—

సప్తమ ఆంధ్రదేశీయ భీమాఏజెంట్లమహాసభ విశాఖపట్నం టౌనుహాలులో నిన్న ఉదయం 7-30 గంటలకు జరిగెను. ఈ సభకు అధ్యక్షత వహించవలసిన శ్రీయుత యర్రమిల్లి మంగయ్యపంతులు బి. ఎ., బి. ఎల్. గారు (దేశీయ జీవిత భీమాకంపెనీల సంఘం యొక్క ఉపాధ్యక్షులు) అనారోగ్యముచే సభకు రాజాలనందున శ్రీ చెరుకువాడ నరసింహం పంతులుగా రధ్యక్షత వహించిరి

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ వడ్లమాని శ్రీరాములుగారు తమ స్వాగతోపన్యాసమును చదివిరి.

ప్రారంభోపన్యాసకులైన శ్రీ యమ్. అనంతశయనం అయ్యంగారు బి. ఎ. బి. ఎల్ ఎం. ఎల్. ఏ. (సెంట్రల్) కొన్ని కారణాంతరములచే రాజాలకపోయినందున వారిస్థానాన శ్రీ కె. యస్. గుప్త, ఎం. ఎల్. ఏ. (సెంట్రల్) గారు ప్రారంభోపన్యాసమును చదివిరి.

ప్రారంభకుల ప్రసంగము

శ్రీ యమ్. అనంతశయనంఅయ్యంగారు సభలో చదువుటకై పంపిన ప్రారంభోపన్యాసంసంగ్రహ మీదిగువ ప్రకటింపబడినది:—

భారతదేశములో 1847 సంవత్సరము నుండి భీమావ్యాపారము సాగుచున్నను సర్వతోముఖముగ వ్యాపారము అభివృద్ధి చెందలేదు. ప్రస్తుతము మనదేశంలోవున్న 360 భీమాకంపెనీలలో 217 భారతీయులచే నిర్వహింపబడుచున్నవి. మిగత కంపెనీలు విదేశీయులవి. విదేశీయులచే నిర్వహింపబడుచున్నకంపెనీలసంఖ్య తక్కువగనున్నా వారు చేయు వ్యాపారము గొప్పగ నున్నది. విదేశపు కంపెనీలు జారిచేసిన 3 లక్షల పాలిసీలకు సంవత్సరమునకు 5 కోట్ల రూప్యములు ప్రీమియములమీద ఆదాయమువచ్చుచున్నది. భారతీయులకంపెనీలు జారిచేసిన 12½ లక్షల పాలిసీలకు 10½ లక్షల రూప్యములు మాత్రమే ప్రీమియములమీద వచ్చుచున్నది. భారతీయులచే నిర్వహింపబడుచున్న కంపెనీలలో నూమూలు న్యాయపుదామాపా అధికముగ నున్నదని అందరు ఆరోపించుచున్నారు. ఈ ఆరోపణకు అవకాశములేనివిధమున ప్రవర్తించి వ్యాపారము వృద్ధిచేసికొనుట అవసరమని సూచించుచున్నాను.

పిమ్మట ప్రారంభకులు కొత్త ఇన్సూరెన్సు చట్టమునుగురించి మాట్లాడుచు పాలిసీదారులకు కంపెనిమాసేళ్ళమెంటు వంటు కొంతభద్రత నొసగ ఈచట్టము ప్రయత్నించెనియు కాని పాలిసీదారులు వివిధప్రాంతములందుండువారనుటచే ఎట్టిలాభము కలుగలేదనియు అభిప్రాయము తెలిపిరి.

కొత్తచట్టమును ననుసరించి ఇన్సూరెన్సు కంపెనీలు పెద్ద మొత్తములను ప్రభుత్వపు సెక్యూరిటీలయందు డిపాజిటు చేయవలసియున్నదనియు, ఈకారణముచేత కంపెనీల ఆదాయము తగ్గుచున్నదనియు, ఈనియమమును తగువిధమున సవరించుట అవసరమనియు, ప్రారంభకులు సూచించిరి

అధ్యక్షోపన్యాసమును శ్రీ బోడపాటి సత్యనారాయణగారు (ఆంధ్రా యిన్సూరెన్సు కంపెనీ, బరంపురం బ్రాంచిఆఫీసు శెక్రటరీ) చదివిరి.

అధ్యక్షుని ప్రసంగము

ఏ మహాసభ అధ్యక్షులు శ్రీ యర్రమిల్లి మంగయ్యగారు (ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ కార్యదర్శి) మహాసభలో చదువుటకై పంపిన అధ్యక్షోపన్యాసము సంగ్రహముగ ఈదిగువ ప్రకటించుచున్నాము:—

అధ్యక్షుడు కొత్త ఇన్సూరెన్సు చట్టమునందలి లోపములను గురించి దీర్ఘముగ ఉపన్యసించిరి. ఈచట్టమునుననుసరించి కంపెనీ ఆస్తిలో సగమువంతు ప్రభుత్వపు సెక్యూరిటీలగ నుండవలెనని విధింపబడినది. దీనివల్ల కంపెనికి న్యాయముగ రావలసిన ఆదాయము క్షీణించుచున్నది. అంతేకాక జాతీయాభివృద్ధికి అనగా పరిశ్రమల అభివృద్ధికి అవసరమగు విధమున ఈనిలవమొత్తములను వినియోగించుటకు వీలులేకపోవుచున్నది.

పిమ్మట అధ్యక్షుడు ఏజెంటుల మంచిచెడ్డలు, కష్టసుఖములు గురించి మాట్లాడుచు ఏజెంటులు వ్యాపారముతోపాటు మానవసేవ చేయుచున్నారను విషయమును గమనింపవలెననిరి. అఖిలభారత ఇన్సూరెన్సు సంఘము ఏర్పడవలెననియు, ఏజెంటులకు సంబంధించిన అన్ని విషయములను వీరు తనిఖీచేసి నిర్ణయించుటకు అధికారముండవలెననియు ఉప్పుడే ఏజెంటుల సామాజిక గౌరవము వృద్ధియగుననియు అధ్యక్షులు సూచించిరి.

అనంతరము కార్యదర్శిగారు తమ రిపోర్టును చదివిరి.

శ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారు

షష్టిపూర్తి సన్మానోత్సవము

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్నం, నవంబరు 25:—

శ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారి షష్టిపూర్తి సన్మానోత్సవ సంఘం అధ్యక్షులు శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారి రీకింది ప్రకటన గావించుచున్నారు:

బ్రహ్మశ్రీ అభినవవాగనుశాసన మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారి షష్టిపూర్తి సన్మానోత్సవము ఈనెల 30 వ తేదీ ఆదివారమునాడు సాయంకాలము 4-30 గంటలకు విశాఖపట్టణము టౌనుహాలులో శ్రీ జయపురాధీశ్వరులగు శ్రీ డాక్టరు పాహిత్యసామ్రాట్టు శ్రీ విక్రమదేవవర్మ మహారాజా సాహెబువారు అధ్యక్షులుగా జరుగును. ఆ సందర్భమున షష్టిపూర్తి సంచిక అభినందన పత్రములు శ్రీ శాస్త్రిగారికి సమర్పింపబడును.

తదుపరి శ్రీ యస్. కనకరాజు పంతులుగారు, (జెనరల్ ఆర్డనైజరు) శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు మున్నగువారు "భీమా వ్యాపారము"నకు సంబంధించిన పలువిషయములను గూర్చి ఉపన్యసించిరి.

పిమ్మట ఈ క్రింది తీర్మానములు సభవారిచే ఏకగ్రీవముగా ఆమోదింపబడెను:—

తీర్మానములు

1. ఆంధ్ర యిన్సూరెన్సుకంపెనీ స్థాపకులలో నొకరగు శ్రీ న్యాపతి సుబ్బారావు పంతులుగారి నిర్యాణమునకును, భీమావ్యాపారాభివృద్ధికి ఆంధ్రదేశములో ఎక్కువ కృషి చేసిన సోదర ఏజెంట్లు దుగ్గిశాల ఆనంద మోహనరావు, పారేపల్లి వెంకటశేషయ్య, జెట్టి సూర్యనారాయణరావు నాయుడుగార్ల అకాలమరణమునకు ఈ సభవారు మిక్కిలి విచారించుచు వారివారి కుటుంబములకు తమ భూతిని యిందు మూలంగా తెలియజేయుచున్నారు.

2. ఇండియా ప్రభుత్వమువారు నూతనముగ యేర్పరచిన యిన్సూరెన్సు అడ్వైజరీ కమిటీలో భీమా ఏజెంట్లకు ప్రాతినిధ్యము నొసంగవలసినదిగ యిండియా ప్రభుత్వమును యీ సభవారు కోరుచున్నారు.

3. ఆంధ్రవిశ్వకళా పరిషత్తువారు తమ ఆధీనములో నున్న కళాశాలలలో "భీమాశాస్త్రమును" కూడ పఠనీయశాఖగ వెంటనే యేర్పాటు చేయవలసినదిగ యీ సభవారు కోరుచున్నారు.

4. భీమా ఏజెంటు ఒకే కంపెనీకి పది సంవత్సరములు వ్యాపారము చేసిన యనంతరము రెన్యూయల్ కమీషను పొందుటకు లైసెన్సు పొందవలసిన అవసరము లేకుండా భీమాచట్టములో సవరణచేయవలసినదిగ యీ సభవారు యిండియా ప్రభుత్వమును కోరుచున్నారు.

5. భీమాకంపెనీలు తమ ఏజెంట్లను నియమించునపుడు అనవసరమైన స్పర్ధాద్వేషములకాస్పదమగునట్లు దగ్గరదగ్గరగా యొక్కవమందిని నియమించకుండావుండునట్లు చూడవలెననియు, దూరదృష్టితో చూచిన యెడల యీపద్ధతి కంపెనీలకుకూడ శ్రేయోదాయకమని గమనించవలె ననియు యీసభవారు కంపెనీలవారిని కోరుచున్నారు.

6. భీమాశాస్త్రము, భీమా వ్యాపారవిజ్ఞాన విషయములగూర్చి తరచుగ ప్రముఖులచే అఖిలభారత రేడియోలో దేశభాషలలో ఉపన్యాసముల నిప్పించు ఏర్పాటును చేయవలసినదిగ ఇండియాప్రభుత్వ రేడియోశాఖవారిని యీసభవారు కోరుచున్నారు.

7 భీమాకంపెనీల పాలకవర్గంలో ఏజెంట్లకు ప్రాతినిధ్యమివ్వవలసినదిగ దేశములోని భీమా ఏజెంట్ల సంఘములు ప్రభుత్వమువారి వద్దకు, కంపెనీల సంఘమువారివద్దకు రాయబారములు, విజ్ఞప్తులు ఎన్ని పంపుతూన్నను భీమా సవరణ చట్టంలో ఏజెంట్లకు, భీమాకంపెనీల పాలకవర్గంలో స్థానము లుండకూడదని నిషేధింపబడుట నీ సభవారు ఖండించుచూ త్వరలో సవరణ కాబడబోవుచున్న భీమాచట్టములో తప్పకుండ ఏజెంట్లకు భీమాకంపెనీల పాలకవర్గంలో స్థానములు నేర్పాటు చేయుటకుగాను ప్రభుత్వమువారిని యీ మహాసభవారు కోరుచున్నారు.

పై తీర్మానములు ఆమోదించబడిన తరువాత అధ్యక్షులగు శ్రీ చెరుకువాడ నరసింహపంతులుగారి సమాధానములతోను, అభినందనములతోను మహాసభ ముగింపబడెను.

అల్పాహారవిందు

ఈ మహాసభ సందర్భమున వివిధప్రాంతములనుండి విచ్చేసిన ఏజెంట్లకు అల్పాహార విందొసంగబడెను.

ప్రతినిధులందరు కలసిన ఛాయాపటము కూడ తీయబడెను.

తిరుపూరు ఆర్యవైశ్య సమాజము

తృతీయ వార్షికోత్సవము

(స్వకీయ విలేఖరి)

తిరుపూరు, నవంబరు 23:—

తిరుపూరు ఆర్యవైశ్య సమాజపు తృతీయ వార్షికోత్సవము 22-11-41 వ తేదీ సాయంత్రం 4 గంటలకు శ్రీ రాజా వెల్లంకి సత్యనారాయణరావుబహద్దర్ జమీందారుగారి నాటకశాలలో బెజవాడవాస్తవ్యులు శ్రీ దివాన్ బహద్దర్ నంబూరు గోపాలకృష్ణరావు శ్రేష్ఠిగారి అధ్యక్షత క్రింద జరుపబడెను. సమాజభవనమువద్ద నుండి సభాభవనమువరకు అధ్యక్షులను, సంఘనాయకులను ఊరేగింపు చేసిరి.

సభ ప్రారంభమున బాలికలు జాతీయ గీతములను పాడిన తర్వాత తత్సమాజాధ్యక్షులగు శ్రీ మిట్టపల్లి రంగయ్యశ్రేష్ఠిగారు అధ్యక్షుని సభ కరుదెంచిన యితర ప్రముఖులను సభవారికి తెలియజేసి మహాసభను ప్రారంభించవలసినదిగా అధ్యక్షులను కోరియుండిరి. తదనంతరము బెజవాడవాస్తవ్యులు ఆంధ్రా ఇంజనీరింగు కంపెనీ మేనేజరుగారగు శ్రీ చుండూరి వెంకటరెడ్డి బి. ఏ. గారు సభను ప్రారంభించుచూ వుపన్యసించిరి. తర్వాత శ్రీ కొంకిమళ్ళ నాగభూషణం గుప్త బి. ఏ. బి. యల్. గారు, శ్రీ అన్నవరపు సుబ్బారావు గుప్త గారు (భారతీయ వైశ్యపత్రికా సంపాదకులు) వైశ్యులు సంఘములను బలపరుచుకొనుటలో చేయుచున్నలోపములను వివరించుచు సంఘములఅభివృద్ధికి వారు యెట్లు పాటుపడవలసినది, వక సంఘమువిషయమేకాక పారిశ్రామికవాణిజ్యాభివృద్ధులకుగూడా వైశ్యులు చేయవలసిన కృషినిగూర్చి వివరముగా తెలుపుచూ, ప్రభుత్వమువారు పై రెండువిషయములలో అభివృద్ధిచేయు టవసరమనుచూ, దేశీయవర్తకులు యీపనులుచేయుటకు వీలుకలుగకుండా కలిగించుచున్న యిబ్బందులను తెలియపరచిరి.

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ తేరాల ముత్యమయ్యశ్రేష్ఠిగారు అధ్యక్షులను, సంఘనాయకులను, సభికులను ఆహ్వానించుచూ యీగ్రామముయొక్క పూర్వచరిత్రను తెలియజేసియుండిరి.

అధ్యక్షులు వుపన్యసించుచూ పూర్వధర్మములు చదువక వానిని చదివి అర్థము చేసుకొని విజ్ఞానము సంపాదించక పూర్వధర్మములు త్రోసివేయరాదనియు, వ్యవహారములను నడుపుకొను శక్తిగల విద్యమాత్రమేగాక సంస్కృతము మున్నగు శుభాంశములను వృద్ధిచేయుటకు వైశ్యులందరు తగినంతకృషి చేయవలసినదని చెప్పియుండిరి. సంఘ వార్షిక నివేదికను కార్యదర్శి శ్రీ సుందర ప్రకాశరావుగారు చదివియుండిరి.

సబ్ ఇన్‌స్పెక్టరుకు ఆరునెలలశిక్ష

అనంతపురం సెషన్సుతీర్పు

అనంతపురం, నవంబర్ 24:—

ధర్మవరం తాలూకా చెన్నేకొత్తపల్లి పోలీసు స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టరుగా నుండిన శ్రీ. కె. వాసుదేవరావుగారిపైకను, హెడ్ కానిస్టేబిల్ అబ్దుల్ ఖాదర్ అను నతనును లంచము తీసుకొనెనని నేరమునకు అనంతపురం డిప్యూటీ మేజిస్ట్రేటు సెషన్సుకు కమిటుచేయుండగా జిల్లాజడ్జిగారు విచారణ జరిపి ఈదినం తీర్పుచెప్పుచూ సబుఇన్‌స్పెక్టరుకు ఆరునెలలకఠినశిక్షయును 75 రూపాయల జుల్మానాయును విధించిరి. జుల్మానా చెల్లింపనిచో మరి రెండు నెలల శిక్ష వేయబడెను. అబ్దుల్ ఖాదరుకు 1 నెల కఠినశిక్షయును 10 రూపాయల జుల్మానా విధింపబడెను. జుల్మానా చెల్లింపనిచో ఒకవారము అధికఖయిదు విధించిరి; అసెషన్సుజడ్జీగారు నిరపరాధులని తెలిపియుండిరిగాని న్యాయాధిపతివారితో ఏకీభవించక శిక్షవిధించిరి.

17-7-41 వ తేదీన చిన్నపల్లి నాగప్ప అను నతని భార్యాదిపై సబుఇన్‌స్పెక్టరుగారును ఇంకా నలుగురు పోలీసు కానిస్టేబిల్సు, రెడ్డిమొదలగువారు ఆ గ్రామానికి వెళ్లి 17మందిని అరెస్టుచేసి చెన్నేకొత్తపలి పోలీసుస్టేషన్‌లో ఉంచిరనియు, తర్వాత హనుమంతుడను నతని ద్వారా 50రూపాయల లంచము చెల్లింపబడెననియు రిమాండు చేయుటకు ధర్మవరమునకు పంపెదమని బెదరించి వారితో కొన్నిముఖ్యమైన కాగితములలో చేవ్రాలుచేయించుకొనిరనియు నేరారోపణ గావింపబడెను.

శ్రీ పి. బయపరెడ్డిగారు ప్రాసిక్యూషన్ పరముగను, శ్రీ బి. యల్. ధర్మగారు డిఫెన్సుకౌంసిలుగారును నిందితులతరపున వాదించిరి. (స్వ. వి.)

"నేను మా ఊరు వెళ్ళాలి"



అనంతపురంజిల్లా విద్యార్థిమహాసభ

పోటీలు-తీర్మానములు

(స్వకీయవిలేఖరి)

అనంతపురము, నవంబరు 24:—

జిల్లా విద్యార్థిమహాసభ నిన్న సాయంకాలము బ్యాంకు మైదానములో జరిగిన బహిరంగసభతో సమాప్తి చెందెను.

శనివారము మధ్యాహ్నము కాలేజి హైస్కూలు విద్యార్థులలో ఇంగ్లీషు తెలుగు భాషలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు జరిగెను. ఇవిగాక లలితకళలలో కూడ అభిమానముగలవారికి చిత్రలేఖనము, మొదలగు వాటియందు కూడ పోటీలు జరిగెను.

సాయంకాలము జరిగిన బహిరంగసభలో శ్రీ ఆర్. నరసింహారెడ్డిగారు ఉపన్యసించిరి. పోటీలలో గెలుపొందినవారికి అధ్యక్షులు బహుమానములు పంచిరి.

విశ్వకవి రవీంద్రునియొక్కయు, శ్రీనివాసయ్యంగారు, చింతామణి మొదలగు పెద్దల మరణమునకు సభికులందరూ క్షణకాలము నిటమగొని పరితాపము వెల్లడించిరి. వారి కుటుంబములకు సానుభూతి వెల్లడిపబడెను.

నరసింహారెడ్డిగారుపన్యసించుచూ కల్చర్ అనుపదము ఇప్పుడు డెమాక్రసీవలెనే నేతి బీరకాయవలె వాడబడుచున్నదనియు తల్లిక్రిందులైన ప్రపంచంలో కేవలము ధనవంతులకును విద్యాధికులకునుమాత్రమే కల్చర్ కలదని భావింపబడుచున్నదనియు డబ్బే ప్రధానముగా పరిణమించి స్నేహవాత్సల్యములకు తావులేకపోయినదనియు దేహము, హృదయము, మనసు వీటి మూటికి సంబంధించిన దే కల్చర్ కాబట్టి ఆ మూడిటిని నిర్మలముగా పెంచుకొని సహృదయతతో పొందికకల్గించి శిక్షణలో నుంచుకొన్నపుడే కల్చర్ నిజముగా ఉన్నట్లు గ్రహింపవచ్చునని తెలియపరిచిరి.

తీర్మానములు

అనంతరం కళాశాలా విద్యార్థులు అనేకమందికి హాస్టలులో నివసించుటకు స్థలము లేక అనేక బాధలకు లోబడి ప్రయివేటు ఇండ్లు ఆశ్రయ పుచ్చుకొని నివసించుచున్నారుగనుక ప్రభుత్వమువారు మరియొక క్రొత్త హాస్టలు నిర్మించుట అవసరము. హాస్టలులో డిపాజిటు చేయవలసిన ఇరువది ఐదురూపాయలను 10 రూపాయలకు తగ్గించవలెను. స్కూళ్లలో చేర్చుకొనుటకు ఎక్కువ నిబంధనలు తొలగించి బీదలకు సులభ సాధ్యమగునట్లు చేయవలెను. కళాశాలలో విద్య తెలుగులో గరపునట్లు ఏర్పరచవలెను. కళాశాలాధికారులు కళాశాల ఉత్సవములు మొదలగువాటి విషయమై అధ్యక్షులను నిర్ణయించునపుడు విద్యార్థులతో సంప్రతించి నిర్ణయించవలెను.

రష్యా-జర్మనీ యుద్ధములో రష్యాకు అంతిమవిజయము కలుగునట్లు కోరుచు మరియొక తీర్మానము జరిగెను.

దేశములోని మత వైమనస్యములవల్ల జరుగు అనర్థములకు చింతించుచు అటువంటి వాటికి ఆస్పదమివ్వకుండా చూడవలెనని ప్రభుత్వమును విద్యార్థులు కోరుచు తీర్మానింపబడెను.

డిటినియ్యూ విషయమై ప్రభుత్వదృక్కు అసమ్మతి తెలుపబడెను.

అనంతపురం జిల్లా దివ్యజ్ఞానసభ

సి. ఆర్. పార్థసారథి అయ్యంగారి అధ్యక్షత

(స్వకీయవిలేఖరి)

అనంతపురం, నవంబర్ 23:—

అనంతపురం జిల్లా థియసాఫికల్ సమావేశము నిన్నసాయంకాలం శారదా మహిళా సమాజభవనమున జరిగెను. చిత్తూరునుండి వచ్చిన శ్రీ సి. ఆర్. పార్థసారథి అయ్యంగారు ఎం. ఎల్. ఏ గారి అధ్యక్షతన సభ జరిగెను. శ్రీ॥ హట్టి శంకరరావుగారు సభ్యుల నాహ్వానించుచు ప్రకృతము పాఠశాలలో విద్యార్థులకు బ్రహ్మవిద్య గరపకుండుట శోచనీయ మనియు, పూర్వమున విద్యార్థులకు ఎక్కువగా బ్రహ్మవిద్య చెప్పబడుచుండెననియు, నేడు కూడా విద్యావిధానములో దానికి తగిన స్థాన మిప్పించవలెనని కోరిరి.

పిమ్మట అధ్యక్షుడు ప్రసంగించెను. ప్రజలలో కోరికలు అభిలాషలు ఎక్కువై, ఒక మతము ఇంకొక మతముతోను, ఒకతెగ ఇంకొక తెగతోను, ఒకదేశ మింకొక దేశముతోను ఢీకొనుచున్నారు. దీని నివారణకు ఆత్మజ్ఞాన మలవరచుకొని దేహమును స్వాధీనములో నుంచుకొని బ్రహ్మజ్ఞానము సంపాదించుకొని ప్రవర్తించుటే మార్గము.

దివ్యజ్ఞాన సమాజము జ్ఞానార్జనకు మార్గము చూపినది. సర్వమానవ సోదరభావమును జాతి, మత, వర్గ స్త్రీ పురుష భేదములకు చోటివ్వక పెంపొందించినదని తెలిపిరి.

"జీవితఫలము" అను విషయమునుగురించి శ్రీ వై. వి. అప్పారావుగారు కొంతకాలము ముచ్చటించుచు కష్టములకు ఓర్చుకొనుట మానవ ధర్మమని నుడివిరి.

శ్రీ గోపరాజు రామచంద్రరావు ఎం ఎ. గారు కూడ ప్రసంగించిరి.

నరసాపురంలో హిందూస్త్రీ పునర్వివాహము

నర్సాపురం, నవంబరు 24:—

నర్సాపుర మండలి హిందూస్త్రీ పునర్వివాహ సహాయక సంఘ యాజమాన్యమున నిన్నరాత్రి బెజవాడ కాపరస్థులు తెంగెడి వారు దేవరావుగారి కుమారుడు శ్రీరామేశ్వర రాయుడుకు, విజయనగరం కాపరస్థులు శ్రీ॥ పద్మిష్ట భీమయోగిశాస్త్రిగారి పుత్రిక చి॥ బా॥ నారాయణమ్మకు హిందూధర్మ ప్రకారము బ్రాహ్మణ పౌరోహిత్యమున శ్రీ బొండాడ, వెంకటరత్నంగారి అధ్యక్షతను వివాహము జరిగెను. (ఒ. వి.)

హరిజనవాడలను పరిశుభ్రపరచుట

అనంతపురంజిల్లా విద్యార్థిసంఘ సమావేశమువారు రెండుదినములుగా జరిపిన కార్యక్రమము ననుసరించి ఈ దినము ఉదయము సుమారు ఇరువదిమంది విద్యార్థులు హరిజనవాడకువెళ్లి వీధులను శ్వసముగా పరిశుభ్రముగాచేసి, పరిసరములను పరిశుభ్రముగా నుంచుకొనవలసిన ఆవశ్యకతను గూర్చి హరిజనులకు ప్రబోధించివచ్చిరి. అచ్చటనే ఒక బిందుగూడ ఏర్పాటుచేయుటకు ప్రయత్నము జరుగుచున్నది.

గ్రంథాలయావసరము

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఉపన్యాసము

విశాఖపట్నం గ్రంథాలయసంఘం ప్రారంభోత్సవం

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్నం, నవంబరు 22:—

నిన్నసాయంత్రం టౌనుహాలులో విశాఖపట్టణ గ్రంథాలయసంఘమునకు సంబంధించిన ప్రారంభోపన్యాసమును మాజీ మంత్రియైన శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారొప్పగించిరి. ఆంధ్రవిశ్వవిద్యాలయ కళాశాల ఆచార్యులైన శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్య ఎం. ఏ. గారు అధ్యక్షతన వహించిరి.

ప్రథమమున అధ్యక్షులు మాట్లాడుచు శ్రీ గోపాలరెడ్డిగారిని సభికులకు పరిచయమొనర్చిరి.

శ్రీ గోపాలరెడ్డిగారి ప్రసంగము

పిమ్మట శ్రీ గోపాలరెడ్డి గ్రంథాలయ సంఘ ప్రారంభోత్సవమును జరుపుచు ఇట్లు చెప్పిరి.—

ఈ గ్రంథాలయ సంఘము మిక్కిలి ఉన్నతములైన ఆశయములతో పెద్దల యొక్క తోడ్పాటుతో నేర్పడినది. యువకులను పెద్దలను ఇంతకంటె ఎక్కువగా తగిన ప్రోత్సాహము చూపవలెనని నేను మనవి చేయుచున్నాను. మన దేశంలో నిరక్షరాస్యత మిక్కిలి అధికముగా ఉన్నది. యీ విషయమున తమిళులు మనకంటె మిక్కిలి అభివృద్ధి నొందియున్నారు. ఈ నిరక్షరాస్యతను నిర్మూలిం చేయుటకు గ్రంథాలయ స్థాపనలను, రాత్రిబడులు నియమించుటయు మిక్కిలిగా తోడ్పడును.

ఇతర రాష్ట్రములతో పోల్చి చూచినచో మన రాష్ట్రము నందలి అవిద్య అజ్ఞానము ఎంత ప్రబలముగా ఉన్నవో తెలియును.

17 లక్షలుమాత్రమే చదువుకొన్నవారై 163 లక్షల మంది చదువులేనివారుగానుండిన మనదేశంలో డెమాక్రసీ కావాలంటే అది విజయవంతం కాదు. ఎప్పటికైనా మన దేశములో ప్రజాప్రభుత్వం రావాలంటే మన మందరిని చదువుకొనేటట్లు చేయాలి.

ఈ విశాఖపట్నంజిల్లాలో 18 తాలూకాలున్నవి. నెల్లూరుజిల్లా ఇటువంటిజిల్లాలో నిజమైన గ్రంథాలయములు చాలా తక్కువగ నున్నవి.

హిందూ, మహమ్మదీయులలో నేటికి ఐకమత్యం లేదంటే ఒకరి మతమునుగూర్చి ఒకరు తెలిసికొనలేకపోవుటచేతనే, ఇతర మతములను, మనజిజ్ఞాసను తెలిసికొనుటకు గ్రంథాలయములు అవసరము కావున యువకులు, పెద్దలు, అందరును ఈ ఉద్యమమునకు తగిన ప్రోత్సాహ మివ్వవలెనని కోరుచున్నాను. ఎట్టి పరిస్థితులలోనైనా నిరాశచెందవలదని ఈ గ్రంథాలయ సంఘ కార్యనిర్వాహకులను కోరుచున్నానని చెప్పి రెడ్డిగారు ఉపన్యాసమును ముగించిరి.

అధ్యక్షోపన్యాసము

పిమ్మట సభాధ్యక్షులగు శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు ఉపన్యసించుచు ఇటువంటి ఉద్యమము జయప్రదముగా నడవాలంటే ప్రభుత్వసహకారంకంటె ప్రజాసహకారమే ఎక్కువగా కావలెననియు, గ్రంథాలయసంఘంవారు గ్రంథకర్తలను ప్రోత్సహించుచు క్రొత్త గ్రంథములను వ్రాయించుట అవసరమనియు, ఏ ప్రభుత్వములోనైను ప్రజలలో విద్యావ్యాప్తి కావలెననియు, గ్రంథాలయములవల్ల అట్టి వ్యాప్తి కాగలదనియు నుడివిరి.

కల్చరు కాన్ఫరెన్సు అనంతపురము

(II)

గోపరాజు రామచంద్రరావుగారి అధ్యక్షత

విద్వాన్ విశ్వంగారి ప్రారంభోపన్యాసం

(స్వకీయవిలేఖరి)

అనంతపురము, నవంబరు 24 —

అనంతపురంజిల్లా విద్యార్థిమహాసభతోపాటు నిన్నటిఉదయం ఎడ్వర్డు కార్నేషన్ హాలులో కల్చరల్ సభ జరిగినది. సభాభవనములో విద్యార్థులు పొరులు నిండియుండిరి. శ్రీ గోపరాజు రామచంద్రరావుగారు ఎం. ఏ. అధ్యక్షతన వహించిరి.

విద్వాన్ విశ్వంగారు సభను ప్రారంభించిరి. సంస్కారము వుత్పత్తి మానవులలో ఐక్యతను అభివృద్ధిని సూచించునదనీ, చిత్తసంస్కారము కలవారిని సహృదయులనీ, రసికులనీ అందురనీ అటువంటి సంస్కారాన్ని సంపాదించుకోవడానికి ప్రతివాడూ పనిచేయవలెననిరి. విద్యార్థులుకూడ సమాజములో ఒక భాగమేకనుక సమాజసభ్యులను పెంపొందించుటలో వీరుకూడా పాటుపడవలె ననియు. కళాశాలలు పదలి వచ్చునప్పటికి తయారైన సరకులుగా ఉండవలె ననిరి. శరీరాన్ని పెదనుచేగాక హృదయాన్ని పెంపొందించుకోవడంలోనే సహృదయత కలుగు ననిరి. అందుకు సారస్వతము కళలు ఎట్లు మారవలసినది వివరముగా తెలియపరచి సభ ప్రారంభించినట్లు ప్రకటించిరి.

అధ్యక్షుడు ఉపన్యసించుచూ వ్యక్తి తనంత తాను అభివృద్ధి చెందవలె నను దృష్టి మారి సమాజాన్ని అంతటినీ అభివృద్ధికి తీసుకొనివచ్చుటకు ప్రయత్నించవలె ననియు, విశ్రాంతి తక్కువగనుకొన్నదీ విజ్ఞానము ఎక్కువగుననియు, అది కొంతమందికి మాత్రమే లభ్యమగుటవల్ల వారే విజ్ఞానవంతులగుచున్నారనియు అందువల్ల కల్చర్ వ్యక్తిగతమైనది. కాగా దీన్ని సంఘగతముగా మార్చవలెను. అజ్ఞానం ప్రజల్లో బలపరచడానికి ఆస్తిక్యాన్ని కూడా ఉపయోగపరచుకొనుచున్నారు. దేవుడు అనునదిలేదు. చావు అనునది ఆత్మ వెళ్లిపోవడం కాదు. దానిని కూడా విజ్ఞానాభివృద్ధితో దాటడానికి ప్రయత్నాలు జరుగుచున్నవి. ఇవన్నియు ప్రజలకు సంబంధించిన సంస్కారము వ్యాప్తి చెందువరకు ప్రపంచానికి లాభముండదు అని చెప్పిరి.

శ్రీ యస్. సంపత్ బి. ఎ. గారు ప్రజాసామాన్యులను సంస్కారం చేయుటకు సారస్వతము ఏ విధంగా ఉపయోగపరచుకోవచ్చునో ముచ్చటించిరి.

శ్రీ జి. కృష్ణమాచార్యులుగారు మతము-విజ్ఞానమును గూర్చి మాట్లాడిరి.

చిత్తూరు పార్థసారథి అయ్యంగారు ఎం ఎల్. ఎ. గారు గ్రామపునరుద్ధరణను గురించి ఉపన్యసించిన తర్వాత సభ ముగింపబడెను

(స్వ వి)

ఆంధ్రమహాసభ

స్థాయిసంఘసభ్యులు

(ప్రత్యేక విలేఖరి)

విశాఖపట్నం, నవంబరు 24:— మహాసభానంతరం, ఆయాజిల్లాల ప్రతినిధులు వేరుగా సమావేశమై ఈక్రింది స్థాయిసంఘసభ్యుల నెన్నుకొనిరి.

ఈక్రిందివారు, వారిదివరకు మహాసభాధ్యక్షులుగా పనిచేసి యున్నందున, ఎక్స్ అఫీషియో స్థాయిసంఘ సభ్యులుగా పరిగణింపబడుదురు.

శ్రీ సర్ పూసపాటి విజయానంద గజపతి మహారాజావారు అధ్యక్షులు.

1. దేవభక్త కొండా వెంకటప్పయ్యపంతులు, 2 గాడిచర్ల హరిసర్వోత్తమరావు, 3 ఎ. రంగనాథముదల్యార్, 4. శ్రీ గంపలగూడెం కుమారరాజా, 5. డా॥ కట్టమంచి రామలింగారెడ్డి, 6. సామి వెంకటాచలం శ్రేష్ఠి, 7 శ్రీ వుయ్యూరు రాజా, 8. సర్ యస్ రాధాకృష్ణయ్య, 9. కె. కోటిరెడ్డి, 10. దేశపాండ్యి సుబ్బారావు, 11. వేమవరపు రామదాసుపంతులు, 12. కె. వి. రెడ్డి నాయుడు, 13. యం. అనంతశయనంగార్లు.

అధ్యక్షునిచే స్థాయిసంఘమునకు నామినేటుచేయబడిన సభ్యులు

1. భూపతిరాజు వెంకటపతిరాజు, 2. కోటంరాజు రామారావు లక్కో, 3. మహమ్మద్ ఉమర్ ఆలీషా, 4. మద్ది పట్టాభిరామరెడ్డి, 5 సాకేటి గురువులు, 6. మహబూబ్ ఆలీ బెగ్ ఎం. ఎల్. ఎ., 7. పొట్నూరి స్వామి బాబు, 8. డా॥ బి. సి. హెచ్. జాన్, 9 విన్నకోట దుర్గారావు, 10. శ్రీ విల్లభనారాయణ పట్నాయక్ గార్లు.

- ఈక్రిందివారు ఆయాజిల్లాలప్రతినిధులచే ఎన్నుకొనబడిరి.

మద్రాసు

11. టంగుటూరి ప్రకాశంపంతులు, 12. శివలెంక శంభుప్రసాద్, 13. తట్టా వెంకటరాఘవాచారి, 14. గడ్డె రంగయ్యనాయుడు 15 ఉప్పులూరి కాళిదాసు, 16. చల్లా జగన్నాథం, 17. బి. ఎస్. మూర్తి, 18 న్యాయపతి నారాయణమూర్తి 19 కొమ్మూరి రాఘవయ్య, 20. బచ్చు జగన్నాథదాసు, 21. శ్రీమతి గుమ్మిడిదల దుర్గాబాయమ్మగార్లు

చిత్తూరు జిల్లా

22 కె. వరదాచారి, 23. పి. కొండారెడ్డి, 24. ఎం వి. పాపన్నగుప్త, 25. టి. ఎస్. రామకృష్ణారెడ్డి, 26. బి రామకృష్ణంరాజు, 27 కె శ్రీనివాసులు శెట్టి, 28. కె. ఎస్. వెంకటరాజు గార్లు.

అనంతపురం జిల్లా

29 కల్లూరి సుబ్బారావు, 30. పప్పూరి రామాచారి, 31. ఎం. నేతురావు, 32. కె. రమణాచారి, 33 నీలంసంజీవరెడ్డిగార్లు.

కడప జిల్లా

34. శ్రీమతి కడప రామసుబ్బమ్మ, 35. శ్రీ వి చిదానందం, 36 పి. పట్టాభిరామరెడ్డి, 37 కొవ్వూరి వీరభద్రరావు, 38 పైరెడ్డి, రంగారెడ్డిగార్లు.

బళ్ళారి జిల్లా

39 ఆర్ రామరెడ్డి, 40 పి. లోకిరెడ్డి, 41 కంభంపాటి లక్ష్మీనరసింహసోమయాజులు, 42 ప్రతాపగిరి వెంకటసుబ్బారావు, 43 కె బలరామసింగ్.

కర్నూలు జిల్లా

44 కె. వెంచురెడ్డి, 45 సూరా రామరెడ్డి 46 రాజా వెదసుబ్బారాయుడు, 47 ఎల కూరి ఎల్లయ్యశెట్టి, 48 ఎగ్గోని వెంకటగత్తమ్మ

నెల్లూరు జిల్లా

49 బత్తెన వెంకటకృష్ణనాయుడు, 50 లేబూరి సుబ్బరామరెడ్డి, 51 ఓరుగంటి వెంకట సుబ్బయ్య, 52 బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి, 53 కె. మణ్యుగం, 54 బెజవాడ గోపాలరెడ్డి, 55 పంగలు కోదండరామిరెడ్డి, 56 ఏ. సుబ్బారెడ్డి, 57 బెజవాడ రామచంద్రారెడ్డి, 58 పొణకా గోవిందరెడ్డి, 59 పైడా సుబ్బరామయ్యశెట్టి, 60 రేబాల దశరథరామరెడ్డి, 61 రేబాల లక్ష్మీవర్నారెడ్డి, 62 బొమ్మా శేషారెడ్డి, 63 రా. పా. విశ్వనాథరావు, 64 బంగుపులనరసింహమూర్తి గార్లు

గుంటూరుజిల్లా

65 కొల్లూరి సీతారామశాస్త్రి రేపల్లె, 66 రావుబహదూరు టి. జాలయ్య, 67 నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావు, 68 కన్నెగంటి సూర్యనారాయణమూర్తి, 69 మోటుపల్లి బాబురావు, 70 త్రిపురనేని రామస్వామిచౌదరి, 71 చింతమనేని భావయ్యచౌదరి, 72 చావలి బాలసుందరరావు, 73 నాగినేని వెంకయ్య, 74 వి. వి. పున్నయ్య, 75 మేకా కోటిరెడ్డి, 76 కాసు బ్రహ్మానందరెడ్డి, 77 దేశరాజు హనుమంతరావు, 78 కోనూరు లక్ష్మీపతి, 79 పీరం వెంకటసుబ్బారావు, 80 శ్రీమతి భారతీరంగా, 81 శ్రీ కె. రామకోటీశ్వరరావు, 82 అరిపిరాల వెంకట హనుమంతరావు, 83 డాక్టర్ మారేమండ రామారావు, 84 పాకూరు సుబ్బయ్యచౌదరి, 85 పాతూరి నాగభూషణం, 86 సుళ్ళపల్లి వెంకట పున్నయ్యశాస్త్రి, 87 జి. శేషుమాధవరావుగార్లు.

పశ్చిమ కృష్ణాజిల్లా

88 అయ్యంకేశ్వర కాశేశ్వరరావు, 89 మల్లెల శ్రీరామమూర్తి, 90 గుమ్మిడిదల వెంకట సుబ్బారావు, 91 కాకరపర్తి భావనారాయణ, 92 అయ్యంకి వెంకటరమణయ్య, 93 శ్రీమతి యార్లగంటి వెంకటరత్నమాంబ, 94 పండ్రంగి కేశవరావు, 96 ఎర్రోజు మాధవాచార్యులుగార్లు.

తూర్పు కృష్ణాజిల్లా

96 డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య, 97 శ్రీ చల్లపల్లి రాజా, 98 శ్రీ పేకుమళ్ల రామచంద్రరావు, 99 భట్టకుమారస్వామి, 100 తెంగిరాల రాఘవరావు, 101 గొల్లపూడి సూర్యప్రకాశరావుగార్లు.

పశ్చిమగోదావరిజిల్లా

102 జబ్బావల్లభుల పురుషోత్త, 103 అబ్దుల్ మజీద్ ఖాన్, 104 నెక్కలపు వీరయ్య, 105 శ్రీమతి చుండూరి రత్నమ్మ, 106 మాగంటి బాపినీడు, 107 శ్రీమతి మూల్పూరు చుక్కమ్మ, 108 తేతలి సత్యనారాయణ, 109 ఆత్మకూరి గోవిందాచారి, 110 వేగేసన సూరపరాజు, 111 దంతులూరి నారాయణరాజు, 112 అద్దేపల్లి సత్యనారాయణమూర్తి, 113 గొట్టుముక్కల వెంకన్న, 114 కొవ్వలి గోపాలరావు, 115 నడింపల్లి తిరుపతిరావుగార్లు.

తూర్పు గోదావరిజిల్లా

116 మల్లెపూడి పల్లంరాజు, 117 క్రొవ్విడి లింగరాజు, 118 మోపలికంటి తిరుమలరావు, 119 కళాపెంకట్రావు, 120 తణికెళ్ళ సత్యనారాయణ, 121 మంతెన నరసింహరాజు, 122 వేమగుంటి పాపాయమ్మ, 123 వెన్నేటి సత్యనారాయణ, 124 పేకుమళ్ళ వెంకోజీ, 125 చాగంటి భీమశంకరశాస్త్రి, 126 బిక్కిన వెంకటరత్నం, 127 నడింపల్లి బంగారురాజు, 128 కోటమర్తి చినరఘుపతిరావు, 129 పి. లక్ష్మణస్వామి, 130 కొండపిల్లి జగన్నాథదాసు, 131 ఉండవల్లి శంకరకోటీశ్వరరావు, 132 చామర్తి సత్యనారాయణ, 133 పెలమర్రి సుబ్బరాయశాస్త్రి, 134 మైలవరపు కృష్ణమూర్తి, 135 పాలెపూడి కాశేశ్వరరావు, 136 పేనపోతుల సూర్యనారాయణరావుగార్లు.

దక్షిణ విశాఖపట్నంజిల్లా

137 రాజాసాగి సత్యనారాయణరాజు, 138 బస్సుల వీర వెంకట సత్యనారాయణ, 139 పుట్టా అమరయ్యశెట్టి, 140 బి. లచన్ననాయుడు, 141 గుళ్ళపల్లి నారాయణమూర్తి, 142 అల్లు జోగినాయుడు, 143 రొంపిచర్ల శింగరాచార్యులు, 144 కళిరెడ్డి పాపయ్య, 145 వసంతరావు బ్రహ్మాజీరావు, 146 ఉదయగిరి సీతారామస్వామి, 147 పూడిపాటి లక్ష్మీనరసింహరాజు, 148 చౌదరి సత్యన్నారాయణ, 149 కూశంశెట్టి వెంకటనారాయణ, 150 ధవళ సూర్యప్రకాశరావు, 151 కోటగిరి సీతారామస్వామి, 152 పాలవలస సంగంనాయుడు, 153 నడుపూరి సింహాచలం, 154 శ్రీమతి వడ్డాది కనులాదేవి, 155 శ్రీమతి మామిడిపూడి వెంకమ్మ, 156 శ్రీమతి తూర్వాటి సన్యాశమ్మగారు, 157 శ్రీ వింజమూరి రమణయ్య, 158 ఆర్. ఎల్. నరసింహం, 159 బుద్ధిరాజు శ్రీశైలమల్లిఖార్జునరావు, 160 యస్. వి రంగనాథం, 161 డా॥ మహమ్మద్దీన్ సాహెబ్, 162 డబ్ల్యు వి. రామారావు, 163 శ్రీ మారేపల్లి రామచంద్రశాస్త్రి కవిగార్లు

ఉత్తరవిశాఖజిల్లా

164 కందాళ సర్వేశ్వరశాస్త్రి, 165 ధమిడిపాటి కృష్ణమూర్తి, 166 పువా యజ్ఞేశ్వరశాస్త్రి 167 కరిమెళ్ళ కుమారస్వామి, 168 గంటి భోగయ్యపంతులు, 169 కాసిన బసవరాజు, 170 జె. వి. రంగారావు, 171 దుక్క సూర్యనారాయణ, 172 తిత్తి బలరామయ్య, 173 దేవరభట్ల నరసింహం, 174 మలిపెద్ది కృష్ణమూర్తి, 175 మల్లా రామమూర్తిగార్లు.

రాష్ట్రేతరాంధ్రులు

బొంబాయి

176 శ్రీ కూన నల్లాస్ చక్రవర్తుల నరసింహాచార్యులు 177 వాకుడేసుల వెంకట సుబ్బారావు, 178 చావలి నాగేశ్వరరావుగార్లు.

కాశీ

179 సుపర్ణ రాజు, 180 మద్దిరాల గోపాలరావు 181. సి. హెచ్. క్షేత్రరాజు, 182. దర్భా సుబ్రహ్మణ్యం, 183. దూర్వాసుల సూర్యనారాయణగార్లు.

జంషెడ్ పూర్

184 బక్షీ నారాయణరావు, 185 వెంపలకొండలరావుగార్లు.

మధ్యరాష్ట్రీయులు

186 బి. సదానందమూర్తిగారు.

బరిస్సా

187 దూర్వాసుల కాశేశ్వరరావు, 188 188 మండపాక ధర్మారావు, 189 గండి సూర్యనారాయణ, 190 రంగిశెట్టి సన్యాసయ్య, 191 వి. కె. రామారావు, 192 కొప్పిశెట్టి రామమూర్తి, 193. లింగజాల వెంకటేశం, 194 కోనేటి రామారావు, 195 తాడేపల్లి వెంకటకృష్ణయ్య, 196 కరిమెళ్ళ కృష్ణమూర్తి, 197 కణితి శ్రీనివాసరావు, 198 వేదనభొట్లా సీతారామయ్య, 199 కండికోట సత్యనారాయణ, 200 పోచిరాజు వైకుంఠం, 201 మోచర్ల సీతారామయ్య, 202 దేశరాజు వెంకటకృష్ణారావు, 203 ఇమ్మడిశెట్టి రామమూర్తి, 204 బోడపాటి సత్యనారాయణ, 205 వైశ్యరాజు కాశీవిశ్వనాథం, 206 కుంజల తరిణీరావు, 207 కొంబాడ లక్ష్మీనారాయణ, 208 ఉన్నవ శంకరరావు, 209 ఉన్నవ వెంకటరామారావుగార్లు.

ఖర్గపూర్

210 ఎం. శ్రీరాములునాయుడు, 211 గుమ్మలూరి లక్ష్మీనరసింహశర్మ, 212 సి. ఏ. రావు, 213 జి. ఎస్. ఎస్. మూర్తి, 214 ఎం. నరసింగరావు, 215 డి. సాంబశివరావుగార్లు.

ఆగ్రా

216 గుండ గణేశ్వరరావు.

రంగూన్

217 శీతంశెట్టి సూర్యనారాయణ, 218 డాక్టరు ఏ. బి. రావుగార్లు.

భుజిడీ

210 డి. వి. శ్యామసుందరరావుగారు.

రసూల్ కొండ

211 న్యాపతి నరసింహస్వామిగారు.

ఆస్కా

212 అప్పికట్ల తుంబనాథం.

ఖిద్దర్ పూర్

213 కె. ఎస్. ఎస్. మూర్తిగారు.

మారిషస్

213 యి. ఎల్. నంబూగారు.

జంషెడ్ పూర్

214 యి. ఎల్. నాయుడుగారు.

మహిందా

2 5 కె. పాపారావుగారు.

కలకత్తా

216 వొబిలిశెట్టి సూర్యనారాయణగారు

మార్కాపురంలో క్షామపరిస్థితులు

ప్రభుత్వమునకు శిస్తురిమిషన్లకై విజ్ఞాపన

(స్వకీయవిలేఖరి)

మార్కాపురం, నవంబరు 23:— మార్కాపురం తాలూకా యెఱ్ఱగొండపాలెం ఫిర్కాయందలి ఒకటిరెండు గ్రామములుతప్ప మిగతా అన్ని గ్రామములలో ఈ ఫసలీ ప్రారంభములో కొద్దిగా వర్షించినందున ముసురుపైర్లు కొన్ని సెంబర్లలో వేసినారు. దరిమిలావర్షములు లేని కారణముచే సుంగారుపైర్లు అన్ని ప్రదేశములలోను బొత్తిగా యెండిపోయినవి.

దరిమిలా సెప్టెంబరునెలలో వర్షములు సుమారుగా కురిసినవి. అందువల్ల అన్నిపొలములలో లేతపైర్లు వేసినారు. పిమ్మట ఈ నెల రోజులవరకు బొత్తిగా వర్షములు లేవు. అందువల్ల సదరుపైరు యెండిపోవుచున్నవి. కాలము చాలకఠినముగ నున్నది. గింజలధర పూర్తిగా పెరిగినది. పశువులకు తగినంతగ్రాసము దొరకడంలేదు. ఫిర్కాప్రజలు యిక వర్షించుననే ఆశలేక పెఅధికారులకు (గవర్నమెంటు) పంటలు బొత్తిగా నశించినవను కారణముచే, మెట్టపైర్లకు రెమిషన్ యిప్పించవలెననియు, పైరుఖుద్దున తనిఖి చేయవలయుననియు జస్టీసులు ఆరంభించినారు గనుక సదరు ఉత్తర్వు పాలించువరకు శిస్తువసూలు నిలుపవలయుననియు ప్రార్థిస్తూ మహజర్లు పంపుకొనుచున్నారు.

వుయ్యూరు వైద్యుల సభ

వుయ్యూరు, నవంబరు 25:— ఈ పురమునగల ఆయుర్వేద, యూనాని, సిద్ధ, అలోపతి, హోమియోపతి, ప్రకృతి, వైద్యులు నలుబది మంది నిన్న సాయంత్రము రాధారి బంగాళాలో నూజివీడు వాస్తవ్యులగు ఆయుర్వేద మహామహోపాధ్యాయ శ్రీ చివుకుల సత్యనారాయణశాస్త్రి గారి అధ్యక్షతను సమావేశమైరి.

సమావేశకర్తయగు వైద్య విద్వాన్ వారి సూర్యనారాయణశాస్త్రి, సభాధ్యక్షులు, ఆకిరిపూడి వెంకటరామచౌదరి, రాయప్రోలు యజ్ఞనారాయణ, సోమయాజులు గార్లు కొందరు సభ్యులు సంఘ ప్రయోజనముల గూర్చి ఉపన్యసించిన అనంతరము అన్ని విధానముల వైద్య సంఘ మేర్పర్చ తీర్మానించిరి.

యీ సంఘమునకు శ్రీమతి మిస్. శేషగిరిరావు యల్. యం. యస్. డాక్టరు గారిని అధ్యక్షురాలుగా ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.

ఉపాధ్యక్షు, కార్యదర్శి పదవులును కార్యనిర్వాహకవర్గమును ఎన్నుకొన్నారు సభ వందనములతో ముగించబడినది.

(స్వ. వి.)

కోయిలకుంట్ల తాలూకాలో క్షామం

అధికారులు వైరుల తనిఖీచేసిరి

(స్వకీయవిలేఖరి)

కోయిలకుంట్ల, నవంబరు 20:— ఈ సంవత్సరం వర్షాభావముచే ఎక్కువగా పైరు నష్టమై తాలూకాయంతటను దుర్భర క్షామపరిస్థితులు ఏర్పడినవి. ముఖ్యముగా బౌరు సబ్ తాలూకాలో బొత్తిగా పంటలు పండలేదనియు, జీవనోపాధికి మార్గములేక చాలామంది కూలీలు, చిన్నరైతులు గ్రామాలు వదలి కెనాలు గ్రామములకు కూలీచేసి జీవనముచేయుటకు వెళ్లినట్లు తెలియుచున్నది. తాలూకాలో ఏర్పడిన క్షామ పరిస్థితులనుతన్ని వారణోపాయములను చర్చించుటకు నిన్నరాత్రి నివర్తి వెంకటసుబ్బయ్యగారు, జిల్లా క్షామనివారణసంఘ కార్యదర్శి అధ్యక్షతక్రింద ఎడ్వర్డ్సురీడింగురూము భవనమునందు తాలూకా కాంగ్రెసువర్కరుల సమావేశము జరిగెను.

కోవెలకుంట్ల ఫిర్కాలో కలుగొట్ల, మంచినీళ్ల గోవిందిన్నె, పెద్దకొప్పెర్ల, చిన్నకొప్పెర్ల, జోళదరాశి, పల్లంపాడు, లింగాల, కూలూగు, పెలుగటూరు, బిజినవేముల, అమడాల, సోదరదిన్నె, భీమునిపాడు, గ్రామములలో తీవ్రమైన క్షామపరిస్థితులు ఏర్పడినవనియు, వెంటనే ప్రభుత్వము పన్నువసూళ్లు ఆపురచేసి, కూలీలకు క్షామనివారణ పనులు కల్పించవలెనని తీర్మానింపబడెను. ఈ గ్రామములలో పర్యటనచేసి ఖద్దరు ఉత్పత్తి పనులవలన ఎంతమట్టుకు నివారణ యిచ్చుటకు వీలుండునో రిపోర్టు చేయవలయునని శ్రీయుతులు గోపిరెడ్డి కేశవరెడ్డిగారు, తాలూకా కాంగ్రెసు ఆర్గనైజరు బొల్లవరం అంకిరెడ్డిగారు తాలూకా కాంగ్రెసు కార్యసంఘసభ్యులు, నియమింపబడిరి. దొర్నిపాడు ఫిర్కాకు శ్రీయుత వడ్డెపూడి నారాయణస్వామిచౌదరిగారు, తాలూకా కాంగ్రెసుసంయుక్తకార్యదర్శి దొర్నిపాడు నాగన్నగారు, లింగందిన్నె ఫిర్కాకు శ్రీ కొనాల అంకిరెడ్డిగారు, గుద్దేటి సుబ్బారెడ్డిగారు నియమింపబడిరి.

క్షామసమయమునందు యీ తాలూకాలో తయారుచేయబడిన ఖద్దర్ గడ్డము ధృవపరచి ఆంధ్రదేశములోనున్న ఖద్దరు డిపోలలో విక్రయించుటకు సహాయపడవలయునని అఖిలభారత కర్ఖరఖాసంఘము ఆంధ్రశాఖవారిని కోరుతూ తీర్మానించిరి.

ప్రస్తుతం కోవెలకుంట్లలో రాయలసీమ మూలాఖాదీ ప్రతిష్ఠాపనవారు కొనసాగించుచున్న ఖద్దరుపరిశ్రమవలన దాదాపు 800 మంది వడుకువారికి జీవనోపాధి కల్పించుచున్నందులకు వారిని అభినందించుచు, సదరు పరిశ్రమను యింకను అభివృద్ధిచేసి, ఈ సంవత్సరం ఏర్పడిన క్షామ బాధమండి ఎక్కువమంది కూలీలకు సహాయపడుదురని శ్రీ తాడిపత్రి మూలా నారాయణస్వామిగారిని సభవారు ప్రార్థించిరి.

బౌరు సబ్ తాలూకాలో క్షామ పరిస్థితులను కనుగొనుటకు నేడుదయం శ్రీయుతులు బి. వి. సుబ్బారెడ్డిగారు, కర్నూలు జిల్లా బోర్డు అధ్యక్షులు, నివర్తి వెంకట సుబ్బయ్యగారు బయలుదేరిరి.

కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ టి. యస్ రాజమయ్యగారు మొన్న భీముని పాడు వగైరా గ్రామములకు వెళ్లి క్షామపరిస్థితులను గురించి రైతులను విచారించినట్లు తెలియుచున్నది.

18, 19 తేదీలు శ్రీ ఎ. మజీదుగారు, ఐ. సి, యస్. నంద్యాల డివిజను సబ్ కలెక్టరు సౌదరదిన్నె, చిన్నకొప్పెర్ల, పెద్దకొప్పెర్ల మొదలగు గ్రామములపర్యటనచేసి పైర్లు తనిఖీచేసిరి సదరుగ్రామముల ప్రజలు తమకష్టనష్టములను తెలుపుకొని తక్షణమే పన్నువసూలుఆపి, భూమిశిస్తు రెమిషను యిప్పించవలయుననియు, కూలిలేక చాలా యిబ్బందిపడు పాటకజనులకు గోడ్డుమొదలగు క్షామపనులను కల్పించవలయునని విన్నవించుకొనిరి అవసరమైన సహాయము చేతునని సబుకలెక్టరుగారు రైతులకు తెలిపిరి

నిన్న ఉదయం మజీదుగారు బౌరుకువల్లిది. సబుతాలూకాలో రెండురోజులు పర్యటన చేయుదు రని తెలియుచున్నది.

భీమవరంతాలూకాలో పశువైద్యశాఖవారిప్రచారము

భీమవరం, నవంబరు 23:— ప్రభుత్వ పశువైద్యశాఖవారిచే పశువులలో కల్గుచున్నటువంటి అంటువ్యాధులు, వాటిని అరికట్టేమార్గములు, క్రమేణా క్షీణదశకు వచ్చుచున్నటువంటి పశుసంతతిని, పునరుద్ధరించుకొనే మార్గములు, ఊరూర ప్రజలలో ప్రబోధము గావించబడుచున్నది ప్రభుత్వమువారు ఈప్రచారమునకుగాను ఒక మోటారువాన్‌ను ఇచ్చియున్నారు. ఆ వానితోబాటు ఈ ప్రచారమునకుగాను, పెటరినరీ అసిస్టెంటుసర్జన్ గారినికూడ పంపుచున్నారు. మాజిక్‌లాంతరుద్వారాను, ఉపన్యాసములద్వారానూ, తగిన ప్రబోధము చేయుచున్నారు. ప్రజలు విశేషముగా పాల్గొంటున్నారు. ప్రస్తుతమే వాన్ భీమవరంతాలూకాసంచారములో నున్నది.

(స్వ. వి.)

ఆంధ్రదేశములో స్థానిక సంస్థలు

కాంగ్రెస్ సభ్యులు రాజీనామా నొసంగవలెను

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ప్రకటన

విశాఖపట్నం, నవంబరు 25:— జిల్లాబోర్డులు, మునిసిపాలిటీల యందలి కాంగ్రెసు అధ్యక్షులు, కాంగ్రెసుసభ్యులు రాజీనామాల నివ్వవలెనని ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుడగు శ్రీ టి. ప్రకాశంపంతులుగారు జిల్లాకాంగ్రెసు కమిటీల ఏజంట్లకు, స్థానికసంస్థలయందలి కాంగ్రెసు పార్టీ నాయకులకు ప్రాంతవలేఖ పంపిరి. డిసెంబరు 15 తేదీలోగా రాజీనామాలు పంపి, సభలకు వెళ్లుట మానవలెనని శ్రీ ప్రకాశంపంతులుగారు కోరుచున్నారు.

ప్రకటన లేఖలో ఈ క్రింది విషయములు కలవు:—

"ఆంధ్రజిల్లాలలో నేను నెలరోజులనుండియు పర్యటనము గావించుచున్నాను. ఈ నెలరోజులలో ప్రతిచోటనేను ఈస్థానిక సంస్థల స్థితినిగూర్చి అధ్యక్షులతోను, సభ్యులతోను చర్చించితిని. ముఖ్యంగా ఒక సంవత్సరమునుండియు ఈసంస్థల దుస్థితి విషయమై నేను చర్చించుచుంటిని. గత ఏప్రెలులో లోకల్ బోర్డుల చట్టము సవరింపబడినప్పటినుండియు నివి స్వాతంత్ర్యము గోల్పోయి, ప్రభుత్వమువారివశమైనవి. ఇందుకు ఆ సమ్మతి దెలుపుటకును, చట్టము సవరింపబడినదిలగాయతు స్థానికసంస్థల నిమయమున ప్రభుత్వమువా రవలంబించుచున్న వైఖరి అసమ్మతి దెలుపుటకును కాంగ్రెసువారు రాజీనామాల నిచ్చి బయటికి రావలసియున్నది. ఆటంకములు లేకుండ ప్రస్తుత సత్యాగ్రహోద్యమమును నడుపుటకు మహాత్ముడు నిర్ణయించియుండుటచేత ఈ సంస్థలమంటి కాంగ్రెస్ వారులు చాలించుకొనివచ్చుట మరింత అవసరమగుచున్నది."

విశాఖపట్టణములో శ్రామిక ధర్మసాధక సంఘసభ

విశాఖపట్నం, నవంబరు 25:— మొన్న మధ్యాహ్నం 1 గంటలకు శ్రీ మల్లిమడుగుల జగన్నాథరావుగారి అధ్యక్షతను విశాఖపట్టణమున శ్రీ డి. వి. రామస్వామిగారి భవనమున శ్రామికధర్మ సాధకసంఘ సభజరిగెను.

తీర్మానములు

అందు "ఆంధ్రదేశమునగల వివిధశ్రామిక ఉద్యమములవారు తమ సంఘ నిర్మాణము చేయుచున్న కార్యక్రమము వారిసమస్యలు గూర్చిన వివరములతో భోగట్టాలను ఈ సంఘమువారు ప్రచురించనున్న "ఆంధ్రశ్రామికోద్యమ ప్రకాశిక" అను గ్రంథమునకు గాను పంపించవలెనని ఆయా ఉద్యమముల వారిని కోరుచును ప్రస్తుతకాలమున యుద్ధపరిస్థితులవల్లను వృత్తిలేనివల్లను కష్టపడుచున్న వ్యవసాయ బస్తీకూలీల కష్టనివారణార్థం తగు చర్యను వెంటనేతీసుకొనవలెనని ప్రభుత్వమును దేశీయులనుకోరుచును తీర్మానములు సభలో ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

(స్వ. వి.)

బాపట్ల తాలూకా రైతుసంఘం

నిడుబ్రోలు నవంబరు 23:— బాపట్ల తాలూకా రయితు సంఘకార్యసమావేశము యీరోజున నిడుబ్రోలులో రామనీడు విద్యాలయములో శ్రీ రావి నరసింహారెడ్డిగారి అధ్యక్షతను జరుపబడి తాలూకా రయితు మహాసభ అప్పాపురంలో ప్రాజెక్టులో గల గరికపాడులో 2-12-41 న జరుపుటకును, మహాసభకు అధ్యక్షులు శ్రీ బ్రహ్మచేగిరెడ్డి బాలిరెడ్డి (ఆంధ్ర రాష్ట్ర) రయితుసంఘ ప్రధాన కార్యదర్శి) గారిని, సభా ప్రారంభికులుగ ఆంధ్రరాష్ట్ర రైతు సంఘాధ్యక్షులను శ్రీ. పి. తిమ్మారెడ్డిగారిని గనుయేర్పాటు చేయుటకు తీర్మానించబడెను. అప్పాపురం ప్రాజెక్టుగ్రామాదులలో అసలే మురుసు సౌకర్యములు లేక నానా అవస్థలు పడుచున్న రయితులకు యీ సంవత్సర వర్షాధిక్యతవల్ల వరదలు వచ్చి పైర్లు పూర్తిగానష్టపడిపోయినవి. గానష్టపడిన భూములకు పూర్తిశిస్తు రిమిషన్ యివ్వవలయునని ప్రభుత్వమువారిని కోరుచు మరియొక తీర్మానం చేసిరి.

(స్వ. వి.)

కారోనేషన్ రీడింగురూము- కావలి

పై సంఘమువారి యాజమాన్యమున రీడింగురూము ఆవరణమందు 30-11.41 వ తేది ఆదివారము సాయంకాలము 5 గంటలకు శ్రీ తల్లావఝుల శివశంకరశాస్త్రిగారు 'కావ్యకళ'ను గురించి ఉపన్యసించెదరు. కవికోకిల శ్రీ దువ్వూరు రామిరెడ్డిగారు అగ్రాసనాధిపత్యము వహింతురని కార్యదర్శి వ్రాయుచున్నాడు.

శుద్ధమయిన వేడినీరు. కొంచెము వేడిచేసిన శుద్ధమయిన పాత్ర. ఒక స్పూన్ టీ యొక్కక్కరికిన్ని మొత్తముగా నొక స్పూన్ యధికముగాను పాత్రలో వేసి బాగుగా మరుగుచున్న నీటిని వేయవలెను. 5 నిమిషములు తాళి గిన్నెలలో పోసి పాలు చక్కెర చేర్చవలెను.

ఇండియన్ టీ

సర్వసామాన్య పానీయము

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డువారిచే ప్రకటించబడినది IK144 V

ఇండియన్ తేయాకులలో శ్రేష్ఠమైనది



ఉత్తేజకరమైనది
నేదదీర్చును
జా కూజ, తెల్లని లేబిల్ అండ్ టీ గరల్

LTK 32 B

తూర్పు కృష్ణాజిల్లా రాజకీయ మహాసభ

30-11-41 వ తేది ఆదివారమున సుప్పల్లేరు గ్రామములో తూర్పు కృష్ణాజిల్లా రాజకీయ మహాసభ ఏర్పాటు చేయబడినది.

అధ్యక్షులు:—శ్రీ కల్లూరు సుబ్బారావుగారు యం. యల్. ఎ.

సభా ప్రారంభకులు:— శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు యం. యల్. ఏ.

పతాకారోహకులు:— శ్రీ మల్లిపూడి పల్లంరాజుగారు యం. యల్. ఏ. తూర్పు గోదావరి జిల్లాబోర్డు అధ్యక్షులు.

శ్రీయుతులు, పట్టాభి, ప్రకాశం, కొండా వెంకటప్పయ్యగార్లు మున్నగు పలువురు ఆంధ్ర ప్రముఖులు విచ్చేసి తమ సందేశములనిచ్చెదరు.

జిల్లాలోని కాంగ్రెసు వారులెల్లరూ విచ్చేయ ప్రార్థితులు.

లీగుసభ్యులు స్థాయిసంఘసభలకు హాజరు

(౫)

ఎసెంబ్లీ బాయ్‌కాటు అంత మొందెనా?

న్యూఢిల్లీ, నవంబరు 25 — ముస్లిమ్‌లీగుపార్టీ సభ్యులను సర్ రజాలీ, పిరాచా గారలు ఎమర్జెన్సీ కమిటీసభకు హాజరగుటచేత, లీగువారు గావించిన భారత శాసనసభా బహిష్కరణ మంతమైనట్లు కనబడుచున్నది.

ఈ బహిష్కరణము గత సభికుమాత్రమే వర్తించుటచేత యికముందు జరుగుకమిటీసభలకు లీగుసభ్యులు హాజరు కావచ్చునని చెప్పబడుచున్నది. డిసెంబరు 15 తేదీన జరుగు రైల్వేల ఆర్థిక స్థాయిసంఘసభకుగూడ లీగు పార్టీ సభ్యులు హాజరగుదురు. (ప్ర. వి)

గంటల పంచాంగం

శ్రీ వృష నం॥ మార్గశిర శు॥ దశమి
1941 నం॥ నవంబరు 28 శుక్రవారం
శు॥ దసా 5-1 ఉపరా 12-5 వర్జ్యం
ప 9-1 మొ 10-41 కు.
శు॥ ఏకాదశి నవంబరు 29 శనివారం
శ॥ ఏసా 5-13 రే రా 1-48 వర్జ్యం
ప 12-55 మొ 2-37 కు.

ఆంధ్రపత్రిక
1941 నం॥ నవంబరు 27-వ తేది
గురువారము

రాయలసీమ ఆర్థికాభివృద్ధి

పశ్చిమాంధ్ర మండలముల ఆర్థికాభివృద్ధి యావశ్యకతను గురించి ప్రభుత్వమువారు అంగీకరించి యేయుండిరి. కఱవు నివారణోపసంఘము చేసిన సూచనలన్నింటిని ఆచరణలో బెట్టలేకున్నను ప్రత్యేకముగ ఆర్థికాభివృద్ధి సంఘమును స్థాపించి యేయేమార్గము లనుసరణీయములో పరిశీలించుచున్నారు. కాని యీ పరిశీలనలు త్వరితముగ పూర్తి కావలెను. వాని ఫలితములు వెంటనే ఆచరణలోనికి రావలెను. అప్పుడే నేడు తాండవించుచున్న క్షామపరిస్థితులను గొంతవరకైనను యెదుర్కొనవచ్చును.

బెల్లారిలో కిందటి సోమవారము సమావేశమైన ఆర్థికాభివృద్ధి సంఘముప్రభుత్వమునకు ముఖ్యములగు సూచనల జేసెను. చెరువుల మరమత్తులను గూర్చి విచారించుటకేర్పడిన సిబ్బందియే ప్రాజెక్టుల విషయమును గూడ ఆలోచించకుండ ఇరిగేషను ప్రాజెక్టుల పరిశీలనకు వేరు సిబ్బందిని నియమించవలెనని శ్రీ ఆర్. సూర్యనారాయణ రావుగారు చేసిన సూచనను ప్రభుత్వ మంగీకరింపవలసినదిగ సలహా నిచ్చుచు తీర్మానించెను. ఈ సమావేశములందు ముఖ్యముగ నీటి సాగును గురించి సంపూర్ణముగ పరిశోధనల జేయుటనుగూర్చి యోచించిన యుక్తముగ నుండునని సహకార సంఘముల రిజిస్ట్రారుగారు చేసిన సూచన చాల ముఖ్యమైనది. కాని ప్రభుత్వమువారు యీ యోచనలతో కాలహరణముజేయక వెంటనే సాధ్యమైనంత త్వరలో నీకార్యములను ప్రారంభించు నాలోచనల జేయవలెను. 1942-43 బడ్జెటులో రాయలసీమయందు తుంగభద్ర ప్రాజెక్టు కార్యమునకును, చెరువుల మరమ్మతు అభివృద్ధి కార్యములకును యేర్పాటుజేయవలసి యుండును. అందువలన నెంతమంది కూలీలకో పని యేర్పడగలదు. వారు తమ ప్రాంతములను విడిచి అన్నమెక్కడ దొరకునా యని దేశదేశములవెంట దిరుగవలసిన యవసరము లేకుండ పోవును.

ఈ సమావేశమున పారిశ్రామికాభివృద్ధి సమాలోచన యు జరిగెను. బెల్లారిలో సబ్బు తయారు జేయుటకు గురించి పని చేసి చూచి సాధ్యమైనయెడల ఆ పని ప్రారంభించవలెనని ప్రభుత్వమునకు సలహా నిచ్చుచు తీర్మానించిరి. ప్రభుత్వమువారు బెల్లారిలో నూలు మిల్లును స్థాపించు నాలోచన చేయవచ్చునని శ్రీ మహాబలేశ్వరప్పగారొక సూచన చేసిరి. ప్రభుత్వమువారు సరియైనహామీ యిచ్చికొన్ని వాటాలను దీసుకొనేయెడల 10 లక్షల మూలధనము సమకూర్చవచ్చునని వారు చెప్పిరి. ఇప్పుడు ఏ ఫ్యాక్టరీల బెట్టుటకైనను యంత్రసామగ్రి యెటుల లభించగలదో యోచించి పని చేసినయెడల యీ సూచనమిగుల నుపయుక్తమైన దనుటకు సందియము లేదు. రాయలసీమలో పండుప్రత్తి నచ్చటనే నూలుగా తయారుజేయుటకును, నేతపని వారిద్రకు నూలు దొరకునటుల జేయుటకును మిగుల దోడ్పడగలరు.

కాని ముఖ్యముగ నీ మండలములందు సాధ్యమగు గృహపరిశ్రమల నభివృద్ధి జేయుటను గురించి యాలోచించి వెంటనే పనిజేయుటకు నవకాశము లుండునని తలంచెదము. మద్రాసు పారిశ్రామికశాఖాధికారియు నీ సభయందాయంశమునే ముఖ్యముగ నొక్కివక్కాణించిరి. సబ్బు, పట్టు, గాజులు మున్నగు గృహపరిశ్రమలగురించి పరిశోధనల జేయవలెననియు, త్వరలోనే యీ ప్రాంతములందు నూలు పరిశ్రమ శాస్త్రజ్ఞుడు సంచారము జేయుననియు చెప్పిరి. ఈ మండలములందు యే యే గృహపరిశ్రమల కవకాశములు గలవో కొన్నిసంవత్సరముల క్రింద ప్రత్యేకోద్యోగిని నియమించి నివేదించినమీదట యూరకున్నట్లుగాక యిపుడు వెంటనే కార్యారంభము ముఖ్య మని ప్రభుత్వమువారు గమనింపవలసి యున్నది.

కోయిలకుంట్ల, మార్కాపురం, నంద్యాల మున్నగు తాలూకాలనుండి క్షామపరిస్థితుల వార్తలు వచ్చుచున్నవి. వెంటనే క్షామ నివారణ కార్యములను యేర్పాటు చేయవలసిన యవసరమేర్పడినటుల దెలియుచున్నది. ఈ సమయమున నామండలముల నుండి ఆహారద్రవ్యములు యెగుమతి గాకుండ నిషేధించియు, చౌకగా బీదలకు నవి లభించునటుల జుకాణములను బెట్టియు, పశువులకు మేత లభించునటుల డిపోలను బెట్టియు వెంటనే తోడ్పడవలసి యున్నది. అనధికారసంఘములు అ. భా. చరఖాసంఘము వంటివి నూలు వడుకు పనులను గూడ యేర్పాటు చేయవచ్చును. ప్రస్తుత మీ మండలములం దేర్పడినపరిస్థితులు ప్రభుత్వ దృష్టినేగాక ఆంధ్రలోక మంతటి దృష్టిని ఆకర్షించునని తలంచెదము. విశాఖపట్నంలో ఆంధ్రమహాసభ పారిశ్రామిక ఆర్థికాభివృద్ధిని గురించి చేసిన తీర్మానముల నాచరణలో బెట్టుటకును ఇదియే తరుణము.

అమెరికా - జపాను

అనుకొనినంతా జరిగి తీరినది. జపానుకూ అమెరికాసంయుక్తరాష్ట్రములకు జరుగుచున్న సంప్రదింపులు విఫలమైనట్లు నేటి వార్తలు కూడిగ తెలుపుచున్నవి. ఇందుకు ఆశ్చర్యము చెందవలసిన పనిలేదు. ఏనాడైతే జపాను అమెరికాను కోరరాని కోర్కెలను కోరెనో ఆనాడే అమెరికాకును జపానుకును ఈ బేరము ముడిపడునట్టిది కాదని తోచెను. జపాను అమెరికాను కోరిన షరతులలో ముఖ్యమైనవాటిని 'జపాను టైమ్సు అండ్ అడ్వర్టయిజర్' పత్రిక ఇట్లు ప్రకటించెను:

(1) చైనా ప్రభుత్వమున కిటుపై ఆర్థిక, సైనిక సహాయ మెంతమాత్రమును చేయరాదు. (2) చైనా విషయములో జపాను తనయిష్టము వచ్చినట్లుప్రవర్తించుటకుస్వాతంత్ర్యముండవలెను (3) జపానుపై సైనిక, నౌనిక, వైమానిక దిగ్బంధమును తొలగించవలెను. (4) తూర్పు ఆసియాయందు జపాను ఆధిపత్య మంగీకరించవలెను. ఈగొంతెమ్మకోరికలకు ప్రతిగా అమెరికా ఈక్రింది షరతులను అడిగెనట.

(1) జపాను అక్షరాజ్యములనుండి వేరుకావలెను. (2) ఇంతటనుండి అన్యాక్రమణము కట్టిపెట్టవలెను. (3) చైనా, ఇండో-చైనాలనుంచి జపాను తన సైన్యములను ఉపసంహరించుకొనవలెను. (4) ప్రాచ్యఖండమున అందరకును సమానవ్యాపారహక్కు లుండవలెను మాత్రము జపాను ఆమోదింపవలెను

ఉభయపక్షరతులును పరస్పర మొకదాని కొకటి ఎంతవిరుద్ధముగనున్నవో పైకి తెలియుచునే యున్నది. ఈ షరతులపై రెండు రాజ్యములకును సంధి యసంభవమే యని చెప్పనవసరము లేదు. శాశ్వతమగు సంధి షరతులు విఫలమైనప్పటికిని, కొన్ని మాసముల వరకైన అమెరికా జపానులమధ్య సంఘర్షణను నివారించు నుద్దేశముతో సంయుక్తరాష్ట్ర ప్రభుత్వము తాత్కాలిక సంధికొరకు ప్రయత్నించెనట. ఇండో-చైనాను, హైనాన్ ద్వీపమును, హాంకాంగ్ సింగపూరుల మధ్యనుండు చిన్న చిన్న ద్వీపములను వదలిపెట్టుటకు జపాను సమ్మతించినట్టు, చైనా విషయములో మాత్రము జపాను పిడికిలి బిగించినట్టు తెలియుచున్నది

జపాను బెదరింపులకు జడిసి అమెరికా చైనాకు అన్యాయము జరుగకుండ సూచినందులకు సం. రా. ప్రభుత్వమువారిని అభినందించుచున్నాము. జనరల్ ఛాంగై-షేక్ గతవారము పీపిల్సు పొలిటికల్ కౌన్సిలులో మాట్లాడుచు జపానును శిథిలపరచుటకు శీతకాలమే అనుకూలమైన తరుణ మనియు, బ్రిటను అమెరికాలు జపాను నోడించుటకి పుడు చైనాకు తోడ్పడి, రాగల వేసవిలో రష్యాకు అపజయము వాటిల్లకుండ కాపాడవలెననియు కోరెను. బ్రిటను, అమెరికాలు జపాను జర్మనీలకు ప్రతికూలముగ చైనా, రష్యాలకు తోడ్పడుటవలన పరార్థమును స్వార్థమునుకలసి రాగలవు. జనరల్ ఛాంగై-షేక్ చెప్పినట్టు అక్షరాజ్యములు వెనుకనుండి తమపైబడుటను బ్రిటను అమెరికాలు చూచుచు నూరకుండజాలవు. ఇదివరకు వలె ఇటు పైన కూడ జపాను ఆటలను సాగనిచ్చినచో వసంతాగమముతో జపాను జర్మనీతో చేతులుకలిపి అటు రష్యా పతనమునకు తోడ్పడవచ్చును; ఇటు దక్షిణమున ఇండియన్ మహాసముద్రమునందు యిచ్చవచ్చినట్లు చెలరేగనూ వచ్చును. ఈ కారణములను బట్టి అమెరికా సం. రా. ప్రభుత్వము ఈ రాయబారము లందు అవలంబించిన వైఖరి అర్థవంతముగనే యున్నది.

ఇటుపై జపాను ఎంతోకాలము గోడమీది పిల్లివాటముగ కూర్చుండుటకు వీలులేదు. జపాను ప్రధాని జనరల్ టోజో మొన్నటిదినమొక సభలో ఉపన్యసించుచు "గత 26 శతాబ్దములలో ఇంతటి మహోపద్రవకరమైన స్థితి ఎన్నడును సంభవించి యుండలేదు. కాని ఈ క్లిష్టపరిస్థితి నుండి విడివడుటకు జపానుకు మహదవకాశము లభించెను" అనెను. డచ్చి ఇండీసు దీవులలో నుండు జపానువారు రెండువేలమంది తమ దేశమునకు మరలిపోయిరి. జపానులో నుండు అమెరికనులందరును దేశమును వదలి వెళ్లవలసినదిగ జపానులోని సం. రా. ప్రభుత్వపు రాయబారి ప్రకటించెను. తాయి లెండు పై యుద్ధము తప్పదని బాంకాకు రేడియో హెచ్చరించెను. ఈచిన్నెలన్నియు జపానుకు అమెరికాకారికు యుద్ధమనివార్యమని సూచించుచున్నవి. అమెరికా బ్రిటను, చైనా, డచ్చి ఈస్టుఇండీసుల సంయుక్తబలము నెదుర్కొని జపానుఏ మాత్రము తన మనోరథమును సాధించుకొనజాలునో కాలమే నిర్ణయించగలదు.

రాయలసీమ ఆర్థికాభివృద్ధి

ఇరిగేషను ప్రాజెక్టులకై ప్రత్యేక విచారణసంఘ నిర్మాణము

'ఎకనమిక్' బోర్డువారి నిర్ణయము

ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధి విషయమై విచారణ

(స్వకీయవిలేఖిరి)

బెల్లారీ, నవంబరు 25:—

రాయలసీమఅభివృద్ధికై క్రొత్తగా నేర్పరుపబడిన 'ఎకనమిక్ డెవలప్‌మెంటుబోర్డు' రెండవసమావేశము నిన్న బెల్లారిలో జరిగెను. బోర్డుఅధ్యక్షుడగు ప్రిస్టలీగారు అధ్యక్షత వహించిరి.

తటాకపునరుద్ధరణ కార్యమునకై నుంజూరుచేయబడిన సిబ్బందిగాక రాయలసీమలో ఏయే ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తింపవచ్చునో విచారించుటకు సభవారు ప్రత్యేకముగా కొంత సిబ్బందిని మంజూరు చేసిరి.

వాణిజ్యపారిశ్రామికశాఖ డైరెక్టరు గ్రీన్ గారు, పరపతిసంఘములరిజిస్ట్రారు ఎస్. ఏ. వెంకట్రామన్ గారు, ఇరిగేషన్ డెప్యుటీ చీఫ్ ఇంజనీరు, ఫారెస్టుల చీఫ్ కాన్సర్వేటరు వ్యవసాయశాఖడైరెక్టరు, బల్లారిజిల్లా కలెక్టరు, బోర్డుకార్యదర్శి నాయుడుగారు, మరియల్లురు ప్రజాప్రతినిధిసభ్యులు, భారతసేవాసంఘసభ్యులగు ఆర్. సూర్యనారాయణరావుగారు, శ్రీ శేషారెడ్డికృష్ణయ్య, వై. మహాబలేశ్వరప్పగారలు సభలో పాల్గొనిరి.

సబ్బుపరిశ్రమ

సబ్బుచేయుటకెట్లో రాయలసీమప్రజలకు ప్రదర్శించుటకుగాను 1942-43 సం॥లో ప్రతిగ్రామమునకు వెళ్లువారిని కొందరిని నియమింపవలెనని పారిశ్రామికశాఖ డైరెక్టరు గావించినసూచన ప్రప్రథమమున సభవారి చేవిచారింపబడెను. రాయలసీమ ఆర్థికముగా వృద్ధికావలెనని ప్రభుత్వమువారు బాటుపడుచుండుటచేత ఫామిన్‌కోడు రివిజను కమిటీవారు గావించియుండినసూచన పనికరించి ఈ ప్రతిపాదన గావింపబడుచుండెనని పారిశ్రామికశాఖడైరెక్టరు గ్రీనుగారు చెప్పిరి. ఇందుపై కొంతచర్చ జరిగిన తరువాత బెల్లారిలో పారిశ్రామికపాఠశాల యుండుటచేత సబ్బు చేయువిధమును బెల్లారిలో మొదట ప్రదర్శించి, ఈప్రదర్శనమువలన ప్రయోజనముకలిగినచో ప్రతిగ్రామమునకు సబ్బుచేయు టెట్లో నేర్పువారిని పంపుస్కీమును కొనసాగింపవలెనని ప్రభుత్వమువారికి సలహా నొసంగుటకు సభవారు తీర్మానించిరి.

నారపరిశ్రమ

అనంతపురాదిజిల్లా పేనుగొండలో నారతయారుచేయుటకై ద్రవ్యసహాయము చేయవలసినదని మేజర్ ఓక్లీగారు పెట్టిన దరఖాస్తును తరువాత సభవారు విచారించిరి. కలకత్తాయందలి ఇండియా ప్రభుత్వ కంట్రాక్టర్లకు మేజర్ ఓక్లీగారు వారి సప్లయి చేయుచుండిరని తెలియవచ్చెను. ఎక్కువమేరలో పెట్లు నాటి నాట్లు సంవత్సరము లైనతరువాత యిప్పటికంటె 10 రెట్లు నార తయారుచేయుటకు ఓక్లీగారు సంకల్పించుచున్నారు. మూడు లారీలమీద పన్నుమినహాయింపవలెను లేదా అంతకు సమము ద్రవ్యసహాయము చేయవలెను అని ఓక్లీగారు కోరినట్లు తెలియవచ్చెను. ఓక్లీగారు నార సప్లయి గారంటీ చేయుదురా అని సభలో సంశయము కలిగెను. కనుక స్కీము విషయమై వివరములు కనుగొనుటకుగాను సభవారు నిర్ణయము నాపియుంచిరి.

ఇరిగేషను స్కీము

రాయలసీమలో ఇరిగేషను స్కీముల విషయమై విచారించుట కొక ప్రత్యేక సబ్‌డివిజను నేర్పరుపవలెనని ఆర్. సూర్యనారాయణరావుగారు గావించిన సూచనను సభవారు తరువాత విచారించిరి. తటాకపునరుద్ధరణమునకై ప్రభుత్వమువారు మంజూరుచేసిన సబ్‌డివిజనువారి 5 ఇరిగేషను ప్రాజెక్టులను విచారించుటకు తగినది కాదనియు, తటాకపునరుద్ధరణ కార్యక్రమమునకు ఆటంకము లేకుండ యితర ఇరిగేషను స్కీములను కొనసాగించుటకై మరియొక సబ్‌డివిజను యేర్పరుపబడవలెననియు, శ్రీ సూర్యనారాయణరావుగారు చెప్పిరి.

శ్రీ సూర్యనారాయణరావుగారి సూచనను ప్రభుత్వమువారు అమలుచేయ వలెనని సభవారు ప్రభుత్వమునకు సలహానిచ్చిరి. మరియు, తటాకపునరుద్ధరణ కార్యక్రమము విషయమై కలెక్టరుగుండ సంగతులు కనుగొనుటకు గూడ నిశ్చయించిరి.

బోర్డు కార్యాలయము మద్రాసులో నుండును

బోర్డు కార్యదర్శి కార్యాలయము బెల్లారిలో నుంచవలెనని ఫామిన్‌కోడ్డు రివిజను కమిటీవారు గావించిన సలహా తరువాత చర్చింపబడెను ఈ బోర్డు తాటాకు సభ్యులందరు మద్రాసులో నుండవలసినను, కార్యదర్శులు గూడ మద్రాసులోనే యుండుట వలనను, ప్రస్తుతము కార్యాలయమును మద్రాసులోనే యుంచి, అవసరమగునాడు కొంతకాలమైన తర్వాత కార్యాలయమును రాయలసీమలో నేదేని తగిన ప్రదేశమునకు మార్చవచ్చునని 1941 సం॥ మార్చిలో బోర్డును ఏర్పచిన సమయమున ప్రభుత్వమువారు నిర్ణయించినట్లున్నది. కనుక బోర్డు కార్యదర్శిని మద్రాసునుండి బెల్లారీమార్చుటవసరము కాదని సభవారు తీర్మానించిరి.

ముందు కార్యక్రమము

ముందు బోర్డువారవలంబింపవలసిన కార్యపద్ధతులను తర్వాత సభవారు విచారించిరి. బోర్డు వారేదేని ఒక విషయమును విచారించునో, ప్రభుత్వ శాఖలవారు తెలుపు విషయములను మాత్రము గాక, ఆయా స్థలములలోని ప్రముఖులతో సాలోచించి, పరిశ్రమ నేర్పరుచునో కలుగుకష్టసుఖములను, సాధకబాధకములను పూర్తిగా విచారింపవలెనని ప్రభుత్వమువారియుద్దేశ్యమైనట్లు తెలుపబడెను. బోర్డుసభలుగూడ విచారణకు తోడ్పడు స్థలములయందే జరుగవలెను. తోళ్లను నునుపుచేయు పరిశ్రమ విషయమై విచారించునప్పుడు గుత్తి, గుంతకలులోని పెద్దతోళ్ల ఖార్ఖానాలను చూచుటకుగాను ఆప్రదేశములలో సభలు జరుగవలెనని ప్రభుత్వాభిప్రాయ మని తెలుపబడెను.

డిపార్టుమెంటులు చేయుచున్న పనికి తాము అడ్డువచ్చుచున్నారను ఆక్షేపణ లేకుండ ఏదోఒక నిశ్చితమగు విషయమై విచారణచేయు టుచితమని బోర్డు అధ్యక్షుడు చెప్పెను.

బెల్లారిలో నేర్పరుప సంకల్పించుచున్న ఫాక్టరీలకు యంత్రములు సప్లయిచేయు విషయమై విచారణజరుగవలెనని పై. మహాబలేశ్వరప్పగారు సూచించిరి. కొన్ని వాటాలు పుచ్చుకొని బెల్లారిలో నూలుమిల్లు స్థాపనకై ప్రభుత్వమువారు ప్రోత్సాహము చేయవచ్చుననిగూడ ఆయన చెప్పెను.

స్కీము విషయమై వ్రాతపూర్వకముగా తెలుపవలెనని అధ్యక్షుడు కోరెను.

ప్రభుత్వమువారు సరియైన వాగ్దానములు గావించుచో 10 లక్షల పెట్టుబడితో బెల్లారీలో నూలుమిల్లుస్థాపింపవచ్చునని శ్రీ మహాబలేశ్వరప్పగారనిరి.

పారిశ్రామికస్కీములకు విద్యుచ్ఛక్తిఅత్యవసరమని గ్రీనుగారనిరి. ప్రక్కనే యున్న మైసూరు సంస్థానమునుండి విద్యుచ్ఛక్తి సప్లయి యగు అవకాశము కలదని మహాబలేశ్వరప్పగారనిరి.

సబ్బులుచేయుట, గాజులుచేయుట, పట్టు మున్నగు గృహపరిశ్రమలను వృద్ధిచేయు విషయమై బాగుగా విచారణ చేయవలెనని గ్రీనుగారు చెప్పిరి. బట్టల మిల్లు విషయమై పరిజ్ఞానము గల ఒక అధికారి త్వరలో రాయలసీమయందు పర్యటనము చేయునని గూడ ఆయన చెప్పెను

జొన్నలనుండి 'నూల్టు' తయారుచేయుట నేర్చుటలో చాల ప్రయోజనముండునని ఆర్. సూర్యనారాయణరావుగారు సూచించిరి

ఒకప్రాంతములో కరవు వచ్చినట్లు కనబడునప్పుడు ఆ ప్రాంతమునుండి ఆహారపదార్థములను ఎగుమతిచేయకుండ చేయవలెను బొంబాయిరాష్ట్రములో నిట్లు చేసియుండిరి అని మహాబలేశ్వరప్పగారు సూచించిరి

ఒక్కొక్కసభలో ఒక్కొక్కవిషయమును సంపూర్ణముగా విచారించుట మంచిదని ఎస్. ఏ. వెంకట్రామన్ గారు సూచించిరి

ఇదుకు అధ్యక్షుడంగీకరించెను.

రాయలసీమలో పాఠశాలగంగవిషయమై విచారణచేయుటకు అవకాశములు కలవని గ్రీన్ గారు చెప్పిరి. తరువాత ఆయన హిందూపూరకంబళ్లు ప్రదర్శించెను.

బోర్డుసభ్యులుకొందరుసేదుసిరుగుప్పవ్యవసాయపరిశోధనాకార్యాలయమునుపరిశీలించుచున్నారు. నిన్న సాయంత్రము ఎస్ ఏ. వెంకట్రామన్ గారును, డైసన్ గారును మద్రాసు వెళ్లిపోయిరి.

సభ పూర్తియగుటకు పూర్వము రాయలసీమ మహాసభ స్థాయిసంఘ తీర్మానములు సభవారి కందజేయబడెను. ఈజిల్లాలో కరవు నివారణమునకై చేయవలసినపనులను తీర్మానములు స్పష్టపరిచెను.

డానెట్సు ప్రాంతంలో రష్యను విజయము

లండను, నవంబరు 27 —

మాస్కోరంగంలో వాల్కాలాన్సుకువద్ద జర్మను సేనలు ముందుకు చొచ్చుకొనిపోలేదు

డానెట్సుప్రాంతములో రష్యనులు మరికొన్ని విజయములను సాధించిరి. ఇచ్చట రష్యను సైనికదళములకు దొంగదెబ్బగా యుద్ధమునేయు రష్యనుసైనికులు గూడ తోడ్పడి చాలామంది జర్మనులను సంహరించిరి. దొంగతనముగా యుద్ధముచేయు రష్యనుసైనికులు వేగుచూచివచ్చి ఒక గ్రామములోనున్న జర్మను సైనికదళములకు సంబంధించిన రహస్యముల నెరిగించుటవల్ల ఆగ్రామము సులభముగా పట్టుపడినది. ఇచ్చటి జర్మనుసైనికులకు సహాయముగా వచ్చుచున్న జర్మను సైనికదళము మార్గమధ్యమునే నాశన మొనరింపబడెను.

బ్రిటనుకు విమానములు

అమెరికను వైమానికులు బ్రిటనుకు నడిపించుకొని పోదురు

వాషింగ్టను, నవంబరు 27 —

అమెరికా సంయుక్త రాష్ట్రములు బ్రిటనుకుగాను తయారుచేసిన విమానముల నింతవరకు బ్రిటిషువైమానికులు నడిపించుకొని బ్రిటను చేర్చుచుండిరి. ఇక అమెరికా సంయుక్త రాష్ట్రముల వైమానికులుకూడ ఆపనికి పూనుకొందురని తెలియుచున్నది.

జర్మనీపై బ్రిటిష్ విమానదాడి

లండను, నవంబరు 27 —

గతరాత్రి జర్మనీ వాయవ్యప్రాంతము మీద బ్రిటిషు విమానాలు బాంబులు వేసెను.

సింగపూరువద్ద నీటిమందుగనులు

లండను, నవంబరు 27—

సింగపూరుకు తూర్పుగా సముద్రంలో మందుగనును నాటబడెనని బ్రిటిషుఅధికారులు ప్రకటించుచున్నారు.

బిశ్వనాథదాసు, మెహతబుగార్లు

వర్ధా, నవంబరు 27—

బిశ్వనాథదాసుగారు ఒరిస్సా మాజీ ప్రధాని, హరికృష్ణ మెహతబుగారు త్వరలో గాంధిగారిని వచ్చి మాటాడలని తమరాష్ట్రంలో మంత్రిపదవి స్వీకారం గురించి గాంధిగారితో చర్చించెదరు వీరు ప్రస్తుతం జెయిలులో నున్నారు. కొద్దిరోజులలో విడుదలగుదురు.

సరళాదేవి రాజీనామా నిచ్చి, పోటీ చేయాలి

వర్ధాగంజి, నవంబరు 27 —

ఒరిస్సా కాంగ్రెసు శాసన సభ్యురాలగు శ్రీమతి సరళాదేవిగారి విన్నపమునకు ప్రత్యుత్తరంగా డా॥ రాజేంద్రప్రసాదుగారు, ఆమెను రాజీనామానిచ్చి, తిరిగి అసెంబ్లీ సభ్యత్వమునకు స్వతంత్రంగా నిలచి పోటీ చేయమని కోరిరని తెలియుచున్నది.

(యు. ప్రె)

★ వ్యాఖ్యలు-విమర్శలు ★

దేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వ పద్ధతి ఏర్పడాలి. కనుక ప్రజలకు అభిప్రాయస్వాతంత్ర్యం ఉండాలి. అభిప్రాయస్వాతంత్ర్యం వుండవలెనని చెప్పినప్పుడు అభిప్రాయభేదాలు వుండవచ్చునని అర్థం. అభిప్రాయభేదాలను బట్టి వేర్వేరు పార్టీలు దేశంలో ఏర్పడతప్పదు. వీనినే వివిధ రాజకీయ పక్షాలు అంటాము. జర్మనీవంటి దేశంలో వివిధరాజకీయపక్షాలకు అవకాశంలేదు. ఒక్క నేషనల్ ప్రభుత్వపక్షపు పార్టీ దేశమంతటా వుండవలెననీన్నీ, ప్రజలందరూ ఆఒక్క పార్టీలోనే నిర్బంధ విధిగా చేరవలెననీన్నీ బలాత్కరిస్తారు. అందువల్లనే అట్టి ఏకైకపార్టీ ప్రభుత్వపద్ధతిగాని ఆడిక్టేటరు ప్రభుత్వపద్ధతిగాని మనకు అక్కరలేదు. అందుకనే మనకు కావలసింది ప్రజాస్వామ్యపద్ధతి అని కోరుతున్నాము.

* * *

అయితే యీ ప్రజాస్వాతంత్ర్య రాజ్యాలలో మతవిభేదాలనుబట్టి రాజకీయపక్షాలు ఏర్పడడంలేదు. మతం అనేది ఆముష్మిక విషయంగాని ఐహికవిషయంకాదు. రాజ్యాంగ వ్యవహారాలు ఎక్కువగా ఐహికవిషయాలే గాని ఆముష్మికవిషయాలుకావు. ఎవరి మత స్వాతంత్ర్యం వారికి ఉంటే చాలు. కనుక రాజకీయవ్యవహారాలకు మతవ్యవహారాలకు ముడిపెట్టడం అవ్యక్తం.

* * *

మతవిషయాల్లో రాజకీయవిభేదాలను పాటిస్తున్నామూ మతీయులో సమాజు చేసినప్పుడు, మతీయులోకివచ్చిన మహమ్మదీయులందరూ "భాయి, భాయి," అంటూ ఏకముగా భగవత్ప్రార్థనలు చెయ్యాలి అట్లాగే చేస్తున్నారు. అంతేగాని, ఆమసీదులో ఆ నమాజుసమయంలో కాంగ్రెసుపార్టీ మహమ్మదీయులందరూ ఒకవైపుగాను, ముస్లింలీగు మహమ్మదీయులందరూ ఇంకొకవైపుగాను తిరిగి వేర్వేరుగా నిల్చుండి ప్రార్థనలు చెయ్యరు. లేదా, కాంగ్రెసుపార్టీ మహమ్మదీయులకుమాత్రం ప్రత్యేకంగా ఒక మసీదున్నూ, ముస్లింలీగు మహమ్మదీయులకు ప్రత్యేకంగా ఇంకొకమసీదున్నూ ఏర్పాటు చెయ్యరు. అదేవిధంగా హిందూమతాచారకర్మకాండలో కూడా రాజకీయ పార్టీల విభేదాలు ప్రవేశించడానికి వీలులేదు. కనుక రాజకీయవ్యవహారాలలోమతభేదాలువర్తించడానికిగాని, మతవిషయాలలో రాజకీయ విభేదాలు వర్తించడానికిగాని వీలులేదు.

* *

ఏ వ్యవహారకాండయైనా దానికదిప్రత్యేకంగా ఉండాలి. ఆస్పత్రిలో రోగులను చేర్చుకొని చికిత్సలు చేసేటప్పుడు హిందువులకు ప్రత్యేక చికిత్సశాలలుగాని మహమ్మదీయులకు ప్రత్యేక చికిత్సశాలలుగాని ఏర్పాటు చెయ్యాలి అంటే అవ్యక్తంగా ఉంటుంది. కాని, ఇంగ్లీషు వైద్యశాలలు, ఆయుర్వేద వైద్యశాలలు వేర్వేరుగా ఉండవచ్చు. రైళ్ళలో మహమ్మదీయులకు వేరే బండ్లున్ను, హిందువులకు వేరే బండ్లున్ను, క్రయిస్తవులకు వేరే బండ్లున్ను ఏర్పాటు చెయ్యవలసినదిగా కోరితే అర్థంలేదు. కాని ఆడవాళ్ళ రైలుపెట్టె వేరే ఉండాలనిగాని, ఫస్టుక్లాసు, సెకండుక్లాసు, థార్డుక్లాసు పెట్టెలు వేరే వేరే ఉండాలనిగాని కోరవచ్చు. మహమ్మదీయులకు ప్రత్యేకమైన పోస్టాఫీసులున్ను కోర్టులున్ను హిందువులకు వేరే పోస్టాఫీసులున్ను కోర్టులున్ను వుండాలని కోరితే ఎంత అవ్యక్తంగా వుంటుందో ఆలోచించండి. ఈవిధంగా విషయపరిశీలనచేస్తే, ఒక్కవిషయం స్పష్టంగా బోధపడుతుంది. మతస్వాతంత్ర్య విషయంలో మాత్రమే మతవిభేదాలను పాటించవలెను గాని తదితరవిషయాలలో యీమతవిభేదాలప్రసక్తిరావడం శుద్ధఅవ్యక్తం - అనివేళకం. మతవిషయాలలో రాజకీయాభిప్రాయభేదాలప్రసక్తి రాకూడదు. రాజకీయవ్యవహారాలలో మతవిభేదాలప్రసక్తి రాకూడదు. అట్లా ఏ కర్మకాండకుగాని ఆకర్మకాండ విభజనగావుండాలి. అట్లావుండకపోతే, పెళ్లిలో శ్రాద్ధమంత్రం చదవినట్లుగాను, శ్రాద్ధంలో పెళ్లిమంత్రం చదివినట్లుగాను వుంటుంది.

* * *

ఇటీవల ఆటలలో కూడా హిందూ మహమ్మదీయ విభేదభావాలు ఏర్పడినాయి. క్రికెటు ఆటలలో హిందువులజట్టు ఒకటిన్ని మహమ్మదీయులజట్టు ఒకటిన్ని ప్రత్యేకంగా ఏర్పడి పోటాపోటీగా ఆడుతున్నాయి. ఈ క్రికెటు ఆటలలో మన దేశంలో చాలా పేరుపొందిన యోధుడు ప్రొఫెసరు డి. బి. దేవధరుగారు. వీరు యీ ఆటలలో చేరము అని ఖండితంగా పత్రికలలో వ్రాశారు. "ఇటువంటి మత సంఘ విభేదాలను ఆటలలో ప్రోత్సహించడంవల్ల యువకులలో మతభేదాలను పురస్కరించుకొని వైషమ్యాలను వృద్ధిచేయడ మాతుందికనుక నేను యీ ఆటలలో చేరి ఆడను" అని దేవధరుగారు వ్రాశారు. దేవధరుగారి వాక్యాలు దివ్యోపదేశాలుగా ఉన్నాయి.

* * *

బొంబాయిలోని పెంటాస్యులరు క్రికెటు ఆటలపోటీలకు చాలాగొప్పగొప్పధనవంతులు విశేష ధనసహాయంచేసి ఆడిస్తూ వున్నారు. వేలకొలది జనులు, ముఖ్యంగా వృద్ధులోకి రావలసిన యువకులున్నూ, విద్యార్థులున్నూ యీ ఆటలు చూడడానికి ఉత్సాహంగా వెడతారు. ఆ లేతవయస్సులో వారికి యీ ఆటలయూలంగా మతవైషమ్య విషబీజాలు నాటినట్లవుతుంది. ఈవిధంగా జట్లుఏర్పాటు చేసి ఆటలాడడం చాలాతప్పనని అని గాంధి మహాత్ముడుఖండితంగా ఖండించి చెప్పాడు.

* * * *

అయికమత్యం అనేది యువకులకుఅభ్యాసం కావాలంటే క్రీడారంగంలోనే కావాలి. "ఆటలో దెబ్బ అరటిపండుతో సమానం" అన్నట్లుగా సహించి కలిసిమెలిసి ఆటలాడుతారు. పూర్వం వాటర్లూ యుద్ధంలో బ్రిటిషు సేనలు నెపోలియను చక్రవర్తి సేనలను ఓడించాయి. యూరోపు ఖండంలో అనేకరాజ్యాలను జయించిన నెపోలియను ఆఖరుకు ఆ వాటర్లూ యుద్ధంలో ఓడిపోయినాడు. బ్రిటిషు సేనలు అంత పట్టుదలగా ఆ యుద్ధంలో ఎందుచేత పోరాడినవనగా, ఇంగ్లాండులో నున్న రగ్బీలోని క్రీడారంగము లందున్ను, యీటనులోని క్రీడారంగములందున్ను బ్రిటిషు యువకులకు లభించిన క్రీడారంగశిక్షణమే కారణము అని బ్రిటిషువారే అన్నారు. వాటర్లూయుద్ధ విజయానికి రగ్బీ, యీటను క్రీడారంగ శిక్షణమే కారణమైంది. ఆటలలో నాటుకొన్న అయికమత్యభావాలవల్లనే ఆంగ్లదేశము స్వతంత్రదేశంగా వుంది. ఆటలలో కూడా వైషమ్యభావాలు నాటుతూ ఉండడంవల్లనే భారతదేశము అస్వతంత్రదేశంగా ఉంది.

లిబియా యుద్ధము ఉగ్రము కానున్నది

ఉభయపక్షములు బలములను నర్దుకొనిరి

జాలోను దక్షిణాఫ్రికా భారతీయ సైనికులు పట్టుకొనిరి

యుద్ధక్షేత్రము మార్చుటకు జర్మనులు జరిపినదాడి భగ్నమైనది

కెయిరో, నవంబర్ 26:—

బ్రిటిషు దక్షిణాఫ్రికాసైనికులు భారతీయసైనికులతో సహకరించుచూ, జాలోను పట్టుకొనిరి. అయిదవ డివిజనుకు చెందిన ఇండియన్ శీఘ్రగామిదళము జరబూబునుండి నీళ్లులేని ఎడారిమీదుగా 100 మైళ్లు దాటి ఆగీలాను పట్టుకొని అక్కడనుండి 25 మైళ్లు మందుకుసాగి, ముఖ్య ఎడారిలంక అయిన జాలోను పట్టుకొనినది. ఈ జాలో మునుపు ఆక్సిసు సేనలకు గట్టిదుర్గముగా నుండినదని భారతీయసైన్యపరిశీలకుడు తెలుపుచున్నాడు. 200 మంది ఇటాలియను ఖైదీలను, చాలా సామగ్రిని ఆయుధములను భారతీయులు పట్టుకొనిరనిన్నీ, ఈ ప్రాంతమున యుద్ధచర్యలు తృప్తికరంగా సాగుచున్నవనిన్నీ కెయిరోలో ప్రకటించిరి జాలోను పట్టుకొనుట గొప్పసంగతి అని భావిస్తున్నారు.

కెయిరో, నవంబరు 27: —

సిద్దీరేజెగు ప్రాంతమున గొప్ప టాంకుయుద్ధం జరుగనున్నది. కెయిరోలో ధైర్యంతో నున్నారు. శత్రువు దిట్టంగా పోరాడుచున్నాడు. 50, నూరుమైళ్ల దూరపు స్థలములలో పోరాటం జరుగుచున్నది. యుద్ధ విలేఖరులను పట్టుకొన్నట్లు తెలుపబడినదంతా వార్త అసంభవముకాదు వారు సైన్యాలారీలకు ఎడారిలో వెదుకుచూ తిరుగుచుండగ పట్టబడియుండవచ్చును. జర్మను ప్రస్తార టాంకుదళము పడమరగా వెళ్లుచున్నది. టోబ్రూకుచుట్టు శత్రువు తన స్థానములను బలపరచుకొన్నాడు. మంగళవారంరాత్రి 20 బ్రిటిషు పోరాట విమానములు 70 జర్మను పోరాటవిమానములను తరిమినవి పదింటిని కూల్చినవి. నూరుమైళ్ల తూర్పున భారతీయసైనికులు లిబియా ఓడరుపైకి నడుచుచున్నారు. ఇంకా ఉత్తరమున న్యూజిలాండు సైనికులు సోలంను చుట్టివేసినారు బార్డియా ప్రాంతమునకు బ్రిటిషు సేనలు నడుచుచున్నవి. జర్మనువిమానములు బ్రిటిషు సరఫరా మార్గాలపైకి వచ్చుటలేదు తమ విమానబలములను సైన్యరక్షణకు వినియోగిస్తున్నారు.

జర్మను ప్రసారదాడి భగ్నమైనది

అసలుయుద్ధక్షేత్రమునుండి దృష్టినిమార్చుటకుగాను జర్మనుదళ మొకటి మహాసాహసంగా గబర్‌సాలే వైపునకు దాడిసాగించినది కాని దానిని మనశత్రువులు, టాంకులు అరికట్టిరి. దానిబలంలో 1/3 గోల్పోయినది. అంతకుముందు బ్రిటిషు వైమానికులు దానిపై మంచిదెబ్బ తీసియుండిరి. ఈ విధంగా ప్రస్తారము జరుపుటవల్ల అసలు యుద్ధక్షేత్రమునకు అన్నిటాంకులు తగ్గిపోయినవన్నమాట, అని ఒకసైన్య ప్రతినిధి తెలిపెను.

న్యూజిలాండర్లు సిద్దీరేజేగుప్రాంతం చేరుట

టాంకులు ముందునడచుచుండగా సైనికులు సిద్దీరేజేగు ప్రాంతమునన్న దక్షిణాఫ్రికా, బ్రిటిషుసేనలతో కలుసుకొన్నవి.

శత్రుటాంకు నాశనదీక్ష

శత్రుటాంకులను నాశనంచేయడమే మన లక్ష్యము ఆ లక్ష్యము సాధించుటలోనే యుద్ధమున గెలుపువచ్చును. మురుగు చాలా కఠినయుద్ధం జరుగనున్నది,అని ఒక ప్రతినిధి తెలిపెను. యుద్ధక్షేత్రముననున్న ప్రతివారికి శత్రుటాంకులను నాశనముచేయవలెనని ఆజ్ఞ ఇవ్వబడెను. అందరు ఆఆజ్ఞను పాలించుచున్నారని అతడు తెలిపెను.

యుద్ధం ఉగ్రముకానున్నది

లండను, నవంబరు 26:—

లిబియాలో ఉభయపక్షబలములు కొంత సర్దబడినవి యుద్ధం ఉగ్రముకానున్నదని లండనులో అధికారబృందములు ఇవాళ తెలిపిరి స్థితిగతులు పూర్వంవలెనేయున్నవి ఉభయపక్షములకు అమితనష్టంకలుగుచున్నది యుద్ధం అతిఘోరముగా సాగుచున్నది సిద్దీఓమరుకు పడమట శత్రులారీల గుంపుఉన్నట్లు బ్రిటిషువిమానములు కనిపెట్టినవి. బహుశా బ్రిటిషువలయమును ఛేదించుకొనిపోవుటకు గాబోలు ఈ కేంద్రీకరణ. అందువల్ల వాటిపై బాంబులు వేయబడినవి. సోలంప్రాంతమున జర్మనులు ఇంకా కదలకుండ ఉంచబడి రని తెలిసినది.

శత్రుపెట్రోలుశకటముల ధ్వంసము

పైన్లాం బాంబరు క్రిందుగా ఎగిరి సోమవారం శత్రుపెట్రోలు సరఫరాలపై గట్టిదెబ్బ తీసినవి ఆ విమానములు సముద్రమునుపైనుండివచ్చి, సిద్దీ తూర్పు పడమరస్తాలలో వెదకి, శత్రుపెట్రోలు శకటములపై అతి సమీపమునుండి బాంబులు వేసినవి. అనేకములు పేలినవి. మంటలు లేచినవి.

సైన్యాధికార ప్రకటన

కెయిరో, నవంబరు 26:—

మధ్యప్రాచ్య బ్రిటిషుసైన్యాధికార్లు ఇట్లు ప్రకటించిరి:—

"నిన్నటంతా బ్రిటిషు, దక్షిణాఫ్రికా సైనికులు సిద్దీరేజేగుప్రాంతమున నవకకు తగ్గక నిలబడిరి.

ముఖ్యమైనబ్రిటిషుటాంకుదళములతో న్యూజిలాండుసైనికులు శత్రువు ఎక్కువగా ప్రతిఘటించుచుండిన క్రముగా పడమరగా నడచివచ్చుచుండిరి. ఇంతలో టోబ్రూకునుండి ఒక బ్రిటిషుబలము టాంకులసహాయంతో మొదటి రెండుదినాలలో పట్టుకొన్నస్థానమునుండి క్రమంగా తూర్పుకు చొచ్చుచుండెను. ఈ సేన మరి కొందరుఖైదీలను, 24 పెద్దపిరంగులను పట్టుకొన్నది. సిద్దరేజేగు ప్రాంతమే అసలు యుద్ధక్షేత్రముగానున్నది. అక్కడికి జర్మను హైకమాండువారుకూడ కొత్తసేనలను తెప్పించిరి. మరొక పెద్ద ఘర్షణ ఇవాళ జరుగునని అనుకొనుచున్నారు.

"ప్రధానక్షేత్రమునుండి దృష్టి మరల్చి బలములను లాగివేయునట్లు చేయుటకుగాను తూర్పుగా గబరసాలే నుండి సిద్దీ ఓమరుదక్షిణమున సరిహద్దు తీగెమీదుగా శత్రువు ఒకదాడి సాగించెను. ఆ శత్రువాహిని హాల్ఫయా-సిద్దీ ఓమరుమధ్య ఆఖరున కనిపించినది. గబర్‌సాలేనుండి దానిని మన బాంబర్లు. క్రిందుగా ఎరుగుచు పోరాట విమానములు విడువకుండ దెబ్బతీయుచుండెను. సరిహద్దుదాటనుండగా ఆ శత్రువాహినిని మనశత్రువులు టాంకులు ఎదిరించినవి. అది 1/3 టాంకు బలమును గోల్పోయినది. బ్రిటిషు శీఘ్రగామిసేనలు, టాంకులు ఈ వాహినిపైకి పంపబడినవి. ఇంతవరకు నిలవగా ఉంచబడిన అనేక బ్రిటిషుటాంకులు ఇప్పుడు ముందరిప్రాంతాలకు చేరినవి. అక్కడ ఐదు దినములు ఎడతెగక యుద్ధం చేయుచుండిన మన కవచితబలములు త్వరగా సర్దుకొని, సిద్దీ రేజేగుప్రాంతమున పెద్దయుద్ధానికి సన్నద్ధమగుచున్నవి. ఇంకా దక్షిణమున బ్రిటిషు, దక్షిణాఫ్రికా మోటారు సైనికులు భారతీయ సైనికులతో ద్వాడుతో జాలోను పట్టుకొని, 200 మంది ఇటాలియను ఖైదీలను, చాలా సామగ్రిని ఆయుధపరికరములను స్వాధీనం జేసుకొన్నవి. యుద్ధ క్షేత్రమున శత్రులారీలు, టాంకులపై బ్రిటిషు విమానములు బాంబులువేసి సాయపడినవి ఒక దాడి మరి జయప్రదంగా జరిగి. అనేక శత్రుశకటములు పాడయినవి."

ఏడు శత్రునావల నాశనము

లండను, నవంబరు 26:—

లిబియాయుద్ధం ప్రారంభమైనప్పటినుండి బ్రిటిషు యుద్ధనావలు, జలాంతర్గాములు కలిసి ఏడుశత్రు సరఫరా నావలను, సైన్యరవాణా నావలను ముంచివేసినవి. ఒక క్రూయిజరు,ఒకడిస్ట్రాయరును కూడ బహుశా ముంచినవి. సరఫరాలనుగొని పోవుచుండిన ఒక న్యూనరును తగలబెట్టినవి, అని ఇవాళ లండనులో సాధికారంగా తెలిపిరి.

బ్రిటిషు క్రూయిజరు "డాగర్" ను టార్పెడో చేసినట్లు బర్లినులో చెప్పినమాట నిజంకాదని తెలిపిరి. దానిపై శత్రువు దెబ్బతీయలేదని చెప్పిరి.

బ్రిటిషు విమానచర్యలు

కెయిరో, నవంబరు 26:—

బ్రిటిషు మధ్యప్రాచ్యవిమానశాఖవారిట్లు ప్రకటించిరి: —

మంగళవారంనాడు లిబియా యుద్ధరంగమంతటా బ్రిటిషు బాంబర్లు, పోరాట విమానములు తిరిగి, మెట్టసేనలకు సాయపడినవి. పెజ్ఫెన్, సిద్దీఓమారుజిల్లాలలో, మెట్ట యుద్ధ ప్రాంతమున శత్రుటాంకులపై, లారీలపైన జయప్రదంగా బాంబులు వేసినవి. రెండు శత్రుమోటారు సైన్యనివాసముల మధ్య మంటలు బయలుదేరినవి. సిద్దీరేజేగు, సిద్దీఓమారు లవద్ద జరిగిన ఆకాశఘర్షణలో ఒక జర్మను, ఒక ఇటాలియను విమానములు కూల్చబడినవి. సోమవారంనాడు సిద్దీఓమారు దగ్గర ఆకాశయుద్ధమున మరి అయిదు జర్మను విమానములు కూల్చబడినవి. ఆగడాబియా విమానాశ్రయముపై దాడిలో ఒక శత్రు రవాణావిమానము పడిపోయినది. కొన్ని ఇటాలియను విమానములు పాడయినవి. ఒక పెట్రోలువిమానము నాశనమైనది. బార్డియా,దక్షిణరస్తాపై దాడిలో పెట్రోలు టాంకులకు శకటము తగలబడినది. ఇతర లారీలు నాశనమైపోయినవి.

సోమవారంమంగళవారంరాత్రి బెఘాజీ హార్బరుపైన బేనినా, బెర్కా దిమానాశ్రయములపైన దాడిజరుపబడెను. కేలమీద రెండు శత్రువిమానములు ధ్వంసమైనవి. ఆదివారంనాడుఒక జర్మనువిమానము మధ్యధరాసముద్రములో కూల్చబడెను. అబిసీనియాలోగోండారు, ఆ బాజు ప్రాంతముపై బాంబులు మరఫిరంగులు ప్రయోగింపబడినవి. ఈ అన్నిచర్యలకువెళ్లినవాటిలో మన విమానములు మూడుతిరిగిరాలేదు"

ఒకలాన్సు కార్పొరలు శత్రువునుండి తప్పించుకొనుట

టోబ్రూకు, నవంబరు 26:—

దారితప్పిన ఒకలాన్సు కార్పొరలు, మరొకనిని ఇటాలియనులు పట్టుకొనిరి. అతనిని జర్మను అధికారి కాబోలు ప్రశ్నించుచుండగా ప్రక్కననున్న ముక్కాలు తీటనతీ, ఆ అధికారిపై విసరి అతడు తప్పించుకొనెను. ఇటాలియనులు విస్మయంతో అతనిని ఏమిచేయలేదు. దారిలో మరఫిరంగి గుంటలో పడి అందుండి తప్పించుకొని అతడు పట్టువడిన మూడుగంటలలోగా బ్రిటిషుశ్రేణికి సురక్షితంగా చేరెను.

ఆస్ట్రేలియనులు టోబ్రూకునుండి తప్పించబడుట

లండన్, నవంబర్ 26:—

టోబ్రూకులో నుండిన 9 వ ఆస్ట్రేలియను డివిజనులో చాలాభాగము ప్రస్తుతపు పోటుముందే అతిరహస్యంగా బయటికి తప్పించబడిరని రాయిటరు రాజ్యతంత్ర విలేఖరి తెలుపుచున్నారు. ప్రస్తుతము కొంతమందికి ఆస్ట్రేలియనులు, ఎక్కువగా బ్రిటిషు, పోలిషు, కెక్కు సైనికులు టోబ్రూకును రక్షించుచున్నారు. పోలిషు ప్రధాని ఇటీవల అక్కడికి వెళ్లియుండెను.

ఇటాలియను నౌకాబలము

లిబియా యుద్ధం ఇప్పుడుప్రారంభంకాకముందు మధ్యధరా సముద్రమున ఇటలీకి రయుద్ధనావలు, నాలుగు ఎనిమిదంగుళముల ఫిరంగులుగల క్రూయిజర్లు, 37 డిస్ట్రాయర్లు 45 టార్పెడో బోట్లు 80 జలాంతర్గాములుండెనని అంచనా వేయబడినది. ఇటీవలి నష్టములవల్ల మధ్యధరాలో ఆక్సిసు బలము తగ్గినది.

అమెరికను ఆశలు

న్యూయార్కు, నవంబరు 26.—

న్యూయార్కు పత్రికలు,రేడియోలు లిబియా యుద్ధం గురించి గొప్పగా ప్రచురిస్తున్నది. యుద్ధ పర్యవసాన మెట్లుండునని ఎవ్వరుజోస్యం చెప్పుట లేదు. లిబియాదాటి టునీసియాలోనికి బ్రిటిషువారు దూకుదురని ఆశపడుతున్నారు. కొన్నిపత్రికలు ఇటలీపై దండయాత్ర జరుగుననికూడ ఆశించుచున్నవి. విషీవారు ఫ్రెంచివలస రాజ్యసేనలను ఆక్సిసు ఆధీన మొనర్చుటకు జంకువిధంగా గొప్ప బ్రిటిషువిజయం సంభవించునని అనుకొన్నారు. కాని బ్రిటిషుగమనము మందగించుటవల్ల కొంత ఆశాభంగం కలిగినది.

రోమెలుసేనాని తప్పుచేసెనా ?

కెయిరో, నవంబరు 26:—

సిద్దీరేజేగుప్రాంతమున అసలు యుద్ధము జరుగనుండగా తనటాంకులను కొన్నిటిని ప్రస్తారదాడికిపంపి తనబలమును రోమెల్ సేనాని నీరసపరచుకొనెనని కెయిరోలో సైనికప్రతినిధి వ్యాఖ్యజేసెను.

యుద్ధం గందరగోళంగా నున్నది

లండను, నవంబరు 26:—

లిబియా యుద్ధము 5 వేల చదరపుమైళ్ల ప్రాంతంలో జరుగుచున్నది. సోలంనుండి టోబ్రూకువరకు, బ్రిటిషు, దక్షిణాఫ్రికను, ఇండియాను, న్యూజిలాండుసైనికులు జర్మను ఇటాలియనుసైనికులతో తలపడియున్నారు. పరిస్థితి చూచేవారికి చాలా గందరగోళంగానున్నది. టోబ్రూకు దక్షిణమున బ్రిటిషు ఎడమవైపున అయిదు దినములుగా జరుగుచుండిన గొప్ప టాంకు యుద్ధం తాత్కాలికంగా ఆగినది. జర్మను టాంకుబలము చాలా నీరసించినది. ఇప్పుడు రోమెలుసేనానికి మిగిలినవి ఇటాలియను టాంకులు. బార్డియా, సోలంవద్ద శత్రువును బ్రిటిషు బలములు చుట్టివేసి, నలిమివేయుచున్నవి. బ్రిటిషువిమానాధిక్యత ఈ యుద్ధంలో ప్రశస్తమైన విషయము అని రాయిటరు విలేఖరి తెలుపుచున్నారు.

అనలిస్టు వ్యాఖ్య

యుద్ధక్రమము గురించి అనలిస్టు ఇట్లు వ్యాఖ్య చేయుచున్నాడు.

సిద్దీరేజేగు అసలు యుద్ధక్షేత్రము. అక్కడ 5 వేలమంది ఖైదీలను పట్టుకొనినట్లు ఇటాలియను ప్రకటన తెలిపినది. అందులో దక్షిణాఫ్రికావాడైన ఆరంస్ట్రాంగు సేనాని కూడ ఉన్నట్లు తెలిపినది. ఆ పేరుగల బ్రిగేడియరును పట్టుకొనియుండవచ్చునుగాని 5 వేల మంది ఖైదీలను పట్టుకొనుట అతిశయోక్తిగానుండును. ఉభయపక్షములు కొత్తబలములను తెప్పించిరి. బ్రిటిషువారు నిలబడగలిగితే యుద్ధం అనుకూలంగా తిరుగును. తూర్పునుండి నడుచుచున్న బ్రిటిషు సేనలు టోబ్రూకుపైన్యంతో చేరితే ఆక్సిసువారికి వ్యతిరేకంగా వ్యవహారము మారును.

యుగోస్లావియా రాజగు పీటరు మైనారిటీతీరిన 19 వ జన్మదినోత్సవం లండనులో సెంటుపాలు చర్చియందు జరిగినపుడు తల్లి యిరువురు సోదరులతోగూడ ప్రార్థనకుబోవుట

మాస్కోరంగమున జర్మను గమనము అరికట్టబడెను

టులా- సెర్పుకోవు మార్గమున ఒక పట్టణమును రష్యనులు ఖాళీచేసిరి

వాలకొలాంస్కు స్టాలినొగోర్స్కు వైపుల దారుణయుద్ధము

మాస్కోచేరుటకు జర్మను యత్నం భగ్నంకాగలదని లాజనిస్కీధైర్యం

మాస్కో, నవంబరు 26:—

టులానుండి తూర్పుగాచొచ్చుకొని, ఉత్తరముగా తిరిగిన జర్మనుసేనలు ఇప్పుడు పడమరవైపుగా దెబ్బతీయుచు, టులా-సెర్పుకోవు రస్తాను ఛేదించి, ఆ రస్తా పడమటనున్న యితర జర్మనుసేనలతో చేరుటకు ప్రయత్నించుచున్నవని ప్రవ్దాపత్రిక విలేఖరి తెలుపుచున్నాడు. నిన్నరాత్రి రష్యనుసేనలు పేరు తెలుపని ఒకపట్టణమునుండి ఖాళీచేసి వెళ్లిపోవలసివచ్చినది. ఆ యుద్ధమునందు జర్మనులు 30 టాంకులను, 2 వేలమంది హతసైనికులను గోల్పోయిరి. అక్కడ యుద్ధము అయిదుదినములుగా జరుగుచుండెను. నవంబరు 23, 24 న దారుణముగా టాంకుయుద్ధములు జరిగినవి అని ఆ విలేఖరి తెలిపెను.

మూడుప్రాంతములను జర్మను గమనము అరికట్టబడెను

మాస్కోరంగమున ఉత్తర, దక్షిణ,మధ్య భాగములందు జర్మను విజృంభణము ఇంకా సోవియటుసేనలు అరికట్టుచునే యున్నవి అని ప్రవ్దావిలేఖరి తెలిపెను. మొజెయిస్కు, మలయా రోస్లావెట్జు వైపుల శత్రుదాడులు తిరగగొట్టబడినవి. టులా-మాస్కో పెద్ద రస్తాను సమీపించుటకు జర్మనులుచేసిన యత్నములు శత్రువుకు అపారనష్టం కలిగించి భగ్నమొనర్చబడినవి.

క్లిష్టవైపు క్లిష్టపరిస్థితి

క్లిష్టవైపున జర్మనులు అనేకగ్రామాలను ఆక్రమించిరి అక్కడ ఈశాన్యముగాపోటు జరుగుచున్నది. పరిస్థితి చిక్కుగా క్లిష్టంగా నున్నది.

స్టాలినో గోర్స్కువద్ద జర్మను గమనము

టులాకు ఇంకా దక్షిణమున స్టాలినోగోర్స్కువైపున శత్రుటాంకులు కాల్బలములు ఎక్కువగా దూకించబడుచున్నవి. 150 టాంకులతో నాజీలు ఛేదించుకొని పోగలిగిరి అని ప్రవ్దాపత్రిక తెలుపుచున్నది.

జర్మను ప్రకటన

బర్లిను, నవంబరు 26:—

జర్మను హైకమాండుప్రకటన ఇట్లు తెలిపినది:—"తూర్పురంగ మధ్యభాగమున నిన్న మా సేనలు జరిపినదాడులవల్ల చాలా స్థలలాభములు కలిగినవి."

సోవియటు ప్రకటన

మాస్కో, నవంబరు 26:—

సోవియటు సేనలు నవంబరు 25 రాత్రి అంతాఅన్నిరంగములలోను శత్రువుతో పోరాడినట్లు మిట్టమధ్యాహ్నప్రకటన తెలిపినది. రాత్రి ప్రకటన ఇట్లు తెలిపినది. "నవంబరు 26 పగలంతా మాసేనలు శత్రువుతో అన్నిరంగములలో పోరాడినవి. వాలకొలాంస్కు, స్టాలినోగోర్స్కు వైపుల మరి మొండిగాయుద్ధం జరిగింది. నవంబరు 23 న ముందు తెలిపినట్లు 19 జర్మను విమానములుగాక 55 జర్మను విమానములు నాశనమొనర్పబడినట్లు నికరమైన లెక్కలువచ్చినవి. నవంబరు 25 న 33 జర్మనువిమానములు నాశనం చేయబడినవి. మావి అయిదువిమానములు నష్టమైనవి. నవంబరు 26 మాస్కోదగ్గర రెండు జర్మనువిమానములు కూల్చబడినవి"

బ్రిటిషు టాంకుల పని

క్యూబిషేవు. నవంబరు 26: —

బ్రిటనులో నిర్మింపబడి సోవియటు సైనికులు నడుపుచున్న టాంకులు రష్యా మధ్యరంగమున "ఐ" అను పట్టణ దక్షిణమున రెండు గ్రామాలనుండి జర్మనులను తరిమివేసినవి. ఈ తేలిక టాంకులు యుద్ధంలోకి దిగుట ఇదే తొలిసారి. అవి ఒక బొంబసు ఫిరంగి దళం, రెండు శత్రు కాల్బల కంపెనీలపైన దూకినవి. జర్మనులను తరిమివేసి, 40 మంది జర్మను సైనికులను చంపి, ఈ టాంకులు మరొక గ్రామానికి దూకి, అక్కడకూడ శత్రు సైనికులు లేకుండాతుడిచి వేసినవి

జర్మనుమాటలు అబద్ధము

సోవియటు పారిశ్రామిక ప్రాంతములో 3/4 భాగమును పట్టుకొంటిమని జర్మనులు చెప్పినమాటలనురించి అడుగగా నిన్నమ్యూబిషేవులో పత్రికా ప్రతినిధుల సభలో సోవియటు అధికారప్రచారకుడు లాజనీస్కీ ఇట్లనెను:—"జర్మనులు చెప్పినమాటలు పూర్తి అబద్ధము. ప్రథమ, ద్వితీయ, తృతీయ పంచవర్ష ప్రణాళికలవల్ల సోవియటు యూనియను పరిశ్రమలు యెప్పుడువలెనే గాక, దేశంలో నిచాలాలో పలిభాగము నకనేక కొత్త పరిశ్రమల కేంద్రములు ఏర్పడినవి. పైగా, ఖాళీచేసిన ప్రాంతములందు ముఖ్యపారిశ్రామికయంత్రము లేవిన్నీ శత్రువుకు వదలిపెట్టలేదు."

జర్మనుయత్నము భగ్నమగును

ఇవాళ లాజనస్కీ పత్రికాప్రతినిధులతో ఇట్లు తెలిపెను:—

"నవంబరు 16 మాస్కోపై ప్రారంభమైన జర్మను విజృంభణ భగ్నమగునని నాకు ఇప్పటికి బాగా నమ్మకమేర్పడినది. అక్టోబర్ 2 దప్పుడమారాలతో, పెద్ద హడావిడితో ప్రారంభమైన జర్మనుపోటు అరికట్టబడెను. ఏఒక్కప్రాంతమునకూడ జర్మనులకు గొప్పజయము కలుగలేదు. జర్మనులు కొంత ముందుకు సాగినచోట యుద్ధం అతిదారుణంగానున్నది. ఇంతవ, జర్మనులు గమనింపదగినంతగా ముందుకు సాగలేదు. దక్షిణరంగమున సోవియటుపోటులో రాస్టావుపడమట సోవియటుసేనలకు కలిగిన జయము యెంత ప్రాముఖ్యమైనదో స్పష్టమే. రాస్టావు యుద్ధం ఇంకా సాగుచున్నది.

రాస్టావుప్రాంతమున రష్యనులు మరిఅరుమైళ్లు నడచుట

మాస్కో, నవంబరు 26:—

సోవియటుసేనలు రాస్టావురంగమున తమ తొలిస్థానములనుండి 6 మైళ్లు ముందుకు పోయినట్లు నిన్న తెలుపబడెను. నవంబరు 25 న ఆ సేనలు మరి ఆరుమైళ్లు పడమరగా ముందుకు నడచినవని ఇజ్వెస్టియాపత్రిక యుద్ధవిలేఖరి తెలుపుచున్నాడు.

అనలిస్టు వ్యాఖ్య

లండను, నవంబరు 26:—

రష్యా యుద్ధం గురించి అనలిస్టు ఇట్లు వ్యాఖ్యవేయుచున్నాడు:—

మాస్కోనుండి వార్తలు ఇంకా ప్రమాదంగానేయున్నవి. హాయవ్యమునుండి జర్మను పోటు మాస్కోకు మరింత సమీపించినది. కాని ఇతరచోట్ల రష్యన్‌రక్షణలు నిలబడినవి. టులాకు ఆగ్నేయమున 30 మైళ్లలోనున్న స్టాలినోగోర్స్కుకు ప్రమాదంగా జర్మనులు తమ కుడిభాగంసేనను విస్తరించినట్లున్నది. ఈ చర్యలో ఎంత బలమును జర్మనులు భారంగా నుప్పించగలరనేదానిపై దాని ప్రాముఖ్యం ఆధారపడి యుండును. టులా చుట్టిరాగలిగితే, ఆప్రాంతపు రష్యన్ రక్షణలకు ప్రమాదం సంభవించగలదు. రాస్టావు ఉత్తరమున రష్యన్ గమనము మందగించినా జరుగుచున్నది. రాస్టావుతో రాకపోకలకు ప్రమాదకలుగవచ్చును. కాబట్టి ఈ గమనము జర్మను సేనానికి ఆందోళన కలిగించగలదు.

జపాను అమెరికాలకు ఒడంబడిక కుదురలేదు

ఆక్రమణవాంఛను జపాను వదలుకొనవలెనని అమెరికా పట్టుదల

దూరప్రాచ్యములో మహాయుద్ధము ప్రారంభమగునా ?

అంతయు జపాను తీసికొనుచర్యలపై ఆధారపడియుండును

వాషింగటను, నవంబరు 27:—

జపాను అమెరికా సంయుక్తరాష్ట్రములకు ఒడంబడిక కుదురకేగనియు రాయబారములు విఫలమైనవనియు అధికారరీత్యా తెలియుచున్నది.

దూరప్రాచ్యములో జపానుకు అమెరికా సంయుక్తరాష్ట్రములకు యుద్ధము సంభవింపనా యను సంగతి, జపాను ఇక గైకొనుచర్యలపై ఆధారపడియుండును.

చైనాతో సంధి చేసికొనవలెననియు, ఇండో-చైనా ఆక్రమణమును మానుకొనవలెననియు, సింగపూరుపైనను డచ్ ఈస్టిండీసుపైనను దండయాత్ర సలుపకుండుటకు వాగ్దానమొసగవలెననియు జపానును అమెరికా సంయుక్తరాష్ట్రములు మరతుకోరినట్లు కొందరనుకొనుచున్నారు. ఆ మరతులు జపానుకు అంగీకారయోగ్యము కాలేదు. ఆ మరతులను లిఖితరూపముగా అమెరికా సంయుక్తరాష్ట్రముల విదేశాంగమంత్రి యగు కార్డెల్ హల్ గారు జపాను ప్రతినిధియగు కురుసూగారి కందజేసిరి.

జపాను రేడియోప్రకటన

వాషింగ్టన్, నవంబర్ 27—

బుధవారంరాత్రి జపాను రేడియో యిట్లు తెలిపినది:—

"అమెరికా సంయుక్తరాష్ట్రములతో ఒడంబడిక కుదురవనుఆశ పూర్తిగా తొలగిపోయినది. అమెరికా సంయుక్తరాష్ట్రము ఇతరదేశముల నాక్రమించి గొప్పసామ్రాజ్యమును సంపాదింపజూచుచున్నది. దక్షిణ అమెరికాలో డచ్‌గయానాను అమెరికా సంయుక్తరాష్ట్రముల సేన ఆక్రమించినది. దక్షిణ అమెరికాలోని ఇతరదేశములకు గూడ ఇదేగతి పట్టవచ్చును. కనుక జాగ్రత్తగా నుండవలెను."

అమెరికాపరతులు

జపాను ప్రత్యేక ప్రతినిధి కురుసూగారును జపాను రాయబారియగు నోమూరా గారును అమెరికా సంయుక్తరాష్ట్రముల విదేశాంగమంత్రియగు హల్ గారితో నేడు 1 గంట 15 నిమిషములసేపు మాట్లాడిరి. ఎట్టివరతులకు జపాను ఒప్పుకొనినదూరప్రాచ్యములో శాంతియేర్పడునో తెలుపు అచ్చుపత్రమును హల్ గారు వారి కందజేసిరి. పరదేశాక్రమణము కూడదని హల్ గారు కొన్నిసంవత్సరములనుండి బోధించుచున్న సిద్ధాంతమే ఆ పత్రములో ఇమిడియున్నది. ఇతరదేశములను జయించుతలపును జపాను పూర్తిగా వదలుకొన్నచో అమెరికా సంయుక్తరాష్ట్రములతో ఒడంబడిక కుదురునని ఆ పత్రము యొక్క అభిప్రాయము. "జపాను ఇతరదేశములపై దండెత్తుట మానుకొనవలెను. మధ్యవర్తిత్వము మొదలగు సౌమ్యపద్ధతులద్వారా చైనాతో సంధి కుదుర్చుకొనవలెను. ఇండోచైనానుండి తనసేనను తొలగించవలెను. శాంత పద్ధతులద్వారా ఆదేశములతో వర్తకము పెంపొందించుకొనుట కర్థ్యంతరములేదు. మలయాలోని సింగపూరురేవుమీదగానీ, డచ్‌ఈస్టిండీసులమీదగానీ దాడిసలపకుండునట్లు మాట యియ్యవలెను." సమగ్రము శాశ్వతము నగు ఒడంబడిక కుదురుటకు ఈ మరతులను ఆ పత్రములో హల్ గారు కోరియుండురని కొందరు ప్రముఖులు చెప్పుచున్నారు.

జపాను, అమెరికా సం॥ యు॥ రాష్ట్రములకు మరికొంత కాలము వరకు యుద్ధము రాకుండ తాత్కాలికమగు ఒడంబడిక కుదురుటకు తగిన మరతులు గూడ ఆ పత్రములో గలవని మరికొందఱనుచున్నారు.

తాత్కాలిక ఒడంబడికకు జపాను షరతులు

సమగ్రమగు ఒడంబడిక కుదురనవకాశము కనుపించకపోవుటవల్ల తాత్కాలికమగు ఒడంబడికకొరకు ప్రయత్నములు జరిగెనని యనుకొనుచున్నారు. ఇండో - చీనా నుండియు, చైనానుండియు, హాంకాంగు సింగపూరులమధ్యనున్న దీవులనుండియు జపాను తన సేనలను తొలగించుటకు ఒప్పుకొనెను. అమెరికాసంయుక్తరాష్ట్రములితర దేశములతో కలసి జపానుపై వర్తకబహిష్కారములుపరచినది. జపానుకు ఆ దేశములు ఎనుమతులు పంపకుండ మానుకొన్నవి. ఇకముందే వర్తకనిషేధములు తొలగించవలెననియు,అమెరికా సంయుక్తరాష్ట్రములు జపానుకు ఎక్కువగా పెట్రోలు పంపవలెననియు జపానుకోరెను. ఈ మరతులపై తాత్కాలికపుఒడంబడిక కుదుర్చుటకు అమెరికాసంయుక్తరాష్ట్రములు అంగీకరించలేదు, చైనా యుద్ధములో అలసిపోవుటవల్లనె జపాను ఇట్టిఒడంబడికను వాంఛించుచున్నది, సేదదీరి, ద్విగుణీకృతబలంతో విజృంభించుటకవసరమగు విశ్రాంతి ఒడంబడిక మూలంగా జపానుకు కల్పించుటకు అమెరికా సంయుక్తరాష్ట్రము లొప్పుకొనక పోవుటలో ఆశ్చర్యములేదు.

రాయబారములు పూర్తిగా విఫలమైనవి

ఫలితార్థమేమనగా సమగ్రమైన,శాశ్వతమైన ఒడంబడికయు కుదురలేదు. కొన్నిసెలలవరకు జపాను అమెరికా సంయుక్తరాష్ట్రములమధ్య యుద్ధము మాన్పించు తాత్కాలికపు ఒడంబడికయు కుదురలేదు. రాయబారములు సంపూర్ణంగా విఫలమైనవి.

తాత్కాలిక సమాధానముకొరకు ప్రయత్నము జరుగుచున్నదాయని నిన్న అడుగగా జపాను ప్రతినిధి కురుసూగారు మౌనము వహించిరిగాని ఏమియు జవాబు చెప్పలేదు. "జపాను ప్రభుత్వము దగ్గర నుండి రాయబారముల విషయమై ఏమైన క్రొత్త ఉత్తరములు మీకు వచ్చినవా" యనియడుగగా ప్రతిరోజు ఆ విషయమై తమకును జపాను

లెబనానుకు స్వాతంత్ర్యం

జనరలు కాట్రూ ప్రకటన

బీరట్, నవంబర్ 26.—

సిరియాలో స్వతంత్ర ఫ్రెంచి ప్రతినిధియగు జనరలు కాట్రూ గారు లెబనాను స్వాతంత్ర్య సంస్థానంగా నుండునని ఈవాళ రాజమందిరమున దర్బారులో ప్రకటించిరి. లెబనాను జాతీయ రక్షణదళము మిత్రమండలికి సహాయపడుచుండును. ఆ ఫ్రెంచి కుకాబేగారు కొత్త రిపబ్లిక అధ్యక్షులగుదురు.

ప్రభుత్వముతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచునేయున్నవని బరులు చెప్పిరి

సంభాషణలుముగిసి జపానుకు వెళ్లిపోవుటకుగాను మూటలుకట్టుకొనుచున్నారాయనియడుగగా ఎన్నిమూటలు కట్టవలెనో ఆసంగతి కూడ తాము నూహించుటలేదని, తామసభేము పలుకమనిరి.

అమెరికను పౌరులు జపానునుండి వచ్చివేయుచున్నారు

చైనా జపానులలో నున్న అమెరికా సంయుక్తరాష్ట్రముల పౌరులందఱినే అమెరికా సంయుక్తరాష్ట్రములకు వెడలిపోవలెనని అన్నట్టి అమెరికను రాయబారులు సలహాయిచ్చిరి. టస్యుటా అను జపానునావ అమెరికా సంయుక్తరాష్ట్రములకు పోవుచున్నది. ఆనావ వీరిని ఎక్కించుకొనిపోవుటకేర్పాటు జరుగుచున్నది.అమెరికను పౌరులు దూరప్రాచ్యమునుండి వెడలిపోవుట చూడగా యుద్ధము వచ్చునని యూహించుటకు వీలున్నది.

జపానువారు వెడలిపోవుట

టోకియో, నవంబర్ 27 —

అమెరికా సంయుక్తరాష్ట్రములకు సంబంధించి ఫిలిప్పైనుండి 55సరు జపానుపౌరులు నిన్న జపాను చేరుకొనిరి. మరి 1712 మంది ఫిలిప్పైను మల

ఆంధ్రమహాసభ నియమావళి

విశాఖపట్నంసభలో ఆమోదింపబడిన తీర్మానం

[ఆంధ్రమహాసభ నియమావళిగురించి విశాఖపట్నం ఆంధ్రమహాసభ సమావేశమున ఆమోదింపబడిన తీర్మానము పూర్తిగ ఈ దిగువ ప్రకటింపబడినది.]

1 పేరు—ఈ సంఘమునకు "ఆంధ్రమహాసభ" యని పేరు.

2. కార్యస్థానము — ఈ సంఘముయొక్క కార్యాలయము ఆంధ్రదేశమున నుండును.

3. సభ్యత్వము—పదునెనిమిది సంవత్సరములకు పైబడాతి, యీ సంఘోద్దేశముల నంగీకరించు ఆంధ్రులెల్లరును యిందు సభ్యులుగ నుండనర్హులు.

4. నిర్వచనము—(1) "ఆంధ్రదేశ" మనగా చెన్నరాజధాని, ఒరిస్సా, మధ్యరాష్ట్రములు హైదరాబాదు, మైసూరు మున్నగు ప్రాంతములందలి తెనుగసీమలు.

(2) "ఆంధ్రులు" అనగా ఆంధ్రదేశమునందుగాని, ఆంధ్రేతరప్రాంతమునగాని నివసించుచూ, ఆంధ్రభాష మాతృభాషగ గలిగినవారును, ఆంధ్రదేశమున పుట్టి లేక నివాసమేర్పరచుకొని (Domiciled) ఆంధ్రభాషను వ్యవహారభాషగ వాడుకొనువారును ఆంధ్రులు.

5 సంఘోద్దేశములు—(అ) స్వయంనిర్ణయము, స్వయంకృషిమూలకముగ, ఆంధ్రులు తమ జాతీయతను, ఐక్యత, విజ్ఞానమును, భాషను, ఆర్థికసంపద, పరిశ్రమలను, సాంఘిక స్థితి, ధైర్య-స్థైర్య-వీర్య-సాహసాదార్యాదిసైతికగుణసంపత్తిని అభివృద్ధిపరచుకొని సంపూర్ణ ఆత్మ వికాసమునొంది, జాతీయ అంతర్జాతీయ పరిణామములలో తమ స్వీయధర్మ నిర్వహణమును సమర్థతతో నెరవేర్చుజాలుటకై సర్వతోముఖ ఆంధ్రాభ్యుదయము కొఱకు నిరంతరము కృషిచేయుట.

(ఆ) ఇందుకు సాధనముగ సత్వర ఆంధ్రరాష్ట్రసిద్ధికై యత్నించుట.

(ఇ) ఈ సంఘోద్దేశములు నెరవేర్చుట కవసరమగు అన్ని పనులను జేయుట, యిట్టి ఉద్దేశముగల యితర సంస్థలతో తోడ్పడుట సహకార మొనర్చుట.

6 సాధనోపాయములు:—శాస్త్రీయమైన అన్ని ఉపాయములును.

7 అంగనిర్మాణము:—ఈ పుహాసభకీ దిగువ సంస్థలు ఉపాంగములుగ నుండును.

(1) ఆంధ్రదేశమునగాని, రాష్ట్రేతరమునగాని, పదిమందికి తక్కువకాని ప్రాథమిక సభ్యులుగల గ్రామము లేక పట్టణ ఆంధ్రసభలు (సంఘములు).

(2) ప్రతి గ్రామసభనుండియు యిద్దరు చొప్పున యెన్నిక ప్రతినిధులతో కూడిన తాలూకా లేక ఫీర్కా సంఘములు.

మరా—10 వేలకుమించిన జనాభాగల పట్టణములందు ప్రతి 10 వేలకు యిద్దరు చొప్పున ప్రాతినిధ్యముండును.

(3) ప్రతితాలూకా సభనండియు పదిమందికి మించకుండా యెన్నిక ప్రతినిధులు గల జిల్లాసభలు.

(4) మహాసభ; ఇందలిసన్మానసంఘము.

(5) రాష్ట్ర స్థాయిసంఘము; కార్యవర్గసభ.

(6) రాష్ట్రేతర అనుబంధసంఘములు.

మరా—(అ) ఇందుప్రతిగ్రామ, పట్టణ, పిర్కా లేక తాలూకాజిల్లా సభయు తన యొక్క పైసభవారి అనుమతికి లోబడి, అవసరమగు నిబంధనాదికముల నేర్పరుచుకొనవచ్చును.

(ఆ) స్థానిక ప్రాంతములను నిర్ణయించుటలో ఆవసరమని తోచినచో రాష్ట్రీయ కార్యవర్గమువారు ప్రస్తుత ప్రభుత్వవిభజనను గ్రహించవచ్చును.

8 రుసుములు:—(అ) ఈసంఘ సభ్యులీదిగువరీతిని చందాల నీయవలెను.

(1) ప్రతి ప్రాథమికసభ్యులును—సాలు 1 కి కనీసం ఒక అణా

(2) ప్రతిపిర్కా, తాలూకా లేక జిల్లా సభ్యుడును సాలు 1కి కనీసం ఒకరూపాయి

(3 ప్రతి రాష్ట్రస్థాయి సంఘసభ్యుడును సాలు 1 కి కనీసం రెండు రూపాయిలు.

(4) ప్రతి సన్మాన సంఘసభ్యులు సాలు 1 కి వారి యిష్టానుసారము.

(ఆ) ప్రతి యే సంఘ సభ్యుడైనను యేటేట తన చందాను ముందుగనే చెల్లించవలెను. అట్లుచెల్లించనిచో వాని సభ్యత్వము రద్దు అగును.

ఇ) రుసుములు కాకుండా, ఇతర నిధులు, విరాళములను సేకరించుటకు రాష్ట్రీయ కార్యనిర్వాహక వర్గమువానికి అధికారముండును.

(ద) సన్మానసంఘమువారి ఖర్చులు పోగా మిగిలినసొమ్ములో సగంవంతు మహాసభకు సమర్పించవలెను. సన్మానసంఘమువారికి లోటువచ్చేయెడల మహాసభకు యెట్టి బాధ్యతయునుండదు.

9 మహాసభ:—(అ) ప్రతి యేడును ఈ మహాసభ సాధారణముగ చైత్రమాసారంభమున జరుగును.

(ఆ) మహాసభ జరుగు స్థలము లోకమత మహాసభలో నిర్ణయించవలెను. అట్టినిర్ధారణ జరుగనిపక్షమునగాని, లేక ఆవసరమని తోచినప్పుడుగాని, రాష్ట్రీయ కార్యవర్గమువారు అట్టి స్థల నిర్ణయమును చేయుట లేక మార్చుట జరుపవచ్చును.

10. మహాసభ ప్రతినిధులు — విషయ నిర్ధారణ సభ— [అ] మహాసభ కిందివారు ప్రతినిధులుగ నుందురు.

1. మహాసభయొక్క పాత అధ్యక్షులందరు (అధికారరీత్యా)

2. నూతన స్థాయిసంఘసభ్యులు.

3. పదిశేల జనాభా కొక్కరుచొప్పున గ్రామ, లేక పట్టణ సభలచే ఎన్నుకోబడిన యెన్నిక ప్రతినిధులు.

4. రాష్ట్రేతర అనుబంధ సభల నుండి రాష్ట్రకార్యవర్గమువారు యుక్తమని నిర్ణయించు మంది రాష్ట్రేతర ప్రతినిధులు.

5. సన్మాన సంఘమునుండి, వారి చే యెన్నుకొనబడు, 20 మంది సన్మానసంఘ ప్రతినిధులు. (ఆ) స్థాయి సంఘ మే విషయ నిర్ణయసభగ నుండును.

11 స్థాయిసంఘము — (అ) ఆంధ్రమహాసభ స్థాయి సంఘములో యీక్రింది వారు సభ్యులుగ నుందురు.

1. మహాసభయొక్క పాత అధ్యక్షులందరును (అధికారరీత్యా).

2 లక్ష జనాభా కొక్కరు చొప్పున్నట్లు సభలచే యెన్నుకోబడిన యెన్నిక సభ్యులు.

3. రాష్ట్రకార్యవర్గమువారిచే నిర్ణయింపబడు రాష్ట్రేతర సభ్యులు.

4. నిమ్నజాతులు, అల్పసంఖ్యాకులనున్నవారనుండి శ్రీ అధ్యక్షులువారిచే నియమితసభ్యులు పదిమందికి మించకుండా.

[ఆ] ప్రతియేడును రాష్ట్రస్థాయిసంఘ సభ్యులయెన్నిక మహాసభకు కనీస మొక నెల ముందుగ జరుగవలెను. వీరి మొదటి సమావేశము మహాసభ జరుగుకాలమున, అదేస్థలమందు మహాసభ జరుగనాటికి కనీస మొక్క రోజైనను ముందుగ జరుగవలెను. అట్టి సభలో గత సాలుసరినివేదిక, జమాఖర్చు లెక్కలను సమర్పించి, మహాసభ ఆనంతరము నూతనసంఘోద్యోగులకు, కార్యవర్గమునకు, తణిఖీదార్లను యెన్నుకొని, నూతన సంవత్సరమునకు ఆదాయవ్యయముల అంచనా నిర్ణయించుతురు.

[ఇ] కార్యవర్గమువారి యిష్టానుసారము స్థాయిసంఘసభలు యెన్నిసార్లయినను జరుపవచ్చును, లేక యిరవైమందికి తక్కువకాని స్థాయిసంఘసభ్యుల కోరికపైనను అట్టి సభలను జరుపవలెను.

(ఈ) ఈ స్థాయిసంఘ సభలు జరుపుటకు కనీసము పదిరోజులైనను ముందుగ కార్యస్థానమున నోటీసులు జారీ చేయబడవలెను.

(ఉ) స్థాయిసంఘసభలకు కనిష్ఠ సంఖ్య నూటికి పదిమంది.

12. విషయనిర్ధారణ — సాధ్యమైనంతలో మహాసభయొక్కయు, తదనుబంధ సభలయొక్కయు విషయనిర్ధారణ యేకాభిప్రాయముతోనే జరుగవలెను. అట్టియేకాభిప్రాయము సమకూడదని సందర్భమున మాత్రం సభకు వచ్చినవారిలో అధిక సంఖ్యాకుల అభిప్రాయ మేసంఘపరిష్కారముగ గైకొనుట. సమ్మతులు చెరిసమానమైనప్పుడు అగ్రాసనాధిపతికి ఆఖరు ఓటుండును.

13. రాష్ట్ర కార్యనిర్వాహకవర్గము — (అ) మహాసభ కొక అధ్యక్షుడు (లేక కార్యాధ్యక్షుడు), ముగ్గురు ఉపాధ్యక్షులు, ఒక కోశాధికారి, ఒక ప్రధాన కార్యదర్శి ఇద్దరు సంయుక్త కార్యదర్శులు, జిల్లా కొక్కరకు తక్కువకాకుండా సభ్యులు, మొత్తం 21 కి మించని రాష్ట్ర కార్యనిర్వాహకవర్గం ఉండును.

(ఆ) కార్యవర్గ సభలకు కనిష్ఠ సంఖ్య అయిదుగురు.

(ఇ) కార్యవర్గ సభలకు సాధారణముగ వారం రోజులకు తక్కువకాని నోటీసు ఉండవలెను.

(ఈ) కార్యవర్గసభలు సాధారణముగ నెలకొక్కటిగాని, అవసరమైనచో యెక్కువగాని, తక్కువగాని, జరుపవచ్చును.

(ఉ) కార్యవర్గ తీర్మానములు "సర్క్యులేషన్"వల్లకూడ జరుగవచ్చును. కాని అట్టి నిర్ణయములకు సంఘసభ్యులలో అధికసంఖ్యాకులు సమ్మతింపవలెను.

(ఊ) కార్యవర్గమువారు తమ కవసరమగు ఉపసంఘములు నేర్పరచుకొనవచ్చును. అట్టి ఉపసంఘములకు అధ్యక్షు (లేక కార్యదర్శుల) ప్రధాన కార్యదర్శులు అధికారరీత్యా సభ్యులుగ నుందురు.

14. అధ్యక్షులు:—

(i) మహాసభాధ్యక్షుని యెన్నికనాటలో ప్రతిజిల్లా సంఘమునకు ఒక్కొక్క వోటున్నూ, సన్మాన సంఘమువారి ఒక వోటునూ ఉండును. అధ్యక్షుల నియామకము, అధ్యక్షుని యెన్నిక గురించి వలయు నిబంధనాదికమును రాష్ట్రీయ మంత్రివర్గమువారు చేయవచ్చును.

(ii) మహాసభాధ్యక్షునకు యేడాదిపొడవునను మహాసభా కార్యనిర్వహణమునకు సావకాశములేని సందర్భమున స్థాయిసంఘసభ్యులనుండి, స్థాయిసంఘమువారి సమ్మతిపై, అతడొక కార్యాధ్యక్షుని నియమించవచ్చును.

(iii) మహాసభాధ్యక్షుడు (లేక కార్యాధ్యక్షుడు) మహాసభయందును, స్థాయిసంఘ సభలు, విషయ నిర్ణయ సభలందును, కార్యవర్గ సభలందును, అగ్రాసనాధిపత్యము బహింపుదును. అతడు హాజరులేనిచో ఉపాధ్యక్షులలో నొకరును; వారెవ్వరును హాజరులేని పక్షమందు సభ్యులచే యెన్నుకోబడినవారును అగ్రాసనాధిపత్యము వహింతురు.

15 కోశాధికారి:—రాష్ట్ర కార్యవర్గమువారి తీర్మానానుసారము కోశాధిపతి మహాసభయొక్క ద్రవ్యములను నేకరించుచు, నిల్వయుంచుచు, కార్యదర్శుల కోరికపైవాని కలయు ధనము నొసంగుచుండవలెను.

16. కార్యదర్శులు:—మహాసభా కార్యదర్శులు కార్యవర్గమువారి తీర్మానానుసారముగ మహాసభయొక్క సభ్యుల జాబితాలు, రికార్డులు, ఆదాయవ్యయములకు సరియగు లెఖలు, రశీదులను, ఉంచుచు, సభలను జరుపుచు, నివేదికలను సమర్పించుచు, మహాసభకు ముఖ్యసారథులుగ నుందురు.

17. ప్రత్యేక శాఖలు—

రాష్ట్రేతరాంధ్రులు; ధనవిషయము, దండు విషయము, ప్రచురణశాఖ మున్నగు ప్రత్యేక శాఖలను రాష్ట్ర కార్య నిర్వాహక వర్గమువారు యేర్పరచవచ్చును.

18:—తణిఖీదార్లు—లు

మహాసభయొక్కయు, స్థాయిసభయొక్కయు లెఖలను పరిశీలించుటకు ప్రతియేటా మొట్టమొదటనే స్థాయి సంఘమువారు ఒక తణిఖీదారును (లేక తణిఖీదార్లను) నియమించవలెను.

19 పారితోషికము—

మంత్రివర్గ సభ్యులు, సంఘోద్యోగులు, తణిఖీదార్లు, సేవకులు; తదితరు లెవ్వరికయినను, అవసరమగు వేతనము, లేక గౌరవభృతి భత్యములు, ప్రయాణపు ఖర్చులు వగైరాలను, వీలు చేర్పడి స్థాయిసంఘమువా రొసంగ వచ్చును.—

21 ఆస్తి విషయములు:—

మహాసభయొక్క యావదాస్తి వ్యవహారములను, మహాసభవారి యామోదాన్యమునకు లోబడి కార్యవర్గమువారిచే జరుపబడవలెను. ఈ సంఘోద్దేశములకు లోబడి మహాసభ కవసరమగు భూములు, యిళ్లు, ఆస్తులు, సామానులు వగైరాలను ఖరీదు చేయుట, విక్రయించుట, వ్యయపరించుటకును; సంఘ ఆదాయములను, సంఘ వ్యయములకును, సంఘోద్యోగులు, సేవకుల, క్షేమమునకును, తదితర కార్యములకును, వినియోగించుటకును; స్థాయిసంఘమువారి ఆమోదమునకును లోబడి వ్యవహరించుటకును; రాష్ట్ర కార్యవర్గమువారు సంపూర్ణాధికారమును కలిగియుందురు. సంఘముయొక్క ఆస్తులు, ధనములు, నిధులు, కార్యవర్గమువారి తీర్మానానుసారము మహాసభ పేరిట ఖరీదుచేయుచు, నిల్వయుంచుచు, సంఘోద్యోగులలో నొకరిచేగాని, యెక్కువమంది చేగాని, వ్యవహరించబడుచుండవలెను.

21 సీల్:—మహాసభకు వలయు "ముద్రను" రాష్ట్ర కార్యవర్గమువారు నిర్ణయించుదురు

22 ఉపనిబంధనలు:—ఈ నిబంధనలకు లోబడి వలయు ఉపనిబంధనల నేర్పరచుకొనుటకు రాష్ట్ర కార్యవర్గమువారికి అధికారముండును.

23 సవరణ:— ఈ నిబంధనాదికమును మార్చుటకుగాని, సవరించుటకుగాని, మహాసభవారికే అధికారముండును.

24 తాత్కాలికపు యేర్పాట్లు:—

(అ) పై 7 వ నిబంధన ననుసరించి వచ్చే ఫాల్గుణమాసాంతములోగా యీయేడు మహాసభా నిర్మాణము పూర్తి కావలయును.

(ఆ) మహాసభ నూతన నిర్మాణము అమలులోనికి వచ్చువరకు యీ మహాసభ లో యెన్నుకొనబడు రాష్ట్రస్థాయి సంఘమును, కార్యనిర్వాహక వర్గమును మహాసభయొక్క కార్యనిర్వాహక వర్గమును మహాసభయొక్క అన్ని అధికారములను చెలాయింతురు.

(ఇ) నూతనరాష్ట్ర స్థాయిసంఘ సమావేశము వచ్చే ఫాల్గుణ మాసాంతము లో పుర రాష్ట్ర కార్యవర్గమువారు నిర్ణయించు తేదీన, స్థలమున జరుగవలెను.

విద్యార్థిగీతాలు కావాలి

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘమువారి ప్రకటన

మచిలీపట్నము, నవంబరు 26:—

ఆంధ్రరాష్ట్ర విద్యార్థిసంఘము కార్యదర్శి ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు.

విద్యార్థి గీతాలనుచేర్చి ఒక సంపుటముగ ముద్రించు రాష్ట్ర విద్యార్థి సంఘమువారుద్దేశించియున్నారు. కావున ఆంధ్ర విద్యార్థులు యువకకవులు తదితరులు తామ్రవాసిన విద్యార్థి గీతాలను పాటలను రాష్ట్ర విద్యార్థి సంఘము కార్యాలయము బందరుసు డిసెంబరునెలాఖరులోపుగ పంప ప్రార్థించుచున్నాము.

మైనారటీరాష్ట్రములు

కాంగ్రెసువారి పార్లమెంటరీ కార్యక్రమము

(మాప్రత్యేక విలేఖరినుండి)

వార్ధాగంజి, నవంబరు 26:

మైనారటీరాష్ట్రములలో కాంగ్రెసువారు ప్రతిపక్షవర్గముగా పనిచేయు విషయము బొర్డాలాయి పార్లమెంటరీ సబ్‌కమిటీ వారితో చర్చించెను కాని అప్పుడు నిర్ణయమేమియు గావింపబడలేదు. ఆసాములో కాంగ్రెసుసభ్యులు శాసనసభకు ఒకరోజు వెళ్లవచ్చునని పత్రికలకు వార్తలుపంపు నొక సంస్థ ప్రకటించినవార్త నిరాధారము. చట్టసమ్మతమగు తన్నుపై విశ్వాసరాహిత్యతీర్మానము ప్రతిపాదింపబడ నుండుటచే ఆసాముశాసనసభయందలి కాంగ్రెస్ సభ్యులు సమావేశమంతటికిని హాజరు కావచ్చునని విచారణవలన తెలియుచున్నది. బెంగాలుకు సూడ్ వ్యాక్కు కావలెనని బెంగాల్ కాంగ్రెస్‌పార్టీ నాయకులను శ్రీకిరణశంకరరాయ్ గారుకోరుచున్నట్లు తెలియుచున్నది. రాయ్ గారు యి దువిషయమై డా॥ బాబు రాజేంద్రప్రసాదుగారితో ఉత్తరప్రత్యుత్తరములు జరుపుచున్నారు. పంజాబులోనూ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షవర్గముగా పనిచేయవలెనని కాంగ్రెస్ శాసనసభ్యులు తలచుచున్నట్లు, ఇందువిషయమై కాంగ్రెస్ పార్లమెంటరీ కమిటీకి దరఖాస్తు వచ్చినట్లును తెలియుచున్నది. ఇందు విషయమై విచారణ జరుగును. ఐనను, మైనారటీ రాష్ట్రములన్నిటికిని ఒకేవిధమైన సద్ధతి వర్తింపజేయవచ్చునని తెలియుచున్నది కాంగ్రెసువారు మెజారటీలోనున్న రాష్ట్రముల విషయము, భారతశాసనసభ విషయము యిప్పుడు విచారింపబడును. భారతశాసనసభ రాబోవు ఫిబ్రవరిలో సమావేశమగును, గనుక తొందరలేదు.

ఒరిస్సా మంత్రివర్గము

ఒరిస్సా మంత్రివర్గ నిర్మాణము విషయమై వైస్రాయిఆఫ్ ఇండియాపత్రిక వ్యాఖ్యానము గావించుచు భారతప్రజలు పాధ్యపాధ్యములను గుర్తించి, తిరిగి పార్లమెంటరీ కార్యక్రమము చేపట్టదలచుచున్నట్లు అర్థమగునని వ్రాసెను. బీహారులో కాంగ్రెసుకు విజయము కలిగినప్పుడు వైస్రాయిఆఫ్ ఇండియా ఎందుకు నోరు మెదలింపలేదని ప్రశ్నింపబడుచున్నది.

రాజీనామానిర్బంధపరచినదని పార్లమెంటరీ సబ్‌కమిటీవారు గోదావరీస్ మిశ్రాగారిని కోరినప్పుడు తామ సంతకము చేసినపత్రమును పంపవలసినదని మిశ్రాగారు కోరినియు, అది పంపబడెననియు విచారణ వలన తెలియుచున్నది. కాంగ్రెస్‌పార్టీ నుండి వెళ్లిపోయినవారు రాజీనామాలిచ్చి మరల ఎన్నికకు నిలువవలెనని అభిప్రాయపడుచున్నారు.

నాగపూరు విశ్వవిద్యాలయ పట్టప్రదానోపన్యాసము

ఈనెల 29 తే నాగపూర్ విశ్వవిద్యాలయ పట్టప్రదానోపన్యాసము మొదలగుటకు అనీగారు అంగీకరించినట్లు తెలియుచున్నది.

రాజకీయ ఖైదీల విడుదల

రాజకీయ ఖైదీలను విడుదలచేయుచో కాంగ్రెసువారు సంతృప్తిపడుదురని కొన్ని పత్రికలలో ప్రకటింపబడెను. ఇందువిషయమయి విచారణచేయగా కాంగ్రెసువారు విడుదలకై యెన్నడు కోరియుండలేదని చెప్పబడుచున్నది. కాంగ్రెసు కోర్కెలను ప్రభుత్వమువారు అంగీకరించువరకు కాంగ్రెసుకును ప్రభుత్వమునకును రాజీజరుగనేరదని డా॥ రాజేంద్రబాబు తెలచుచున్నారు నాయకులు వెంటనే విడుదలచేయబడుదురనియు, డిసెంబరు 3 వారములో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమగుననియు తెలపబడుచున్నది. అటుతరువాత అ. భా. కాం. కమిటీసభ జరగవచ్చును. సర్వము ప్రభుత్వమువారి వైఖరిపై నాధారపడియుండును.

మద్రాసు తపాలా బంట్రోతుల యూనియను

మద్రాసు, నవంబర్ 26.—

మద్రాసు ప్రెసిడెన్సీ బంట్రోతులయొక్కయు, స్వల్పవేతనోద్యోగులయొక్కయు సంఘముతాలూకు జనరలు బాడీమీటింగు సోమవారం 24 తే జరిగెను. పి. రాజుమెదలియారుగారు అధ్యక్షతవహించిరి. ఈక్రిందివారు కార్యనిర్వాహకులుగా ఎన్నుకోబడిరి. సి. పద్మనాభం నాయుడుగారు ప్రెసిడెంటు; డి. వి. రావుగారు, వి. బాలసుబ్రహ్మణ్యంగారు వైసుప్రెసిడెంట్లు; పి. ఎం. కృష్ణమూర్తిగారు కార్యదర్శి; రంగనాథ మొదలియారు, రాజగోపాలనాయకరుగార్లు సహాయ కార్యదర్శులు; వి. లోకయ్యనాయుడుగారు కోశాధికారి.

సి. పద్మనాభం నాయుడుగారు ఉపన్యసించుచు సంఘమును ఎక్కువ కట్టుదిట్టము చేయవలెనని మదరాసులో జనసంఖ్య వృద్ధియగుచున్నదనియు అందువల తపాలా బంట్రోతులకు పని ఎక్కువగుచున్నదనియు, వారికి వేతనములు వృద్ధిచేయుట లేదనియు చెప్పిరి. కృష్ణమూర్తిగారు వందనములు సమర్పించుటతో సభ ముగిసెను.

గిండి గుఱ్ఱపుపందెములు

మొదటిదినం ఫలితములు

మద్రాసు, నవంబర్ 27:

నవంబరు 22 వ తేదిన గిండిలో గుఱ్ఱపుపందెముల సీజను ప్రారంభము కావలసియుండెను. కాని ఆనాడు విపరీతమగు వర్షము కురియుటచే మొదటి దినపందెములు నిన్నటిరోజె జరిగెను. ఫలితము లీదిగువ ప్రకటింప బడినవి.

చామన్ ప్లేటు- 5 ఫర్లాంగులు

(1) మాడికారబు 8-8 బాబాఖాను.

(2) టార్జాను—8-12 క్లార్కు.

(3) నెల్సన్—8-8 ఎ. ఫజలు.

కాలము 1 నిమిషము 16⅕ సెకండులు

పిలిడెండులు విన్ రూ 26 ప్లేసులు రూ 16 రూ 16.

వెల్‌కం ప్లేటు-6 ఫర్లాంగులు

(1) మాడ్‌హాటరు 9-4 జె. బనీలు.

(2) మెసుస్టపెజి 8 8 వెస్టు.

(3) శంకరప్రసాదు 8-9 శంకర్ కాలము 1 నిమిషము 21 సెకండులు. డివిడెండులు విన్ రూ 46 ప్లేసులు రూ 16 రూ 18.

గులిస్థాను ప్లేట్-6 ఫర్లాంగులు

1. జబ్బారు 7-12 ఫజలు రహిమాను

2. వైట్‌హాక్ 7-11 శంకరు

3 శాహానీ 9-4 ఎ. ఫజల్

కాలము 1 నిమిషము 27 3/5 సెకండులు

డివిడెండులు. విన్ రూ 40 ప్లేసులు రూ20

జీలం ప్లేట్-6ఫర్లాంగులు

1. మాడికు అమీరు 8-8 వెస్టు.

2. మర్జుకు అల్‌ములుక్ 8-13 యం. ఒనీలు.

3. మోహినుసాద్ - 8-12 శంకరు కాలం 1 నిమిషము 28 4/5సెకండులు. డివిడెండులు విన్ రూ. 16 ప్లేసులు రూ. 16 రూ. 30.

ఎర్మాగన్ ప్లేటు - 6 ఫర్లాంగులు

1 ఇంగ్లీషుబోస్ 8-2 శంకరు

2 ఏరస్టిను 8 0 రహీమాను

3 కార్‌టు ఆరమ్సు 8-2 క్లార్కు.

కాలము 1 నిమిషము 21-3/5 సెకండులు

డివిడెండులు విన్ రూ 88 ప్లేసులు రూ 26 రూ 46 రూ 12.

ఆగ్రప్లేట్-5 ఫర్లాంగులు

1. స్నోయి 8. 7. జె. ఒనీలు.

2. బెహెండి 8-12 హెచ్ మకేర్.

3. సి. పి. 7-8 కుక్

కాలము 1 నిమిషము 7-4/5 సెకండులు.

డివిడెండులు విన్ రూ 20 ప్లేసులు రూ 16 రూ 24 రూ 36.

డబిలు ఈరెంటు రూ 10.

ట్రిబిలు ఈరెంటు రూ 40.

మరల 29 వ తేది శనివారము వాడుగుఱ్ఱపుపందెములు జరుగును.

ఆంధ్రదేశంలోని స్థానికసంస్థలు

కాంగ్రెససభ్యుల రాజీనామా

చెన్నపురి, నవంబరు 27:—

అ. రా. కాం. సంఘమువారు స్థానిక సంస్థలనుండి కాంగ్రెసు సభ్యుల రాజీనామాయ్యవలెనని జారీచేసిన ఉత్తర్వు ఫలితముగ విశాఖపట్నము జిల్లాబోర్డు ప్రస్తుత అధ్యక్షులు, సభ్యులనుండి రాజీనామాల అందుకొనిరని రూఢిగ తెలియుచున్నది.

పంచాయతీబోర్డుల రద్దు

కడపజిల్లాలో రాజంపేట పంచాయతీబోర్డు ఏడాదివరకు రద్దుజేయబడినది.

బెల్లారిజిల్లాలో కోయిలకొండ పంచాయతీబోర్డు అధ్యక్షులను లోకలుబోర్డులు ఇనస్పెక్టరు ఉద్యోగమునుండి తొలగించెను.

మదరాసు వస్తువిక్రయ పన్నుచట్టము నిబంధనలకు సవరణలును, మద్యనిషేధచట్టము నిబంధనలకు సవరణలును ఈవారం ఫోర్టు సెంటుజార్జి గజెటులో ప్రకటించబడినవి.

మజ్లిసిటీ క్రొత్త అసిస్టెంటు డైరక్టరు

మదరాసు, నవంబరు 27:—

మి. సుబ్రహ్మణ్య నాడారుగారు, మదరాసు ప్రభుత్వం మజ్లిసిటీశాఖ అసిస్టెంటు డైరెక్టరు డిశంబరు 23 తేదీవరకు శలవొసంగబడిరి. వారిస్థానే జె. సి. రామమూర్తిగారు, సహకారసంఘముల డిప్యూటీ రిజిస్ట్రారు నియమింపబడిరి.

శ్రీటంగుటూరి ప్రకాశంపంతులుగారు

చెన్నపురి, నవంబరు 27:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘాధ్యక్షులను శ్రీటంగుటూరి ప్రకాశం పంతులుగారు, శ్రీతంగిరాల రాఘవరావుగారలు నేటి ఉదయం మెయిలులో నెల్లూరునుండి మద్రాసు వచ్చిరి.

యుద్ధనిధి

చెన్నపురి, నవంబరు 26:—

గవర్నరు యుద్ధనిధి నేటితో రూ 1,68, సం 965-12-6 వరకు చేరినది.

కార్పొరేషనుకి కమిషన రెందుకు?

సత్యమూర్తిగారి సూచనలు

మదరాసు, నవంబర్ 27:—

ఎస్. సత్యమూర్తిగారు, కార్పొరేషను కౌన్సిలులో అల్డరుమెన్, నిన్న సాయంకాలం మైలాపూరు పెల్లేగు ఆఫీసియేషనులో ఉపన్యసించుచు, కార్పొరేషనుకి కమిషనరును నియమించుట నట్టిదండుగనియు ఆ ఉద్యోగం రద్దుచేసి, మేయరును అల్డరుమెన్లనుండే ఎన్నుకొనే యేర్పాటు చేయాలని సూచించిరి. జి. ఎ. నటేశుగారు అధ్యక్షత వహించిరి. సత్యమూర్తిగారు సుందర నగరంగూర్చి ఉపన్యసించిరి. ఇతర ప్రాంతాలకన్న దక్షిణమదరాసువారికి కార్పొరేషనువారు ఎక్కువ సౌకర్యములు చేయుచున్నారని ఒక నిందలకలదు. అది సరికాదు. ఒకవేళ అలా జరిగిన దక్షిణభాగం నివాసులు ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నారు కనుక వారు ఎక్కువ సౌకర్యములు పొందగుటకు అర్హులే యగుదురు. ఆ విషయమును దక్షిణ మదరాసు వాసులు స్పష్టంగా చెప్పుకోవచ్చును. అని సత్యమూర్తిగారు చెప్పిరి.

మదరాసులో విశాలమగు అందమయిన సముద్రతీరమున్నను, దానిని సరిగ ఉపయోగించుటలేదనియు, మరుగుదొడ్డిగా నుపయోగించుచున్నారనియు, ఆటస్థలాలు, విశ్రామమందిరాలు, కాఫీహోటల్సు, రేడియో గొట్టాలతో లక్షలకొలది ప్రజ ఆనందంగా గడపుకోడానికి వీలుగా చేయవలెననిరి.

కార్పొరేషన్ కార్యనిర్వాహకాధికారులు (ముగ్గురు, కమిషనరు, స్థాయిసంఘములు, కౌన్సిలు ఎవరిబాధ్యతను వారు తప్పించుకొని యితరులపై త్రోయనెంచుచున్నారనియు, 500 రూపాయలజీతంవరకు గల ఉద్యోగాలు నియమించే అధికారం కమిషనరుకి వుండరాదనియు, పబ్లిక్ సర్వీసు కమిషన్ ఒకటి నియమించి ఉద్యోగులను నియమించుచుండవలెననియు తెలిపిరి.

కార్పొరేషనుకి కమిషనరుండడం అనవసరమని తన అనుభవంవలన తెలుపగలననిరి. కమిషనరు హెల్త్ఆఫీసరు, ఎలక్ట్రికలు ఇంజనీరు, ఇంజనీరు, రెవెన్యూ ఆఫీసరు, విద్యాశాఖాఫీసరు వీళ్ళందరివని తెలిసి వాళ్లందరి తెలివితేటలను మించినవాడుగా నుండాలి. అంతే ఉద్దండుడు అందరికి అతీతుడు దొరకుట కష్టమైగా కమిషనరు మూడేళ్లపనిలో నుండును. ఆ మూడేళ్లలో ప్రభుత్వము, కార్పొరేషను యిద్దరు యజమానులకు సేవచేయాలి. కనుక యీ ఉద్యోగమే తీసివేసి జీతం మిగుల్చుకొనుట మంచిదనిరి.

నగరం అందంగా చేయాలంటే ఖాళీ జాగాలలో గుడిసెలు వేసుకొందుకు అనుమతింపరాదు. అవి తీసివేయవలసినట్టయితే వారికి పరిహారం యివ్వాలి. కార్పొరేషనుకి ప్రత్యేకం పోలీసుండాలి. ఇంప్రువుమెంటు ట్రస్టును వెంటనే స్థాపించాలి. నగరాన్ని 50 డివిజనులుగమార్చి రాయపేట, నుంగంబాకం, త్యాగరాయనగరంవంటి డివిజనులకు యిద్దరు చొప్పున తక్కినవాటికి ఒక ప్రతినిధి చొప్పున ఉంచి, 10 అల్డరు మనః నుంచి స్త్రీలకు, హరిజనులకు, యూరోపియనులకు, ముహమ్మదీయులకు, క్రైస్తవులకు స్థానము ప్రత్యేకించవలెననిరి. కిల్వీపాకు పంపునస్టేషనులో నడపాతాయంత్రాలు ఎక్కువచేసి నీటి పరుపాయం ఎక్కువ చేయాలనిరి. అగ్రహారులు నగరసేవయే అన్ని సేవలకన్న ఉత్తమమైనదనిరి.

ఇ. కృష్ణయ్యగారు వందనము లర్పించుటతో సభ ముగిసెను.

పార్కుఫేరు వేడుకలు

మదరాసు పార్కుఫేరువేడుకలను డిశంబరు 2 నుండి, జనవరి 2 లోగాను, ప్రదర్శనము డిశంబరు 24 నుండి జనవరి 15 వరకు జరుపుటకు ఎస్. ఐ. ఎ. ఎ వారికి కార్పొరేషనువారు అనుమతించిరి.

ఒరిస్సాలో కాంగ్రెసు శాసనసభ్యుల కర్తవ్యము

నిత్యానందకనుంగోగారి ప్రకటన

కటకము, నవంబరు 26:—

మాజీ మంత్రియు అ. భా. కాం. సంఘ సభ్యుడునగు శ్రీ నిత్యానందకనుంగోగారి క్రింది ప్రకటన గావించుచున్నారు. బ్రిటిష్ వారి యుద్ధ ప్రయత్నములకు తోడ్పడుటయే ఒరిస్సా మంత్రివర్గమువారి పాలసీ యైయున్నది. ఈపాలసీ కాంగ్రెసువైఖరికి విరుద్ధము. వోటర్లకు చేసిన వాగ్దానమునకు భిన్నముగా కొందరు కాంగ్రెసువారులు మంత్రివర్గమునకు తోడ్పడుచున్నారు. వీరు రాజీనామానిచ్చి మరల శాసనసభకు నిలుచుట వారికనీసధర్మమైయున్నది.

తమపద్ధతులను ప్రజలు ఆమోదించుచున్నారో లేదో కనుగొనుటకుగానుమంత్రులు జనరల్ ఎలెక్షను జరుపవలసియున్నది. ఎన్నికలలో వారు గెలుచుచో వారిబలము హెచ్చును. ప్రజల ఆమోదములేనిది వారు అధికారములో నుండుచో బ్రిటిషువారి ఆయుధబలమే వారికి శరణ్యము.

2 బిల్లలు



లేక 10 చుక్కలు

మిమ్ము శక్తివంతముగా జేయును

మిమ్ముల శక్తివంతముగా జేయుటకు ఫాస్ఫరైన్ శ్రేష్ఠమైన టానిక్. మీరు కృశించినట్లు, సత్తువ తగ్గినట్లు కనుపించినపుడు అది సత్తువ చేకూర్చును. మీరు కోల్పోయిన బలము, సత్తువ, జీవ

లండను మార్కెట్టు

(రూ. స్పె. కేబిల్)

లండను, నవంబరు 26:—

స్టాక్ ఎక్స్ఛేంజి ధరలు చాలా వరకు ఒకరీతిగా నుండెను. గిల్టుఎడ్జీలు కొద్దిగా పెరిగెను. ఇండియా బుణాలు హెచ్చెను. పారిశ్రామిక వాటాలు నూనెవాటాలు నిలుకడతో నుండెను. జపాను బాండ్లు ⅛ పాయింటు, హెచ్చినది. కాఫర్సు తక్కువలో స్థిరంగా నుండెను. వాల్ స్ట్రీటు వ్యాపారం మందంగా నుండెను.

విదేశ ధరలు

(రూటరు ప్రత్యేకసర్వీస్)

లండను వెండి బంగారు

లండను, నవంబరు 26:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
కొన్నబార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, నవంబరు 26:—

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3½% పౌ.	69½	69½
కాన్సోల్సు 2½%	62⅛	62 3/16
కన్వర్షనులోను 3½%	106-1/2	106-1/2
యుద్ధపత్రములు 3½	104-1/2	104-9/16
ఫండింగులోన్ 4%	114-1/2	114-1/2
విక్టరీబాండ్లు 4%	113-7/8	113-7/8
వార్టర్డుబ్యా॥ ఐ ఎ & సి.	9-3/8	9-7/16
ఈస్టరను బ్యాంకు పౌ	4⅞	5/-
హాంగ్ కాంగ్ స్యాంగేబ్యాంకు	81/-	82/-
నేషనల్ బ్యాంకుఆఫ్ఇండియా	36/-	36/-

న్యూయార్కు దూది

న్యూయార్కు, నవంబరు 26:—

	మంగళవారము క్లోజింగు	బుధవారము క్లోజింగు
డిసెంబరు	15.85/15.87	16.02/16.02
జనవరి 1942	15.91/15.91	16.03/16.03
మార్చి	16.16/16.19	16.25/16.26
మే	16.27/16.28	16.33/16.33
జూలై	16.33/16.33	16.35/16.36
అక్టోబరు	16.34/16.34	16.37/16.37
మధ్యరకము హాజరు	17.14	17.29

March (Highest) 16.23 at 11.18 Am
,, (Lowest) 16.16 at 13.16 Pm

న్యూయార్కు మారకం

న్యూయార్కు, నవంబరు 26 —

	వెనుకటి ముగింపు	నేటి ముగింపు
టి న్యూయార్కు లండన్ మీద	4.03¾	4.03¾

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, నవంబరు 26 —

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్ (క్రొత్త ఎప్రిల్-మే 1942)		237 4-0
ఉమ్రా	(డిసెంబరు-జనవరి)	199 4-0
,,	(మార్చి-1942)	190-0-0
బెంగాల్	(డిసెంబరు-జనవరి)	148-8-0
,,	(మార్చి-1942)	146 4-0
బ్రోచ్ ఏప్రిల్-మే	అత్యధికధర	238 0-0
,, ,,	అత్యల్పధర	234 0-0

మూడిధర మందంగా ప్రారంభమై తరువాత మరింత తగ్గెను. మళ్లీ కొంత అభివృద్ధి గాంచి మరొకమారుతగ్గి ముగింపు వేళకు నిలుకడ కలదైనది.

కొలాంబో రబ్బరు

కొలాంబో, నవంబరు 26:—

నేడు రబ్బరువెల చాప 56 సెంట్లు.
క్రేపు 57½ ,,
నిన్నటి ముగింపువెలలు అవే.

సింహళపు పంటలు

కొబ్బెర (బారువ 1-కి) రూ. 35/00
కొబ్బెరనూనె తేల్లది (యఫ్. ఓ. బి. టన్ను 1-కి) రూ. 335/00 (నామకం)
(అ. ప్రె.)

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, నవంబరు 26:—

మార్కెటులో ఈవారవిశేష మార్పేమీ లేకుండెను. జూట్లు, దూది, నేతపనులు, వారమరలు యితర ముఖ్య పారిశ్రామిక వాటాలకు ఎప్పటివలె గిరాకియుండి ధరలు బాగా నుండెను. ఇంజనీరింగు వాటాలకు కూడా మందిగిరాకి యుండెను. గవర్నమెంటు సెక్యూరిటీలు మార్పు లేకుండెను.

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, నవంబరు 26:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో యీవారాన వ్యాపారం మందంగా నుండెను. లాభనిర్ణయంవల్ల ధరలు కొంత తగ్గెను. తాతాస్టీల్ వాటాల ధరలు కొనేవారులేక మందగించెను. మిల్లువాటాల వెలలు కూడా తక్కువగనే నుండెను. సెంచురీల వెల రూ 10 తగ్గెను. గవర్నమెంటు పేపరు నిలుకడతో నుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

2½% 1948/52 98/-, 3% బుణము 1941 100/-, 3% 1951/54 99/12, 3% 1963-65 95/-, 3½% వడ్డీ ప్రభుత్వపత్రములు 96/-, 3½% బుణము 1947/50 103/- 4% 1943 103/12, 4% బుణపత్రం 1960-70 111/-, 4½% 1955-60 114/13, 5% 1945-55 110/13, 3% 1946 102/

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు 892/-, బొంబాయి కలంకారి 1451/4, సెంట్రల్ ఇండియా 478/8 సెంచురీ 503/12, కొలాబా 260/, గోకాక్ 337/-, ఇండియన్ స్లీచింగ్ 278/-, కోహినూర్ 605/-, ఫోనిక్సు 483/-, షోలాపూరు 6200/-, సింప్లెక్సు 222/-, స్వదేశీ 748/-, విష్ణుమిల్లు రూది 1650/-,

మిశ్రమములు

ఆల్ కాక్ 685/-, బిలాపూర్ షుగర్ 289/-, బొంబాయి, బర్మా 606/- బొంబాయి బర్మా (క్రొత్తది) 192/8 బొంబాయి స్టీం 470/-, బొంబాయి టెలిఫోన్ 85/-, బొంబాయిట్రాన్ 171/-, బ్రిటిష్ బర్మా పెట్రోల్ 8-14 0, సింధియా స్టీం 28/12, శివరాజ్ పూరు 54-0-0, ఆంధ్రవల్లి 1750/-, తాతా పవర్ 1827/8, తాతా హైడ్రో 190/-, తాతా స్టీల్ (డిఫర్డు) 2802/8, తాతా (ఆర్డినరి) 428/8, ప్రెమియర్ కన్ స్ట్రక్షన్ 135/12, ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ 36/10, బర్మా కార్పొరేషన్ 4/13/1 ఇండియన్ కాపర్ 2/9/0, ఎలెక్ట్రిక్ ఆజ్మీరు 13/-, బొంబాయిసుబర్బన్ 188/2

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెని 177/8 న్యూ ఇండియా ఇష్టరెన్సు 60/-, తాతా స్టీల్ 1-వ బుణము 216/4
,, 2-వ బుణము 155/-

బ్యాంకులు

సెంట్రల్ బ్యాంకి 54/12, ఇంపీరియల్ పూర్తిగా చెల్లించినది 1625/-, సగముచెల్లించినది 406/4, బ్యాంకు ఆఫ్ ఇండియా 150-0, రిజర్వు బ్యాంకు 114/-

చెన్నపురి ధరలు

చెన్నపురి, నవంబరు 27:—

ఇండియాప్రభుత్వ బుణపత్రములు 2½% 1948-52 98/0/0 3% 1941 100/-, 3% 1951-54 99-12-0 3% డిఫర్డు బుణము 1946 102-0-0 3% 1963-65 95-0-0 3½% జి. పి. 96-0-0 3½% 1947-50 103-4-0 4% 1943 103/12 4% 1960-70 111-0-0, 4½% 1955-60 114-13-0 5% 1945-55 110/13.

వేరుసెనగలు

చెన్నపురి, నవంబరు 27 ...

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)

మెషిన్‌పప్పు ఆఫీసురకం	33-10-0
స్థానిక రకం	
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల వెళ్కురకం	65 - 66/-
ఎక్సుపెల్లర్	71-0 0 72 0-0
లెంకాయనూనె కాండి పెవాంగ్ 500 పౌ గలది వెల కొలాంబో	76-0-0 77-0-0
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు	
ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	80-0-0

చక్కెర ధరలు

ప్యారీ		స్టాకులేదు
కాన్పూరు	31-0-9	31-8-9
ఉయ్యూరు		స్టాకులేదు
సామర్లకోట	31-2-9	31-4-9

వెండి బంగారు ధరలు

చెన్నపురి, నవంబరు 27:—

సవరను 1-కి (బోరుపర)	30-2-0
సవరను 1-కి (చిల్లరధర)	31-2 6
మింటుబార్ నోట్లు తులా 1-కి (రెడి)	44-10-0
,, ,, (నా)	44-10-0
నోట్లుపూపా తులము 1-కి	41-5-0
సీసుపెండి తులము 100-కి (రెడి)	63-14-0
పెండి ,, (నాయి)	62 15-0
పెండి తులము 1-కి	0-10-6

చెన్నపురి ఆంధ్రమహాసభ రజతోత్సవం

మహిళా కార్యక్రమముల కొకరోజు

మదరాసు, నవంబర్ 23:—

శ్రీ దుర్గాబాయిగారు, కార్యదర్శి యిట్లు వ్రాయుచున్నారు:—

చెన్నపురి ఆంధ్రమహాసభ రజతోత్సవంలో మహిళా కార్యక్రమాలకుగాను ఒక రోజును ప్రత్యేకించారు. ఆంధ్ర మహిళాభ్యుదయంతో సంబంధించిన విషయ సమీక్షకూ, లలితకళా ప్రదర్శనకూ, యిప్పటి ఆంధ్రనారీలోకము వివిధ సామాజిక రంగాలలోనూ గణితకెక్కిన సుప్రసిద్ధ దేశసేవికులనూ, విదుషీమణులనూ, కవయితులనూ, సత్కరించి సన్మానించుటకు యిదొక మహదవకాశం.

వివిధ రంగాలలోనూ గత ఒక పురుషాంతరంగా సాగుతూన్న అభ్యుదయ ప్రబోధము యొక్క ప్రత్యక్షఫలిత సమీక్షకూ, భావి అభ్యున్నతికే యీ మహోత్సవ మెంత సహకారి కాగలదో నేను వేరే వర్ణించి చెప్పనవసరంలేదు.

దేశాభ్యుదయమును కోరు నా సోదరీమణులందరూ కూడా యీ మా మహాప్రయత్నానికి సర్వవిధములా తోడ్పడి ఏతద్కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకుల సంకల్ప సిద్ధికి తోడ్పడి నేటి ఆంధ్రవనిత భారతదేశంలోని యేయితర ప్రాంతిక సోదరీమణికి తీసిపోదని చాటాలి.

నిమిత్తమాత్రంగా అది చెన్నపురి ఆంధ్రమహాసభా "రజతోత్సవం" గాని నిజమున కది ఆంధ్రజాతియోత్సవం.

ఇట్టి అవకాశం మనకింతలో మళ్లీ లభించునదు.

బొంబాయి పంటలు

బొంబాయి, నవంబరు 26:—

గోదుమలు	(మే)	రూ	6-14.9
అవిశెగింజలు	(మే)	రూ	9-4-9
వేరుసెనగలు	(ఫిబ్రవరి)	రూ	44-10-0

(అ. ప్రె.)

మదరాసు మార్కెటు

స్వదేశీ మిల్లునూలుధరలు

మద్రాసు, నవంబరు 27:—

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట)

	రు.	అ.	పై.
64/2 నిప్పాన్ చలవరకం	18-14-0		
64/2 కనుగ చలవరకం	18-12 0		
84/2 నిప్పాన్ చలవరకం	22-8-0		

84/2 పూజి 22/- 84/2 నిప్పాన్ గ్రే జపాను బూడిదవర్ణం ప్రత్తినూలు (10 పౌనులకట్ట) పెగోడా

,, పూజి స్టాకులేదు 60 కౌన్సిల్ జపాను రెయాన్ నూలు (సింగిల్సు) (10 పౌనుల కట్ట) 150 (ఏ)

పూజి 36-8-0 (150 నెం. 1) జోతి 36.0 0 300 (ఏ) పూజి 120 (ఎ) పూజిస్టాకు లేదు

జపాను రెయాన్ నూలు (డెజిల్సు) (10 పౌనులకట్ట) 2/150 స్టార్ 38 0-0 ఎలి ఫెంటు 38-0-0 2/150 హాట్ ఎలి ఫెంటు 38-0-0 2/150 సోహో 2/120 సెమలి 49/8 2/120 సోహో

మధురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు

40 నెం. (5 పౌనుకట్ట)	9-0-0	
30 నెం (5 పౌనులు) బూడిదరంగు	13-7-0	
30 నెం (5 పౌనులు) (కోయంబత్తూరు మిల్లునూలు)		
40 నెం (10 పౌ) రంగనిలాన్	17-11-0	
40 నెం (10 పౌ) కామధేను	17-12-0	
40 నెం (10 పౌ) కోయంబత్తూరు ఉమామహేశ్వరి యిలర రకాలు	17-12-0	
60 నెం. పయనీరు (5 పౌనులు)	13-8-0	
కొత్తారి (5 పౌనులు)	13-5 0	
60 నెం. యితర మిల్లులు (5 పౌనులు)	13-0-0	
,, ,,	13-4-0	

ఇత్తడి రాగిరేకుల ధరలు

మదరాసు, నవంబరు 26:—

షీట్లు మెటలోమీట్స్ ఎ. సి. సి.	20 × 40	
,, ,, (బాదుగ)	482-0-0	485 0-0
రాగిరేకులు	20 × 40 (బాదుగ)	430-0-0
,, ,,		435-0-0

పదునుచేసినతోళ్లు చర్మములు

పదునుచేసిన ఆవుతోలు పైర్సు బెంగుళూరు		
,, (5-5½) రు	0-15-3	టు 1-0-3
డిటో (6-6½) ,,	అ 0-14-6	టు 0-15.3
డిటో (8-8½)	అ 0-13-6	టు 0-14-3
(10-12)	0-13-0	టు 0-13-6
పదునుచేసిన ఆవుతోలు విజయనగరం		
డిటో (6-6½)	అ 0-14-6	టు 0-15 0
,, (10-12)	అ 0-10.3	టు 0-10 7
పదునుచేసిన గేదెదూడతోలు		
1½ 2 పౌ	0-14.9	టు 0-15-9
పదునుచేసిన ఆవుదూడతోలు		
1½ 1¼ పౌ	1-7-6	టు 1.9 6

మదరాసు రేడియో

(29-11-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41-27 మీటర్లు) ఉదయం 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు 7-50 గం. పిల్లలకై ప్రసారం (తమిళం) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. పిల్లలకై ప్రసారం (తమిళం) 8-45 గం. శ్రీమతి సి. వి. జయలక్ష్మి (వీణ, గాత్రం) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం శ్రీ పి. యం. నరేశపిళ్లై (గాత్రం) 1.30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. స్త్రీలకై ప్రసారం. (తెలుగు) కవయిత్రి సమ్మేళనం. శ్రీమతులు కాంచనపల్లి కనకమ్మ, చేబ్రోలు సరస్వతిదేవి, సుభద్రమ్మ పాల్గొందురు. 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. పిల్లలకై ప్రసారం (ఇంగ్లీషు) 2-40 గం. గ్రామఫోను రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. స్త్రీలకై ప్రసారం. (ఇంగ్లీషు) 4-30 గం. యూరోపియనుసంగీతపు రికార్డులు. 5-0 గం ఆర్కెస్ట్రా. 5-45 గం. శ్రీమతి సి. వి. జయలక్ష్మి (వీణ, గాత్రం) 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ పి. యం. నరేశపిళ్లై (గాత్రం) 6 35 గం. గీత ఆర్కెస్ట్రా. 7-0 గం. నాణెయనుగూర్చి శ్రీ భావరాజు వెంకటకృష్ణరావు ప్రసంగం. 7-10 గం. నాణెల ప్రచారం (బి. బి. సి. సంభాషణ) 7-25 గం. వాణిజ్యవార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. శ్రీ కారైకుడి సాంబశివఅయ్యరు (వీణ) 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తల విమర్శ. (బి. బి. సి. ప్రసారం) 10-0 గం. నుండి 87-34 మీటర్లలో వలె. 10-30 ముగింపు.

(60.98 మీటర్లు.) సాయంకాలం: 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్ల లోవలె. 5-45 గం. విరామం.

(87-34 మీటర్లు.) 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్ల లోవలె. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం (తెలుగు) 6-35 గం. నుండి 7-45 గం. వరకు 211 మీటర్ల లోవలె 7-45 గం. గ్రామఫోనురికార్డులు 8-0 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్ల లోవలె. 9-30 గం. యూరోపియను సంగీతం. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1 వ ప్రసారం. (896 మీటర్లు.) ఉదయం: 7-30 గం. సంగీతం. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. తిరుమోషి విలక్కం శ్రీ ఏ. భూవరాహంపిళ్లై. 8 0 గం. భజన. ఏ. ఐ. ఆర్. విద్యాంసులు 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8.25 గం. గ్రామఫోను రికార్డులు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. ఫిలింపాటల రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ యస్. నాగనాథ అయ్యగా (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. గ్రామఫోను రికార్డులు. 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం 5-0 గం. శ్రీ యస్. నాగనాథ అయ్యరు (గాత్రం) 5-45 గం. గ్రామఫోను రికార్డులు. 6-0 గం ఆంగ్లమున వార్తలు. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం. 6-30 గం. మదరాసులోవలె 7-0 గం. తమిళమున వార్తాలేఖ (బి. బి. సి ప్రసారం.) 7-15 గం. ఆస్ట్రేలియాసంగీతపు తమిళమున ఖాళీ బి వి. హమిద్ సుల్తాన్ మదకాయర్ ప్రసంగం. 7-30 గం. ప్రకటనలు, తాళవాద్యకచ్చేరి. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. మదరాసులోవలె. 9-15 గం. జే వి కారాణి రికార్డులు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తల విమర్శ (బి. బి. సి. ప్రసారం.) 10-0 గం. ముగింపు.

శ్రీ దత్త జన్మోత్సవం

మదరాసు, నవంబర్ 26:—

శ్రీ దత్త జన్మోత్సవాలు వైజాగు పంస్థానం గుల్బర్గాజిల్లా హుమినాబాదు మాణిక నగరులో శ్రీ సద్గురు మాణిక ప్రభువు మహారాజ్ వారి సంస్థానమందు నవం 29 తేదీ నుండి డిశెం 3 తేదీవరకు జరుగును. ఈ సందర్భమున అపుడు మహా రుద్రాభిషేకం వేదపారాయణం, తత్వగోష్ఠి, సంగీత ప్రదర్శనాలు జాతిమతభేదంలేని అన్న ప్రదానాలు జరుగును. భక్తుల సౌకర్యమునకై గుల్బర్గా (కె. ఐ. పి. రైల్వే) జహీరాబాదు (ఎన్. ఎస్. రైల్వే) స్టేషన్లనుండి ప్రత్యేక బస్సులు నడుచును అని శ్రీ మాణిక ప్రభువు మహారాజ్ గారి శిష్యుడు శ్రీ డబ్ల్యూ. కన్యాలాలుగారు దయచేయుచున్నారు.

భారతరాజకీయ స్థితిగతులు

బ్రిటిషువిధాన విమర్శ

లండన్ టైమ్సులో విలేఖరుల సూచనలు

లండను, నవంబరు 26:—

రాజకీయ ఖైదీల విడుదల విషయమై గత బుధవారము టైమ్సు పత్రిక సంపాదకీయ వ్యాసములో ఈ క్రింది విధముగా వ్రాసియుండెను:—

భారత శాసనసభలో జోషీగారు ప్రతిపాదించియుండిన తీర్మానమునకు ప్రత్యుత్తరము చెప్పుచు 'ఈ విషయమై ప్రస్తుతము ఏనిర్ణయము ప్రభుత్వమువారు ప్రకటింపజాలరు. ఇందువిషయమై యింకా ఆలోచింపవలసియున్నది.' అని ఇండియా ప్రభుత్వమువారు చెప్పిరి. ఇందువలన ఆశాభంగం కలిగినది. ఇంకా ఆలోచిస్తున్నామని చెప్పినంతమాత్రంచేత ఈ ఆశాభంగము తొలగిపోజాలదు."

లండన్ టైమ్సుపత్రిక గానించిన వ్యాఖ్యను పురస్కరించుకొని ఇండియా కన్సిలియేషను గ్రూపు (భారతదేశమును సమాధాన పరుపవలెనని ఆందోళనచేయుట కేర్పడిన సంఘము) అధ్యక్షుడు కారల్ హీట్ గారును పార్లమెంటులో కన్సర్వేటివ్ పార్టీ సభ్యులు సర్ ఆల్ ఫ్రెడ్ నాక్సు గారును మంగళవారము టైమ్సుపత్రికలో వ్యాసములు వ్రాయుచున్నారు.

హీట్ గారి సూచన

హీట్ గారిట్లు వ్రాసిరి:—జోషీ తీర్మానమును ఇండియాప్రభుత్వమువారు అంగీకరింపకపోవుటచేత బ్రిటిషు, ఇండియా దేశములలో చాల నిరుత్సాహము కలుగును. భారతనాయకులపైఖరి యెట్లున్నను ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనమును తొలగించు బాధ్యత ప్రభుత్వమువారిపైనున్నది. భారతదేశమును పరిపాలించు బాధ్యత తమమీదనే యున్నదని ప్రభుత్వమువారు చెప్పుచుండుటచే ప్రతిష్టంభనమును తొలగించు బాధ్యత ప్రభుత్వమువారిమీదనే యున్నది.

భారతదేశములో ఒడంబడిక కుదుర్చుటకు ప్రభుత్వమువారు అన్ని విధములతో ప్రయత్నించినట్లయితే ప్రభుత్వమువారు ప్రకటించియుండిరి. కాని ఏదో విధముగా భారతదేశములో స్థితిగతులు చక్కబడువరకు ప్రభుత్వమువారు వేచియుండుట చాలదు. 'అంగ్లదేశమునకు భారతదేశమునకు రాజీకుదురవలెనని రెండుదేశముల వారును సమానముగా వాంఛించుచున్నారు. ఇట్టి రాజీ అవసరము గూడను అని చెప్పరు యిట్టి రాజీకి ఎమెరీగారు మాంచెస్టరు ఉపన్యాసములో మార్గము సూచింపకుండుట శోచనీయము.

సర్ ఆల్ ఫ్రెడ్ నాక్సు లేఖ

సర్ ఆల్ ఫ్రెడ్ నాక్సుగారిట్లు వ్రాయుచున్నారు:—

యుద్ధ ప్రతికూలాందోళనము చేయరాదని ప్రభుత్వమువారు కాంగ్రెసు ఆందోళనా పగలను నిరోధించుట వలననే భారతదేశము యుద్ధములో చేయుచున్న ఆశ్చర్యకరమగు తోడ్పాటు తగ్గలేదని తలపవచ్చును. కాంగ్రెసు నాయకులు రాజద్రోహకరము లగు ఉపన్యాసము లొసంగుచుండిరి. "రాజు ఇంగ్లండును వదలి అమెరికాకు పారిపోయెను, జర్మనులు బ్రిటిషు వారంత ద్రోహబుద్ధికలవారు కారు. జర్మను ప్రభుత్వము బ్రిటిషు ప్రభుత్వ మంత నిరంకుశ మైనదియు కాదు" అనివారు చెప్పుచుండుటకు బ్రిటిషులో ప్రభుత్వమువారేమి చేయుచున్నారో ఇండియాలో ప్రభుత్వమువారదే చేయుచున్నారు. ఇట్టిప్రయత్నములవలన భారతదేశములో నెక్కువఉపద్రవము కలుగగలదు. దేశద్రోహభావము క్రొత్తగా సేవలోచేరువారికి వ్యాపింపవచ్చును. ఇకముందు యుద్ధప్రతిఘటనము ఆందోళనము చేయుము అ పూర్వీయిచ్ఛువారిని విడుదల చేయవచ్చును. ఇంతకంటె దూరదృష్టిగల యుద్ధసమయములో బలహీనత్వమును ప్రకటించుట. ఇట్టిబలహీనత్వము జూపుట యేప్రభుత్వమునకును తగినదికాదు."

భారత పత్రికాసంపాదకుల స్థాయిసంఘసభ

ఢిల్లీ, నవంబరు 24:—

భారత పత్రికా సంపాదకుల స్థాయి సంఘసభ కలకత్తాలో స్టేట్సుమను పత్రిక కార్యాలయంలో 1911 డిశెంబరు 17-18 తేదీలలో జరుగుచుండి. ఈ సభకు రాగిరేవారు తాము యేతేదీకి కలకత్తాకు వచ్చెదిన్నీ అమృతబజారు పత్రిక సంపాదకుడు తుషారకాంతి ఘోషుగారికిన్నీ వారన్నూ ముందుగా తెలుపగోరుతామనిఅని భారత పత్రికా సంపాదకుల సంఘ కన్వీనరు జె. ఎస్. సాహనీగారు ప్రకటించారు. (అ. ప్రె.)

ఇంట్లో కూచొని నెలకు రు 625 సంపాదించుడు

భాగ్యం మిమ్ములను వెతుకుతూవుంది

మీరు అసలైన మినర్వా బంగారపు ఏజన్సీ తీసికొని నెలకు రు 625 లు సంపాదించగలుగుతారు. గీటురాయిమీద ఈ బంగారపుగీతే అసలు బంగారపుగీతలాగే వుంటుంది. అసలు బంగారంలాగే దీనిని సాగగొట్టవచ్చు, కరిగించవచ్చు. దీనిరంగు ఎప్పటికీ పాడుగాదు. మీరు మీపట్నం ఏజన్సీకోసం వెంటనే జాబు వ్రాయండి. తయ్యారుగా వున్న సొమ్ములపట్టీ, ఆరుతులాల అసలైన మినర్వా బంగారము, ఒక ఫ్యాన్సీ గాజుల జత, ఒక నుండీజత, రెండు బొంబయిఫాషను ఉంగరాలూ, సాంపిలురూపంగా మీకు పంపుతాము. నిపుణులూ, అనుభవంగలవారూ అయిన ఏజంట్లకు సకలవిధాలయిన సౌకర్యాలూ ఇవ్వబడుతాయి. నేడే ఏజన్సీనియమాలను తెప్పించుకొనండి. (2-146)

MINERVA GOLD CORPORATION, (కె 10/ఎల్) పో. బా. 40, అమృతసరం.

ఫ్రాన్సు స్పెయిను జర్మనీ

ఉత్తరాఫ్రికా విషయమున సమష్టిగా వ్యవహరించునా?

హిట్లరు, పెటెయిను, ముస్సొలినీ సమావేశముయొక్క ఉద్దేశ్యము

లండను, నవంబరు 25:—

హిట్లరు, ముస్సొలినీలును, ఆనాక్రమిత ఫ్రాన్సు అధికారి యగు పెటెయినుగారును కలిసి ఒకచోట సమావేశమగుదురని వార్తలు వెలువడినవి. ఈ సమావేశములో స్పెయిను యింతే యగు ఫ్రాంకోగారు కూడ పాల్గొనవచ్చును.

శాంతియే జర్మనీ ఉద్దేశ్యమని ప్రకటించి యూరోపులో నూతన వ్యవస్థలు ప్రారంభించుటకు గాను యిరవైనాలో జరుపనున్న సమావేశముయొక్క కార్యక్రమమునుగురించి వీరు చర్చింతురు.

ఇంతకన్న ఇంకొక ముఖ్యవిషయము కలదు. స్పెయిను, ఫ్రాన్సు, పోర్చుగలు దేశములు కలసి ఉత్తరాఫ్రికా యుద్ధములో జర్మనీ పక్షమున పాల్గొనకట్లాప్పించుటకు ప్రధానాశయము. దూరప్రాచ్యములో జపానును ప్రతిఘటించుటకు చైనా, బ్రిటన్, నెదర్లాండీసు, అమెరికాసంయుక్తరాష్ట్రములు లోకకూటమిగా ఏర్పడినట్లు ఉత్తరాఫ్రికాలో బ్రిటన్ నెదుర్కొనుటకు స్పెయిన్ ఫ్రాన్సు పోర్చుగలు దేశముల కూటమి నొకదానిని తయారుచేయుట హిట్లరుసంకల్పము.

స్పెయిను పోర్చుగల్ తీరములు తన ఆధీనమునందుండునెడల యూరోపు ఆఫ్రికాల మధ్యనున్న అట్లాంటిక సముద్రభాగమును పశ్చిమ దిక్కునవచ్చునని హిట్లరు ఊహ. ఆఫ్రికా పడమటిభాగముయొక్క అట్లాంటిక్ తీరమునున్న ఫ్రెంచి రేవులను డాకరు కాసాబ్లాంకా బిజర్టాలను తనను ఉపయోగించనీయవలసినదని ఫ్రెంచి అధికారియగు (ఆనాక్రమిత ఫ్రాన్సు అధికారియగు) పెటెయినుగారిని హిట్లరు కోరును.

ఫ్రెంచి నౌకాదళమును జర్మనీ ఉపయోగించునా?

అమెరికా సంయుక్తరాష్ట్రములు బ్రిటనకు అరువుకవులు పద్ధతిపై సహాయముచేయుచున్నట్లుగా ఫ్రెంచి యుద్ధనావలను కవులుపద్ధతిపై యుద్ధము ముగియువరకు జర్మనీకొసగవలెనని హిట్లరు పెటెయినును కోరును. ఇందుకొస్కంకొరకు ఫ్రెంచియుద్ధపైదీలను జర్మనులు వదలిపెట్టెదరు.

స్పెయిను ఫ్రాన్సులను బుజ్జగించి లోబరచుకొన్నతర్వాత పోర్చుగలను లోబరచుకొనయత్నము జరుగును.

స్పెయిను ఫ్రాన్సుల సమష్టి ప్రకటన

ఉత్తరాఫ్రికాలో ఫ్రెంచి రాజ్యములపై బ్రిటను దాడి పడలేనట్లే స్పెయిను ఫ్రాన్సు సహాయముచేయునని త్వరలో జర్మనీ స్పెయినుచేత ప్రకటన చేయించవచ్చును.

రెండు నిప్పులయినావలు

బ్రిటిషువారు మునుట

లండను, నవంబరు 27:—

మధ్యధరా సముద్రమార్గముగా లివిరూకు పోవుచున్న రెండు శత్రుసైన్యనావలను బ్రిటిషు యుద్ధనావలు ముంచివేసెను. ఈనావలకు తోడుగానుండిన డిస్ట్రాయర్లు పారిపోయినవి. బ్రిటిషు యుద్ధనావలకెట్టి నష్టమును కలుగలేదు.

శిశువుల గుండెబలహీనత

"ఇతరపిల్లలతో కలసి ఆడుకొని అలసిపోనిచ్చుటకు భయముగా నున్నది. వాడిది అసలే బలహీనపు గుండె" అని కాని "మా అమ్మాయికి వెధవదగ్గు తగులుకుంది. అది ఏమై ఏంకొంప ముంచుతుందో" అని కాని కల్లు లనుచుండుట ఎన్నిసారులు వినియుండలేదు?

ఆరుబయలులో ఆడుకొనుట పసిపిల్లల ఊపిరితిత్తులను వృద్ధిచేసి బలపరచును గనుక అది అత్యవసరము. ఏకో జొద్ది దగ్గున్నదా అంటే అది అపాయకరము కాకమునుపే సకాలములో టస్సనాల్ ఇచ్చి నయము చేసికోవచ్చును.

దగ్గు ప్రారంభదశలో టస్సనాలు వాడిన అది క్షయవ్యాధిక్రిందకు మారదు. త్రైమాసికములో ఉండెడి క్రిమిసంహారకమైన పొగ ఊపిరితిత్తుల వాళవాళములలోనికి ప్రవేశించి క్షయ క్రిములను సంహరించును.

ప్రతి తల్లి కవయింటియందు, దగ్గుపెయిటబడినబడినంతనే ఉపయోగించుటకై, ఒక టస్సనాలు సీసా ఎల్లప్పుడు సిద్ధముగా నుంచవలెను. టస్సనాలు దగ్గు, జలుబు, కోరింతదగ్గు, అయ్యుపపెరుగు, ఇన్ఫ్లుయంజా, ఇతర శ్వాసకోశ వ్యాధులందు పసిపిల్లల కేమి పెద్దల కేమి వెంటనే నిరపాయకరముగా సుఖము నొసగగలదు. తరచయిటిలో క్షయ వ్యాధి ప్రవేశించి పాతుకొని పోవుటేమో అనే నిరంతర భయమునుండి తల్లులను దేశకుండ చేయును.

మీ ఔషధముల వర్తకుని

ద

ఈశ్వర్ గనోక్వెల్ అన్నిచోట్ల దొరకును
అన్నిసెగలను అద్భుతముగ తగ్గించును
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

నిరాయుధమగు యూరోపు రాజ్యాలు తిరుగబడజాలవు

బ్రిటను అమెరికాలకన్న ఎక్కువ యుద్ధసామగ్రి జర్మనీత యారు చేయగలదు

యూరోపురాజ్యాల ప్రతినిధుల సమావేశంలో జర్మను విదేశాంగమంత్రి ప్రసంగము

రూజ్వెల్టుగారి వైఖరి అమెరికాను కష్టములో ముంచునని హెచ్చరిక

బర్లిను, నవంబరు 26:—

రష్యాను జయించినతర్వాత యావత్తు యూరోపుఖండము జర్మనుల అధీనమగునరియు, బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములకన్న యూరోపుఖండము మొత్తముమీద ఎక్కువ యుద్ధసామగ్రి తయారుచేయుటకు వీలుండుననియు, జర్మనీ యూరోపుదేశముల సైన్యములయొక్క సహాయముతో విజృంభించుచో బ్రిటను వెంటనే గాకపోయినను కొంతకాలమున కైనను ఓడిపోవుట నిశ్చయమనియు, రష్యా ప్రతికూలపు బడెంబికలలో సంతకముల పెట్టుటకు గాను జర్మనీ ఏర్పాటుచేసిన యూరోపురాజ్యాల సమావేశములో జర్మను విదేశాంగమంత్రియగు రిబ్బనుట్రాపుగారు రుపన్యసించిరి.

నిరాయుధ మొనరింపబడిన యూరోపుఖండ రాజ్యములు గొప్ప టాంకులబలము విమానబలము గల జర్మనీపై తిరుగబడుట అసంభవమని వారు చాటిరి.

రిబ్బనుట్రాపుగారి ప్రసంగము

బర్లిను, నవంబరు 26:—

రిబ్బనుట్రాపుగారింకను ఇట్లు చెప్పిరి:—

"యూరోపుఖండంలో జర్మనీ జయించిన దేశములు జర్మనీపై తిరుగబడునని బ్రిటను చెప్పుచున్నది. నిరాయుధ మొనరింపబడిన ఆ దేశములు, అపారమగు టాంకులబలము విమానబలముగల జర్మనీ పైదిరించుటకు కలలోనైనను సాహసించవు. అదిగాక తిరుగబడవలెనను సంకల్పము గూడ వాటికి ఏర్పడుటకు లేదు.

యూరోపుఖండంలో జర్మనీ ఒక్కరోజులో తాను సంకల్పించిన నూతనవ్యవస్థను ఏర్పరుపజాలదు. అందుకు కొంతకాలము పట్టును. యూరోపులో వ్రేలు పెట్టుటకు బ్రిటనుకు ప్రసక్తి లేదను విషయమున యూరోపు రాజ్యములన్నియు ఏకాభిప్రాయము కలిగియున్నవి.

అమెరికాకు హెచ్చరిక

రూజ్వెల్టుగారి వైఖరివల్ల అమెరికా సంయుక్త రాష్ట్రములు చెప్పరాని కష్టములనభవి చవలసినచ్చును. బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములు కలసినను, భూమిమీదగాని, సముద్రముమీదగాని ఆకాశములోగాని జర్మనీకి గల బలముతో సమానమగు బలమును సంపాదింపజాలవు.

బ్రిటను ఓటమి నిశ్చయము!

జర్మనీ యూరోపు రాజ్యాల సైన్యములతోడ్పాటుతో భూమిమీదను, సముద్రమునైనను, ఆకాశమునుండియు, దెబ్బ గొట్టిన బ్రిటను కొంతకాలమునకైనను ఓడిపోవుట తప్పదు.

జర్మనీ సంధికై ప్రాకులాడుటలేదు

ఫలాని మరతుల్లపై తాను బ్రిటనుతో సంధిచేసికొన సుద్దేశించుచున్నట్లు జర్మనీ ఇదివరకు చెప్పలేదు ఇక చెప్పదు. జర్మనీకి అట్టి ఉద్దేశ్యమేలేదు.

ఒక వేళ యూరోపులోని ఇతర దేశములను బ్రిటను జయించునని అనుకొన్నను జర్మనీ మాత్రము లొంగదు. ఆ దేశములు గూడ లొంగవు అని చెప్పకచ్చును. యూరోపుఖండములో బ్రిటను కేమియు ప్రసక్తిలేదని ఘోన్నమొదలను యూరోపు దేశములు గట్టిపట్టుదలతో నున్నవి. గాబట్టి బ్రిటిషు సేనలు యూరోపులో అడుగుపెట్టుటో అవి గూడ తప్పక ఎదిరించిపోరును చరిత్రలో ఎన్నడును లేని అపూర్వ సంఘటన మిప్పుడు జాడచూపినది. యూరోపుదేశములలో ఐకమత్యమేర్పడినది.

యూరోపుఖండము 30 సంవత్సరముల వరకైనను యుద్ధము చేయగలదు.

రష్యాను జయించిన తర్వాత యూరోపులో అంతటను జర్మనీ తయారుచేయగల యుద్ధసామగ్రి బ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రములు తయారుచేయు యుద్ధసామగ్రికన్న ఎక్కువగా నుండును. జపాన్ జర్మనీతో చేరకపోయినను ఇట్టి ఫలితము కలుగును.

జపానుచేయుచున్న మంచిపని

జపాన్ తన మిత్రదేశములతోకలసి దూరప్రాచ్యములో నూతనవ్యవస్థను ఏర్పరుప యత్నించుచున్నది. ఎంతయుంద అద్భుతపడినను ఈప్రయత్నమును నివారింపజాలరు"

జర్మన్ విమానము త్రిగోరింగు గారిపేరు ఈమధ్య బయటపడవచ్చుటలేదు. యూరోపు రాజ్యాల సమావేశ ప్రతినిధులకు వీరు విందు చేసిరి.

సంతకములు పెట్టిన దేశములు

"సమావేశమునకు ప్రతినిధులను పంపి రష్యా-ప్రతికూలపు బడంబికలో సంతకము పెట్టిన యూరోపుదేశములు-హంగేరీ, రొమేనియా, స్లోవేకియా, ఇటలీ, బల్గేరియా, డెన్మార్కు, స్పెయిను, ఫిన్లాండు క్రోషియా.

జపానును జపాను ఆజ్ఞానుసారము పనర్తించు ఉత్తర చైనాప్రభుత్వమును గూడ సంతకము చేసెను." అని జర్మను ప్రకటన తెలుపుచున్నది.

సమావేశము గొప్ప ప్రహసనము-రష్యావ్యాఖ్యానం

మాస్కో, నవంబర్ 26:—

"ఈసమావేశము కేవలము ప్రహసనప్రాయము. ఫిన్లాండుచేతగూడరష్యా-ప్రతికూలపు బడంబికలో సంతకము పెట్టించుట వల్ల జర్మనీ, ప్రపంచమంతయు తనపక్షమునకు నుండి రష్యాకు ప్రతికూలముగా నున్నట్లు ప్రకటింపజూచుచున్నది. కాని ప్రపంచములోకెల్ల గొప్పదేశములగు బ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రములచేత ఈబడంబికలో సంతకము పెట్టించలేకపోయిన తరువాత ఈకోపకయెట్లు సఫలము కాగలదు?" అని రష్యా ప్రచురణ శాఖాధికారియగు లోజావ్స్కీగారు వ్యాఖ్యానము చేసిరి.

ఎం. లిట్వినావు

—(o)—

కలకత్తా చేరిరి

అమెరికా ప్రయాణం

అశాశ్వతత్వానికి ఈడెన్‌గారి విచారం

కలకత్తా, నవంబరు 26:—

వాషింగ్టనులో రష్యారాయబారి యం. లిట్వినావుగారు ఆతనిపత్ని మాడం లిట్వినావుగారు ప్రైవేటు సెక్రటరీయగు అమెరికాకు వెళ్లుతూ కలకత్తాకు వచ్చిరి.

బెంగాలు గవర్నరు ఏడికాంగు, ప్రధాన కార్యదర్శి ఇ. యన్. బ్లాండీగార్లు లిట్వినావుగారికి స్వాగతమిచ్చిరి.

కలకత్తానుండి ప్రయాణం

కలకత్తా, నవంబర్ 27:—

అమెరికావెళ్లుతూ నిన్నటిరోజున కలకత్తాకు వచ్చిన లిట్వినావుగారు ఆతని అనుచరులతో ఈవేళ ఉదయం యిక్కడనుండి ప్రయాణం సాగించిరి.

సింగపూరులో విమానం ఎక్కుతారు

సాన్‌ఫ్రాన్సిస్కో, నవంబర్ 27:—

అమెరికాకు కొత్తగా నియమింపబడిన రష్యా రాయబారి ఎం. లిట్వినావుగారు సింగపూరులో ఆదివారంనాడు చైనా రహదారి విమానమును ఎక్కి డిశంబరు 6 తేదిని సాన్‌ఫ్రాన్సిస్కో చేర్తారని పాన్ అమెరికన్ ఏర్‌వేస్ వారు బుధవారంరాత్రి ప్రకటించిరి.

లండన్, నవంబరు 26:—

కామన్సులో ప్రశ్న

లిట్వినావుగారికి ఆసౌకర్యంకలిగించే మిక్కిలి చింతించవలసిన సంఘటన టెహరాన్‌లో జరిగినందుకు తాను స్వయంగా లిట్వినావుగారికి మనఃపూర్వకమైన పశ్చాత్తాపము తెలిపిట్లు విదేశమంత్రి ఆంథోనీ ఈడన్‌గారు కామన్సుసభలో ప్రశ్నలకు బదులుగా తెలియజేసిరి. అమెరికారాయబారిగా నియమింపబడిన లిట్వినావుగారికి టెహరాన్ విమానాశ్రయమునుండి బయలుదేరినవిమానంలో స్థలంయిన్వకపోవుటగూర్చి ప్రశ్నలు వేయబడెను.

లిట్వినావుగారును యాతని సిబ్బందియు ప్రయాణంచేయవలసియుండిన విమానం బయల్దేరేసమయమున టెహరాన్ లిగేషన్ ఉద్యోగి విమానాశ్రయంలో హాజరైయుండెను. లిట్వినావుగారు అంతకు ముందురోజే మొదటి ఏర్పాటు ప్రకారం ఒక ఆర్. పి. యఫ్. విమానంలో వెళ్లిపోయినట్లు అపోహవల్ల ఆతనికి సమాచారం తెలుపబడెను. అంతట బ్రిటిషు ఓవర్సీస్ కార్పొరేషను విమానం పూర్తిసంఖ్య ప్రయాణికులతో బయల్దేరవలసిన వేళకు కొంచెముందుగనే బయల్దేరిపోయెను. విమానం బయల్దేరవలసినవేళవరకు లిట్వినావుగారు విమానాశ్రయానికి రాలేదు. ఉద్యోగులచే లిట్వినావుగారు అమర్యాదగా చూడబడిరనుటకు ఆధారం లేదు. టెహరాన్‌లో బ్రిటిషు సోవియటు రాయబార ఉద్యోగులకు పరస్పరముగా సంపూర్ణ సహకార భావం కలదు. అన్ని విషయాల గూర్చి ఉభయ రాయబారులు కలిసి ఆలోచించుకొంటున్నారు.- అని ఈడెన్‌గారు తెలిపిరి.

లిట్వినావుగారు కోపంతో బ్రిటిషువిమానమును అంగీకరించుటకాకి నిరాకరించిరనే వార్త అబద్ధమని ఈడెన్‌గారు చెప్పుతూ ఆవాళ్లోచితంగా జరిగిన పనికి ఎవరూ తప్పపట్టరుందురని తాను ఆశిస్తున్నట్లు నుడివిరి.

డచ్ కూపరుగారు

సిడ్ని, నవంబరు 26:—

డచ్ కూపరుగారు ఆక్లాండునుండి విమానంలో యీవాళ యిక్కడికి వచ్చిరి.

సర్ ఆర్చిబాల్డు క్రాకేన్‌గారు

లండన్, నవంబరు 27:—

1922 సం॥ నాకాశాఖ ఉద్యోగమునుండి విరమించిన సర్ ఆర్చిబాల్డు క్రాకేనుగారు బర్మా గవర్నరు మళ్లీ నాకాఉద్యోగమున చేరుతున్నారు. వారు ఒక పెద్ద సాయుధ వర్తకనావ నాత్కాలిక కమాండరుగా నియమింపబడిరి. తన ఉద్యోగమున చేరుటకు వారు ఇంగ్లాండునుండి బయల్దేరిరి.

రష్యాలో అమెరికా రాయబారి

న్యూయార్కు చేరెను

న్యూయార్కు, నవంబరు 26:—

రష్యాలో అమెరికారాయబారి లారెన్స్ స్టీన్‌హార్డుగారు కేప్‌టవును రహదారి విమానంలో యీవాళ ఉదయం యిక్కడికి వచ్చారు.

రాజకీయఖైదీలు

నిరశనవ్రతము మానవలెను

డా॥ గోపీచందుభార్గవగారి విజ్ఞాపన

లాహోరు, నవంబర్ 26:—

ఇంగను ఉపవాసములు గావించుచున్న రాజకీయఖైదీలు ఉపవాసము మానవలెనని పంజాబు ఎసెంబ్లీలో నిన్నటివరకు కాంగ్రెసు పార్టీ నాయకుడుగా నుండిన డా॥ గోపీచందు భార్గవగారు ప్రకటన గావించుచున్నారు. వారి ప్రకటన యిట్లున్నది:—

ఇతరులపై సానుభూతి చెందుటకును, తమ కష్టములు తొలగించుకొనుటకు యింకను కొందరు మిత్రులు నిరశనవ్రతము గావించుచున్నారు. వీరు నిరశనవ్రతమును మాని తమ కష్టములను సెంట్రల్ డిటెన్యూ ఎయిడ్ కమిటీకి తెలుపవలెను డియోలీ డిటెన్యూలయెడల సానుభూతి తెలుపుటకు ఉపవాసము ప్రారంభించినవారు ఇప్పుడు ఉపవాసము మాని వేయవలసియున్నది.

డియోలీలో డిటెన్యూలకొసంగిన సౌకర్యములనే పంజాబునందలి డిటెన్యూలకు ప్రభుత్వమువారొసంగవలసియున్నది. డిటెన్యూల న్యాయ సమ్మతములగు కోర్కెలను ప్రభుత్వమువారు అంగీకరించి తదనుసారముగా నిబంధనలను మార్చవలెను. (ఆ. ప్రె)

దేశరక్షణ సలహాసంఘసభ

సంస్థానప్రతినిధులపేర్లు

న్యూఢిల్లీ, నవంబరు 26:—

1941 సం॥ డిసెంబరు 1 తేదిన ప్రారంభమగు దేశరక్షణ సలహాసంఘసభకు సంస్థానములపక్షమున ఈ క్రిందివారు నియమింపబడినట్లు ప్రకటింపబడినది:—

భావల్‌పూరు నవాబు, ఫ్లోరోడామహారాజు, ఛత్రారినవాబు, కపుర్తలామహారాజు కోటామహారావు, మైసూరు మహారాజా, నరేంద్రమండలి అధ్యక్షుడు నవనగర్‌మహారాజా, ఆర్చారుమహారాజా, పలనపూరు నవాబు (అ. ప్రె)

భద్రావతిలో 144 సెక్షను

మిమోగాజిల్లా మేజిస్ట్రేటు చర్య

బెంగుళూరు, నవంబరు 26:—

భద్రావతి ఇరుము ఫాక్టరీలలో నిటీవల సమ్మెజరిగినప్పుడు పనివారికి యజమానులకు మనస్పర్థ లేర్పడియుండెను. భద్రావతిలో ఉపన్యాసములు, ప్రదర్శనములు జరుగుచోనీ కలహములు హెచ్చునను ఉద్దేశ్యముతో రెండు నెలలవరకు భద్రావతియందు అట్టి సభలు,ప్రదర్శనములు జరుగరావని మిమోగా జిల్లామేజిస్ట్రేటు 144 సెక్షనుక్రింద ఉత్తరువు గావించియున్నాడు.

ఇండియా నుండి గోదుమల కొనుగోలు

ఈఏడుముగిసేవరకు కొనకుండుటకు బ్రిటిషుప్రభుత్వం అంగీకరించుట

లండన్, నవంబరు 27:—

ఇండియాలో గోదుమలవెల న్యాయమగు పరిమాణానికి తగ్గించుటకును ఆపరకుఇరానుకు యికరస్థలాలకు పంపబీలగునట్లును చేయుఉద్దేశ్యంతో ఇండియాప్రభుత్వం కోరిక ఆలుసరించి బ్రిటిషు ఆహారమంత్రివర్గం యీఏడుముగిసేవరకు యిక ఇండియానుండి గోదుమలు కొనకు డుటకు అంగీకరించినది. ఇంతకుముందుకొనిన సరకుమాత్రం ఏర్పాటు ప్రకారం రవాణా చేయబడును.

ఆఫ్‌గనిస్థానులో జర్మను ఇంజనీరింగునిపుణులు

కామన్సుసభలో ప్రశ్న

లండను, నవంబరు 26:—

ఆఫ్‌గనిస్థానమునుండి తొలగింపబడిన జర్మన్ పారిశ్రామికనిపుణులు, ఇంజనీర్లు టెక్నీషియనులు బదులు వేరేవారినియమించే విషయమై ఎట్టిప్రయత్నం జరుగుచున్నదని కామన్సుసభలో అడిగిన ప్రశ్నకు బదులుగా విదేశాంగమంత్రి ఈడెనుగారు ప్రత్యుత్తరం చెలుపుతూ ఆవిషయం నిర్ణయించేభారం పూర్తిగా,ఆఫ్‌ఘన్ ప్రభుత్వం దేయనియుఆఫ్‌ఘను ప్రభుత్వం స్వతంత్రప్రభుత్వమగుటచేత దానిప్రసక్తి బ్రిటిషువారిదికాదనియుఒకవేళ వారు బ్రిటిషుసహాయంకోరేయెడల బ్రిటిషువారు సహాయపడేందుకు సర్వసిద్ధంగా నున్నట్లును తెలిపిరి.

బెంగాలు శాసనసభ

కాంగ్రెసుపార్టీవారు సభకు వెళ్లనుండుట

కలకత్తా, నవంబర్ 26:—

రేపు బెంగాలు ఎసెంబ్లీ సమావేశమగునప్పుడు శ్రీ కిరణ శంకరరాయ్‌గారి కాంగ్రెసుగ్రూపు సభకు వెళ్లనని తెలియుచున్నది. ఆధారముగా ఈపార్టీ సభలలో పాల్గొనటలేదు. రేపు కొయలిమను పార్టీకి జెందినయిరువురు మంత్రులపై విశ్వాసరాహిత్య తీర్మానములు ప్రతిపాదింపబడ నుండుటచేత వీరు సభకు వెళ్లుచున్నారు.

ప్రభుత్వ పార్టీసభ

నేటిరాత్రి మంత్రి వర్గమువారి కొయలిషనుపార్టీ సభ జరిగెను. 80 మంది సభ్యులు సభకువచ్చిరి. మహమ్మదీయుల ఐక్యమే తన ఆశయమని పార్టీనాయకుడు ఫజ్లులహక్కుగారు చెప్పిరి. తమలో కలిగి యుండిన విభేదములను తొలగించుకొనుటకు గాను సభను ఒకవారము రోజులు అవుచేయవలెనని రేపు సభలో తాను ప్రతిపాదింతునని సూచ హక్కుగారు చెప్పిరి (ఆ. ప్రె)

బీహారు మద్యనిషేధ శాసనము

చెల్లదని ఫెడరల్‌కోర్టులో దావా

న్యూఢిల్లీ, నవంబరు 26:—

బీహారు ప్రొహిబిషను ఆక్టు చెల్లదని నిర్ణయము గావింపవలెను అని ఫెడరల్ కోర్టులో బి. బెనర్జీగారు దావా దాఖలు చేసియున్నారు. భోలాప్రసాదు అనువతడు బీహారు జిల్లా శరణు గ్రామములోనికి రెండు సారాసీసాను తీసికొని వెళ్లినందులకై హైకోర్టువారతనిని శిక్షించిరి ఇప్పుడు బెనర్జీగారు హైకోర్టుయందు ఫెడరల్‌కోర్టుకు అపీలు చేయుచున్నారు. (అ. ప్రె.)

యాదవ సంఘము

షెడ్యూల్డు తరగతులలో చేర్చబడుట

న్యూఢిల్లీ, నవంబరు 26:—

ఇటీవల ప్రధాని చర్చిలుగారు రెండు ఆర్డర్సు-ఇన్-కౌన్సిలు విమర్శమై పార్లమెంటులో ప్రస్తావించియుండిరి. ఇండియా ప్రభుత్వ శాసనము క్రింద యాదవసంఘమును 'షెడ్యూల్డుతరగతుల'లో చేర్చుటకై వానిలో నొకటి యుద్దేశించుచున్నది. ఈ సంఘమువారు సంయుక్త రాష్ట్రములలో నివసించుచున్నారు. షెడ్యూల్డు తరగతులలో చేర్చవలెనని వీరు విజ్ఞాపనములు పంపుకొనియుండిరి. (అ. ప్రె)

మిల్లు యజమానులతో నందాగారి రాయబారములు

అహమ్మదాబాదు, నవంబరు 26:—

మహాత్మునితో సంప్రదించుటకు వార్ధా వెళ్లివచ్చిన తరువాత మిల్లుపనివారి సంఘ కార్యదర్శియు, మాజీ పార్లమెంటరీ కార్యదర్శియగు శ్రీ గులారీలాల్ నందాగారు పనివారి కూలి విషయమై మిల్లు యజమానులతో తిరిగి రాయబారములు ప్రారంభించిరి. మిల్లు యజమానుల ప్రతినిధి బొంబాయికి వెళ్ళగా నందాగారుగూడ బొంబాయివెళ్లిరి ఇరువురు మాట్లాడి తగాదా పరిష్కారము గావింప బ్రయత్నింతురు. (అ. ప్రె.)

డచ్చి గయానాకు సైన్యము

మొదటిదళము చేరెను

పరమారిబో, (డచ్చి గయానా) నవంబరు 26:—

అమెరికాసైన్యముయొక్క మొదటి దళము పరమారిబో వచ్చినది. సైన్యానికి ఎక్కువ హడావిడిలేనట్టి మనః పూర్వక స్వాగత మొసగబడెను.

రేపు 10 వేల మంది సైనికులు చేర్తారు

విషీ, నవంబరు 26:—

రేపు డచ్చిగయానాకు మరి 10 వేల మంది అమెరికా సైనికులు డచ్చి గయానాలో దిగుతారని పరమారిబో నుండి వార్త దెలుపుచున్నది. మూడు అమెరికావిమానాలు యీవాళ పరమారిబోకు వచ్చెను.

దూరప్రాచ్యము

—(1)—

ఇండియా వైఖరి

అమెరికనుకు బాజ్‌పాయిగారి వివరణ

వాషింగ్టను, నవంబరు 26:—

అమెరికా సంయుక్తరాష్ట్రములలో ఇండియా ప్రభుత్వ ప్రతినిధియగు బాజ్‌పాయిగారు మెట్టమొదటిమాటు అచ్చటి పత్రికా విలేఖరుల సమావేశములో మాట్లాడినపుడు వారిని గురించి అందరికి సదభిప్రాయ మేర్పడెను. ఆ సమావేశములో ఇండియా వైఖరిని వారిట్లు వివరించిరి:—

"దూరప్రాచ్యములో శాంతినే వాంఛించుచున్నాము గాని యుద్ధము నుత్పన్నముగాని యుద్ధము నుత్పన్నముగాని యుద్ధము నుత్పన్నముగ